


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 30 మే 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 181

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. సప్తమి ఉ.10.19, శ్రవణం ఉ.7.20, వర్జ్యం మ.2.05 నుంచి 3.35 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు దుర్ముహూర్తం ఉ.9.40 నుంచి 10.38 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.46 వరకు

## నవీన్ పట్నాయక్ ఆరోగ్యంపై
# కుట్ర జరిగింది

- పూర్తి స్థాయిలో కేంద్రం దర్యాప్తు
- మయూర్భంజ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైతే ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంపై ఓ ప్రత్యేక కమిటీతో దర్యాప్తు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణత వెనుక కుట్ర జరిగి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.


2 లో

## కౌంటింగ్ సన్నాహాల్లో
# కూటమి

- 31న పవన్, చంద్రబాబు భేటీ !
- పార్టీ నాయకులతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- పోలింగ్ ముగిసిన తర్వాత జరిగిన ఘర్షణలపై చర్చ
- పోస్టల్ బ్యాలెట్‌పై అప్రమత్తంగా ఉండాలని నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కౌంటింగ్ దిశగా సాగుతున్నాయి. పోలింగ్ తర్వాత విశ్రాంతిలో ఉన్న అగ్రనేతలు మళ్లీ యాక్టివ్ అవుతున్నారు. విదేశీ పర్యటన నుంచి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బుధవారం ఉదయం తిరిగి హైదరాబాద్ వచ్చారు. గురువారం సాయంత్రం ఆయన అమరావతి చేరుకునే అవకాశం ఉంది. ఉండవల్లి నివాసానికి వచ్చిన తర్వాత టీడీపీ సీనియర్ నేతలతో సమావేశమవుతారు. శుక్రవారం రోజున పవన్ కల్యాణ్ తో సమావేశం అయ్యే అవకాశం ఉంది.


2 లో


2 లో

## మోడీలాంటి ప్రధాని అవసరం లేదు

- ఎంతో మంది ప్రధానమంత్రులతో కలిసి పని చేశా
- ఇలాంటి ప్రధానిని అస్సలు చూడలేదు
- దేవుడే తనని ఈ భూమి మీదకు పంపించాడన్న మోడీ వ్యాఖ్యలపై మమత ఫైర్
- దేవుళ్లు రాజకీయాలు చేయకూడదని, అల్లర్లను ప్రేరేపించకూడదని విమర్శలు

## టీఎస్ కొత్త అధికారిక చిహ్నంపై
# కసరత్తు

- డిజైన్లను ఫైనల్ చేసే పనిలో రేవంత్ రెడ్డి
- రాచరికపు పోకడలు లేకుండా కొత్త చిహ్నం
- ప్రజలతో కలిసి ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించిన కేటీఆర్


6 లో

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త అధికారిక చిహ్నాన్ని ఖరారు చేయనుంది. కొత్త చిహ్నం రూపొందించడంలో రూపకర్త రుద్ర రాజేశం అండ్ కో బిజీగా ఉంది. వారు సిద్ధం చేసిన కొన్ని లోగోలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అందులో ఒకదానిని సెలక్ట్ చేసి కొన్ని మార్పు చేర్పులు సూచించినట్లుగా తెల్సుతోంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం వెల్లివిరిసేలా 40కి డిజైన్లు రూపొందించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖరారు చేసిన లోగో రాచరిక పోకడలతో ఉందని.. అమరుల త్యాగాలు ఎత్తిపట్టేలా తెలంగాణ చిహ్నం ఉండాలని రేవంత్ నిర్ణయించారు. తెలంగాణ కోసం బిడ్డలు ప్రాణ త్యాగం చేశారని. వారి త్యాగాలు ఉట్టిపడేలా చిహ్నం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి రుద్ర రాజేశంకు సూచించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కౌంటింగ్‌పై ఈసీ
# స్పెషల్ ఫోకస్

- ఫ్యాక్షన్ నాయకులపై యాక్షన్ ప్లాన్
- కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు
- దాదాపు 20 కంపెనీల బలగాలు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం




ఏపీలో జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపుపై స్పెషల్ ఫోకస్ పెట్టింది కేంద్ర ఎన్నికల సంఘం. పోలింగ్ అనంతరం భారీగా హింస చెలరేగిన నేపథ్యంలో ఏపీ కౌంటింగ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టింది. హింసాత్మక ఘటనలకు ఈసీ వైఫల్యమే కారణమని విమర్శలు వ్యక్తమైన నేపథ్యంలో.. కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా భద్రతను పెంచింది. దాదాపు 20 కంపెనీల బలగాలను కేంద్ర ప్రభుత్వం ఏపీకి కేటాయించింది.

## అంతా ఇంతే!




వాళ్లు రూలింగ్ చేశారో... ట్యాపింగ్ చేశారో అర్థం కావట్లేదు

## ఏపీలో తెరపైకి
# పోస్టల్ బ్యాలెట్ రగడ

- ఈ అంశంపై కోర్టుకు వెళ్తామంటున్న వైసీపీ
- గెజిటెడ్ అధికారి సీల్, హోదా వివరాలు లేకపోయినా పర్లేదు
- బ్యాలెట్‌ను పరిగణనలోకి తీసుకోవాలని సీఈవో ఆదేశాలు
- గత నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయంటూ వైసీపీ అభ్యంతరం
- ఎన్నికల నిర్వహణ సమగ్రత దెబ్బతింటుందని వైసీపీ ఆరోపణలు
- టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు


2 లో

గెజిటెడ్ అధికారి సీల్, హోదా వివరాలు లేకపోయినా.. బ్యాలెట్‌ను పరిగణనలోకి తీసుకోవాలని ఈనెల 25న ఆదేశాలు జారీ చేసింది. సీఈవో జారీ చేసిన ఆదేశాలు గతంలో ఇచ్చిన నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయంటూ వైసీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తాజా ఆదేశాలతో ఎన్నికల నిర్వహణ సమగ్రత దెబ్బతింటుందని వైసీపీ ఆరోపిస్తోంది. ఈ సడలింపుల విషయంలో ఈసీ పునరాలోచించకపోతే.. కోర్టుకు వెళ్తామంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి తీరు మార్చుకోకపోతే
# తెలంగాణ ఉత్సవాలను బహిష్కరిస్తాం

- సోనియాగాంధీ సరే రేవంత్ రెడ్డి సంగతి ఏమిటి?
- మారోజు వీరన్న, గద్దర్‌లను మరిచిపోయారు
- ఉద్యమకారులకు అన్యాయం చేసిన మహేందర్ రెడ్డిని అందలమెక్కిస్తారా
- ఉద్యమ ద్రోహులను అందలమెక్కిస్తున్నారు
- ఉద్యమకారులను అవమానపరుస్తున్నారు
- గత ప్రభుత్వంలో ఉద్యమ ద్రోహులే పెత్తనం చెలయించారు
- ఈ ప్రభుత్వంలో ఉద్యమ ద్రోహులకే పెద్దపీట వేస్తున్నారు
- సీఎం రేవంత్ రెడ్డికి ఉత్సవాలు జరిపే అర్హత లేదు
- దొంగలకు సద్దులు కట్టడం మానుకోవాలి
- రేవంత్ రెడ్డి చంద్రబాబు సహచరుడు
- తెలంగాణ రాష్ట్ర లోగో మారిస్తే సాకలి ఐలమ్మ ఫోటో పెట్టాలి
- 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్


6 లో

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల పక్షాన మరో పోరాటం తప్పదని సీనియర్ జర్నలిస్టు ఆశయం యాదగిరి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ రెండవ తేదీన నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి అర్హత ఉందని, అయితే రాష్ట్రంలో ఉద్యమ ద్రోహులకు సీఎం రేవంత్ రెడ్డి అందలమెక్కిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ బిల్లు ఆమోదం సందర్భంగా పెప్పర్ స్ప్రేకు గురైన ఎంపీలకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు.



## వైభవంగా ముగిసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి వసంతోత్సవాలు

తిరుపతి : శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన వసంతోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. భూ సమేత వేంకటేశ్వరస్వామి, సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి, రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులను వసంత మండపంలోకి వేంచేవు చేసి ఆస్థానం నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా వురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలసూక్తం, విష్ణుసూక్తం, దశ శాంతి మంత్రములు, తైత్తరీయ ఉపనిషత్తు, దివ్య ప్రభందములో అభిషేక సమయంలో అనుసంధానము చేసే నిరాట్టమ పాశురాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున మొత్తం ఏడు రకాల మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డివ్యూటీ ఈవో ట్రీమ్మ, ఏఈవో గోపినాథ్, సూప్రింటెండెంట్ చెంగ్రాల్లయులు, భక్తులు పాల్గొన్నారు.

# నవీన్ పట్నాయక్ ఆరోగ్యంపై కుట్ర జరిగింది



- పూర్తి స్థాయిలో కేంద్రం దర్యాప్తు
- మయూర్భంజ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ... ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైతే ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంపై ఓ ప్రత్యేక కమిటీతో దర్యాప్తు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణత వెనుక కుట్ర జరిగి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. నవీన్ పట్నాయక్ సన్నిహితుడు, తమిళనాడుకు చెందిన వీకే పాండియన్ను పరోక్షంగా ఉద్దేశిస్తూ, రాష్ట్రానికి ఒడిశా ముఖ్యమంత్రే కావాలని ప్రజలు అనుకుంటున్నారన్నారు. అందుకే 25 ఏళ్ల బీజేడీ పాలనను అంతం చేయాలని నిర్ణయించుకున్నారని మోదీ తెలిపారు. ఒడిశాలోని మయూర్భంజ్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ, 10ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ 11స్థానం నుంచి 5స్థానానికి వెళ్లిందన్నారు.

ప్రస్తుతం నవీన్ బాబు సన్నిహితులు అందరూ ఆయన ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నారు. గతేడాది కాలంలో ఆయన ఆరోగ్యం ఎంతలా క్షీణించిందో చూసి బాధపడుతున్నారు. ఆయనకు సన్నిహితంగా ఉండేవారు ఎవరైనా నన్ను కలిస్తే తప్పకుండా నవీన్ ఆరోగ్యం గురించి మాట్లాడుతారు. ఆయన తన పనులను తాను చేసుకోలేకపోతున్నారని చెప్పారు. ఆయన ఆరోగ్య క్షీణత వెనుక కుట్ర జరిగి ఉండొచ్చని ఆయన సన్నిహితులు నా దగ్గర వాపోయారు. నవీన్ పట్నాయక్ ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించడం వెనుక ఏదైనా కుట్ర జరిగిందా? ఆయన ఆరోగ్యం క్షీణించడానికి కారణమైన వారే ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడువుతున్నారా? ప్రస్తుతం జరుగుతున్న ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తే, దీనిపై ఓ ప్రత్యేక కమిటీని నియమించి దర్యాప్తు చేస్తాం. అని నరేంద్ర మోదీ అన్నారు బంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం నకిలీ కుల ధ్రువీకరణపత్రాల ద్వారా అసలైన ఓబీసీ హక్కులను ముస్లింలకు కట్టబెడుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. వాటిని కలకత్తా హైకోర్టు రద్దు చేసినా, టీఎంసీ ఆ తీర్పును అంగీకరించటం లేదని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా బంగాల్‌లోని కక్‌ద్వీప్ బహిరంగసభలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఓ వర్గాన్ని బుజ్జగించేందుకు టీఎంసీ ప్రభుత్వం బహిరంగంగానే రాజ్యాంగంపై దాడి చేస్తోందని ధ్వజమెత్తారు. అంతేకాకుండా నకిలీ కులధ్రువపత్రాల విషయంలో టీఎంసీ ముస్లింలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.

బంగాల్ యువతకు లభించాల్సిన అవకాశాలను చొరబాటుదారులు లాక్కుంటున్నారు. మీ ఆస్తిపాస్తులను వారు కబ్జా చేస్తున్నారు. బంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో జనాభా లెక్కలు మారిపోవటంపై దేశమంతా చింతిస్తోంది. ప్రతిపక్షాలు సీఏఏను వ్యతిరేకించటం, సీఏఏపై అసత్యాలు చెప్పటం సహా తప్పుడు ప్రచారం ఎందుకు చేశారంటే బంగాల్‌లో చొరబాటుదారులను రక్షించాల్సి ఉంది.

హిందూ శరణార్థులు, మథువా శరణార్థులను టీఎంసీ బంగాల్‌లో ఉండనివ్వకూడదని అనుకుంటోంది. కానీ మీరు (హిందూ శరణార్థులు) చింతించవద్దు. జూన్ 4వ తేదీ తర్వాత టీఎంసీ నేతల పని అయిపోతుంది. అని మోదీ అన్నారు.

# మోడీలాంటి ప్రధాని అవసరం లేదు



- ఎంతో మంది ప్రధానమంత్రులతో కలిసి పని చేశా
- ఇలాంటి ప్రధానిని అస్సలు చూడలేదు
- దేవుడే తనని ఈ భూమి మీదకు పంపించాడన్న మోడీ వ్యాఖ్యలపై మమత ఫైర్
- దేవుళ్లు రాజకీయాలు చేయకూడదని, అల్లర్లను ప్రేరేపించకూడదని విమర్శలు

మన భారతదేశానికి నరేంద్ర మోదీ లాంటి ప్రధానమంత్రి అవసరం లేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. తాను ఎంతోమంతి ప్రధానమంత్రులతో కలిసి పని చేశానని, కానీ మోదీ లాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదని దుయ్యబట్టారు. దేవుళ్లు రాజకీయాలు చేయకూడదని, అల్లర్లను ప్రేరేపించకూడదని విమర్శించారు. తాను బయోలాజికల్‌గా జన్మించలేదని, ఒక లక్ష్యం కోసం ఆ దేవుడే తనని ఈ భూమి మీదకు పంపించాడని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఆమె ఈ విధంగా స్పందించారు.

కోల్‌కతాలో నిర్వహించిన ఓ ర్యాలీలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. ఒకరేమో ప్రధాని మోదీ దేవుళ్లకే దేవుడు అంటారు. ఒక నాయకుడేమో సాక్షాత్తు ఆ జగన్నాథుడే మోదీకి భక్తుడని చెప్తాడు. ఒకవేళ మోదీ దేవుడే అయితే, ఆయన రాజకీయాలు చేయకూడదు. దేవుడు అల్లర్లను ప్రేరేపించకూడదు. కావాలంటే ఆయన కోసం ఒక గుడి నిర్మించి, తరచూ పూజలు నిర్వహిద్దాం. వువ్వులు, ప్రసాదాలు సమర్పిద్దాం. ఒకవేళ ఆయన కోరుకుంటే ఢోక్లా కూడా అందజేద్దాం అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ.. నేను అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్, రాజీవ్ గాంధీ, నర్సింహారావు వంటి ప్రధానమంత్రులతో కలిసి పని చేశాను. కానీ.. మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు. అలాంటి ప్రధాని దేశానికి అవసరం లేదు అని తీవ్ర స్థాయిలో మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు.

ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలేంటి?

ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నన్ను విమర్శించే వ్యక్తులున్నారు, నాపై అభిమానం కురిపించే వ్యక్తులూ ఉన్నారు. ఎవరేమనుకున్నా.. విశ్వాసం వ్యక్తం చేసే వారిని బాధపెట్టకుండా చూడటమే నా కర్తవ్యం. ఆ దేవుడు నన్ను ఓ లక్ష్యం కోసం ఎంపిక చేసుకున్నాడని నేను నమ్ముతాను. ఆ లక్ష్యం నెరవేరిన తర్వాత నా పని పూర్తవుతుంది. అందుకే నేను ఆ భగవంతునికి పూర్తిగా అంకితం చేసుకున్నాను అని అన్నారు. ఆ దేవుడు తన వ్యూహాల్ని బహిర్గతం చేయడని, తనతో పనులు చేయిస్తున్నాడని ఆయన చెప్పారు. ఈ వ్యాఖ్యలకు కౌంటర్‌గానే.. మమతా బెనర్జీ పైవిధంగా సెటైర్లు వేశారు.

# కౌంటింగ్ సన్నాహాల్లో కూటమి

- 31న పవన్, చంద్రబాబు భేటీ!
- పార్టీ నాయకులతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- పోలింగ్ ముగిసిన తర్వాత జరిగిన ఘర్షణలపై చర్చ
- పోస్టల్ బ్యాలెట్‌పై అప్రమత్తంగా ఉండాలని నిర్ణయం



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కౌంటింగ్ దిశగా సాగుతున్నాయి. పోలింగ్ తర్వాత విశ్రాంతిలో ఉన్న అగ్రనేతలు మళ్లీ యాక్టివ్ అవుతున్నారు. విదేశీ పర్యటన నుంచి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బుధవారం ఉదయం తిరిగి హైదరాబాద్ వచ్చారు. గురువారం సాయంత్రం ఆయన అమరావతి చేరుకునే అవకాశం ఉంది. ఉండవల్లి నివాసానికి వచ్చిన తర్వాత టీడీపీ సీనియర్ నేతలతో సమావేశమవుతారు. శుక్రవారం రోజున పవన్ కల్యాణ్ తో సమావేశం అయ్యే అవకాశం ఉంది. పోలింగ్ జరిగిన తీరు, అనంతరం జరిగిన పరిణామాలపై ఇరువురు నేతలు సమీక్షించే అవకాశం ఉంది. అదే రోజున 31న బిజెపి నేతలు కూడా చంద్రబాబుని కలిసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

మరో వైపు హైదరాబాద్ చేరిన వెంటనే టీడీపీ కీలక నేతలతో టీడీపీ అధినేత చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. శుక్రవారం పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో చంద్రబాబు సమావేశం అవనున్నారు. అలాగే జూన్ 1న జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు టీడీపీ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. 2 కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలని నేతలకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ రోజు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఈసీ, డీజీపీకి లేఖ రాయాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది. 175 నియోజకవర్గాలకు 120 మంది పరిశీలకులను నియమించడం పట్ల టీడీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. పోస్టల్ బ్యాలెట్లపై వైసీపీ చేస్తున్న రాద్ధాంతం పట్ల అప్రమత్తంగా ఉండాలని.. ఓటమికి వైసీపీ నేతలు కారణాలు వెతుకుతున్నారని చంద్రబాబు తెలిపారు. ఈసీ, పోలీసులు తీరుపై అందుకే విమర్శలు చేస్తున్నారు చంద్రబాబు స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వారణాశి వెళ్లారు. తిరిగి వచ్చిన తర్వాత చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్లారు. పవన్ కల్యాణ్ పూర్తిగా ఫామ్ హౌస్ కే పరిమితమయినట్లుగా తెలుస్తోంది. పార్టీ నేతలతో పూర్తి స్థాయిలో పోలింగ్ సరళిని విశ్లేషించారని చెబుతున్నారు. కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని ఇప్పటికే టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ఓ అంచనాకు వచ్చారు. ప్రధాని మోదీ, అమిత్ షా కూడా గెలువు ఖాయమని చెబుతున్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.

పోలింగ్ ముగిసిన తర్వాత ఏపీలో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. తిరుపతి, తాడిపత్రి, పల్నాడు జిల్లాల్లో చోటు చేసుకున్న ఘర్షణల విషయంలో జరిగిన పరిణామాలపైనా నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉంది. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న వైసీపీ నేతలు.. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే కౌంటింగ్ లో ఘర్షణ పూరిత వాతావరణం నెలకొంటుందని పేర్ని నాని హెచ్చరించారు. ఇది ఓ ప్రణాళిక ప్రకారం చేసిందేనని... టీడీపీ, జనసేన వర్గాలు అనుమానిస్తున్నాయి.

# ఏపీలో తెరపైకి పోస్టల్ బ్యాలెట్ రగడ



- ఈ అంశంపై కోర్టుకు వెళ్తామంటున్న వైసీపీ
- గెజిటెడ్ అధికారి సీల్, హోదా వివరాలు లేకపోయినా పర్లేదు
- బ్యాలెట్‌ను పరిగణనలోకి తీసుకోవాలని సీఈవో ఆదేశాలు
- గత నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయంటూ వైసీపీ అభ్యంతరం
- ఎన్నికల నిర్వహణ సమగ్రత దెబ్బతింటుందని వైసీపీ ఆరోపణలు
- టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు

అమరావతి.... గెజిటెడ్ అధికారి సీల్, హోదా వివరాలు లేకపోయినా.. బ్యాలెట్‌ను పరిగణనలోకి తీసుకోవాలని ఈనెల 25న ఆదేశాలు జారీ చేసింది. సీఈవో జారీ చేసిన ఆదేశాలు గతంలో ఇచ్చిన నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయంటూ వైసీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తాజా ఆదేశాలతో ఎన్నికల నిర్వహణ సమగ్రత దెబ్బతింటుందని వైసీపీ ఆరోపిస్తోంది. ఈ సడలింపుల విషయంలో ఈసీ వునరాలోచించకపోతే.. కోర్టుకు వెళ్తామంటున్నారు వైసీపీ ముఖ్య నేతలు. ఈ అంశంపై వైఎస్ఆర్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి కూడా స్పందించారు. ఏ రాష్ట్రంలో లేని సడలింపులు ఇక్కడే ఎందుకని ప్రశ్నించారు. టీడీపీకి ఎలాగూ గెలిచే ఆలోచన లేదన్నారు.

ఏవైనా నియోజకవర్గాల్లో పోటాపోటీ ఉన్నప్పుడు ఈ పోస్టల్ బ్యాలెట్లను అడ్డుపెట్టుకుని మ్యానిపులేట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఎలక్షన్ కమిషన్‌ను అడ్డుపెట్టుకుని ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై తమ పార్టీ ముఖ్యనేతలు కేంద్ర ఎన్నికల అధికారి రాజీవ్ శర్మను కలిసి వివరిస్తారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఏవిధంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగిస్తారో అదే మాదిరిగానే ఏపీలో పోస్టల్ ఓట్లు లెక్కించాలని వైవీ సుబ్బారెడ్డి కోరారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ మీనా సాయంత్రం 4 గంటల లోగా స్పందించకపోతే హైకోర్టుకు వెళ్తామంటున్నారు వైసీపీ నేతలు.

వైసీపీ నేతల తీరు సిగ్గుచేటు : పోస్టల్ బ్యాలెట్లో 90 శాతం ఓట్లు వైసీపీకి వ్యతిరేకంగా పడ్డాయని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు అన్నారు. అందుకే ఆ ఓట్లను తగ్గించుకోవాలని వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్‌ను టీడీపీ ఏం కోరిందో తెలుసుకోకుండా వైసీపీ ఫిర్యాదు చేయడం సిగ్గు చేటు అని అన్నారు.

టీడీపీ 750 ఫిర్యాదులను చేస్తే వాటిలో కేవలం రెండింటికి మాత్రమే ఎన్నికల సంఘం నుంచి సమాధానం వచ్చిందన్నారు. తాము ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని మార్చాలని కోరినా చేయలేదని అన్నారు. పోస్టల్ బ్యాలెట్‌పై ఎన్నికల సంఘానికి తాము చేసిన ఫిర్యాదును వైసీపీ నేతలు తప్పుగా చిత్రీకరిస్తున్నరని ధ్వజమెత్తారు.

పోస్టల్ బ్యాలెట్ లో వైసీపీకి తక్కువ ఓట్లు రావడంతోనే కుట్రలకు పాల్పడుతుందని మండిపడ్డారు. తాము ఓడి పోతున్నామన్న సంగతి వైసీపీ నేతలకు ముందే తెలిసిపోయిందన్నారు.

అందుకే తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. వైసీపీ నేతలపై 400కు పైగా కేసులు ఉన్నాయని ఆరోపించారు. కోర్టులంటే వారికి లెక్క లేదని అన్నారు. అనేక అంశాల్లో సుప్రీంకోర్టు సైతం వైసీపీకి మొట్టికాయలు వేసిందని విమర్శించారు. రాష్ట్రానికి పట్టిన వైసీపీ క్యాన్సర్‌కు మందు జూన్ 4న వస్తుందని తెలిపారు.

## మళ్లీ అధికారంలోకి వస్తున్నాం



ఆంధ్రప్రదేశ్ లో మరోసారి అధికారంలోకి రాబోతున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్ సీపీ) ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కౌంటింగ్ ఏజెంట్ల వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. పార్టీ అధికారంలోకి వచ్చే విషయంలో ఎలాంటి అనుమానం లేదన్నారు. జూన్ 9న సీఎంగా మళ్లీ వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని వునరుద్ఘాటించారు. వారం రోజుల తర్వాత రాష్ట్రానికి టీడీపీ పీడ విరగడవుతుందని వ్యాఖ్యానించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తమకే పడ్డాయని టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నా తాము మాత్రం ఫలితాల ముందు తాత్కాలిక ఆనందాల జోలికి వెళ్లడం లేదని చెప్పారు. అయితే కౌంటింగ్ రోజు పార్టీ ఏజెంట్లంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలని కోరారు. ప్రత్యర్థి పార్టీల ఏజెంట్ల ఆటలు సాగనివ్వరాదని పేర్కొన్నారు.

## ఏపీలో కౌంటింగ్ రోజు ఎలాంటి హింసకు తావివ్వొద్దు

- కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారింపు
- సీఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు
- సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సమీక్ష
- శాంతి భద్రతలపై నియోజకవర్గాల వారీగా ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్




అమరావతి: ఏపీలో ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి హింసాత్మక ఘటనలకూ తావులేకుండా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ఢిల్లీ నుంచి ఈసీ ఉన్నతాధికారులు పలుమార్లు సమీక్షలు నిర్వహిస్తున్నారు. సీఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టేలా కేంద్ర ఎన్నికల కమిషన్‌లోని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సమీక్ష చేపట్టారు. త్వరితగతిన కచ్చితమైన ఫలితాల ప్రకటనకు, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటి వరకూ చేసిన ఏర్పాట్లపై ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆయన ఆరా తీశారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా, రాష్ట్ర పోలీసు నోడల్ అధికారి ఏడీజీ శంకబ్రత బాగ్చి సహా అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు హాజరయ్యారు. కౌంటింగ్ కేంద్రాల వద్దకు ఇతరులను అనుమతించొద్దని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు స్పష్టం చేశారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్ సిస్టం, భద్రతా వ్యవస్థలో లోపాలు లేకుండా చూసుకోవాలని తేల్చి చెప్పారు. ఎలాంటి హింసాత్మక ఘటనలూ జరిగేందుకు వీల్లేదని ఎస్పీలను ఆదేశించారు. ప్రత్యేకించి పల్నాడు సహా రాయలసీమ జిల్లాల్లోని కొన్ని చోట్ల ఎన్నికల అనంతరం హింస చెలరేగిన నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో చంద్రబాబుకు ఘన స్వాగతం



విజయవాడ :టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన ముగించుకుని బుధ్వారం ఉద్యం శంషాబాద్ అంత్జాతీయ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం అమెరికా వెళ్లిన చంద్రబాబు దాదావు పది రోజుల పాటు అక్కడే గడిపారు. చంద్రబాబు రాక నేపథ్యంలో పార్టీ నేతలు పెద్ద ఎత్తున శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని ఘనంగా స్వాగతం పలికారు. కాగా, విశ్రాంతి కోసం ఈనెల 19న చంద్రబాబు విదేశాలకు వెళ్లిన విషయం తెలిసిందే. ఇక కౌటింగ్ సమయం దగ్గర పడుతుడంటంతో వీదేశీ పర్యటనలో ఉన్ననేతలు స్వదేశానికి పయనమయ్యారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు, ఆయన భార్య భువనేశ్వరి విదేశీ పర్యటన ముగించుకుని శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నారు.

## ఏపీలో మూడు రోజులపాటు వైన్ షాపుల బంద్



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు, అల్లర్లు చెలరేగకుండా ముందుజాగ్రత్త చర్యగా మూడు రోజుల పాటు వైన్స్ షావులను బంద్ చేయాలని ఆదేశించింది. జూన్ 4 న కౌంటింగ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో జూన్ 3 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మద్యం షావులను మూసివేయాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు డీజీపీ వివరించారు. అదేవిధంగా హోటళ్లు, లాడ్జిలలో తనిఖీలు చేపట్టి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని జిల్లాల సిబ్బందిని ఆదేశించారు. సోషల్ మీడియాపై ఓ కన్నేసి ఉంచాలని, తప్పుడు సమాచారం వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

## జేసీ దివాకర్ రెడ్డి సంతకం ఫోర్జరీ

హైదరాబాద్ కు చెందిన సాహితి నిర్మాణ సంస్థపై టీడీపీ సీనియర్ నేత జేసీ దివాకర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ లో తన నివాసం లీజు విషయంలో ఒప్పంద పత్రాలను తారుమారు చేశారని, తన సంతకం ఫోర్జరీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో సాహితి నిర్మాణ సంస్థ యాజమాన్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం..జూబ్లీహిల్స్ లోని రోడ్ నెంబర్ 62లో ఉన్న తన ఇంటిని జేసీ దివాకర్ రెడ్డి గతంలో సాహితి నిర్మాణ సంస్థకు లీజుకు ఇచ్చారు. ఈమేరకు 2020లో సాహితీ నిర్మాణ సంస్థ నిర్వాహకుడు బూదాటి లక్ష్మీనారాయణతో మూడేళ్ల కాల పరిమితితో ఒప్పందం కుదుర్చుకున్నారు. 2023 మే నెలతో ఒప్పంద గడువు ముగియడంతో ఇల్లు ఖాళీ చేయాలని జేసీ పలుమార్లు కోరినా లక్ష్మీనారాయణ స్పందించలేదు. దీంతో జేసీ దివాకర్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో తమకు లీజు గడువు ఇంకా ఉందంటూ లక్ష్మీనారాయణ, ఆయన కుమారుడు సాత్విక్ సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ వేశారు. దీంతో కోర్టు జేసీకి సమన్లు పంపింది. సాహితి నిర్మాణ సంస్థ యాజమాన్యం కోర్టులో దాఖలు చేసిన పత్రాలను పరిశీలించిన జేసీ.. వాటిలో ఒప్పందం తేదీ 2021 మే నెలగా మార్చినట్లు గుర్తించారు. తన సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆ పత్రాలను తయారుచేసినట్లు ఆరోపించారు. దీనిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.



# భానుడి భగభగలో ఢిల్లీ

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఇప్పటివరకు కనీవినీ ఎరుగని రీతిలో ఢిల్లీ వాసులకు హీట్‌వేవ్ సెగ తలుగుతోంది. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో రాజధాని వాసులు బెంబేలెత్తుతున్నారు. భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపిన వివరాల ప్రకారం ఢిల్లీ మంగేశ్‌పూర్ బుధవారం (మే29) మధ్యాహ్నం 2.30 గంటలకు రికార్డు స్థాయిలో 52.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దేశచరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ఇదే. మరోపక్క ఎండ వేడిమి తట్టుకోలేక ఉపశమనం కోసం ఢిల్లీ వాసులు కూలర్లు, ఏసీలు రికార్డుస్థాయిలో వినియోగిస్తున్నారు. దీంతో ఢిల్లీలో ఎప్పుడూ లేనంతగా విద్యుత్ వినియోగం 8302 మెగావాట్లకు చేరింది. ఢిల్లీతో పాటు రాజస్థాన్‌లోనూ 50 డిగ్రీల ఉష్ణోగ్రత రియల్ ఫీల్ పరిస్థితులు నెలకొన్నాయి. ఓ పక్క దేశచరిత్రలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన కొద్ది సేపటికే ఢిల్లీలో అకస్మాత్తుగా వర్షం పడింది. అరేబియా సముద్రంలో అల్పపీడనం, పశ్చిమ దిశగా వీస్తున్న గాలుల ప్రభావంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.

# నేడు ఏపీ ఐసెట్, ఈసెట్ ఫలితాలు

అమరావతి: ఏపీలో ఐసెట్ ఈసెట్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. మే 30న ఒకే రోజు ఈ రెండు ప్రవేశ పరీక్షల ఫలితాలను అధికారులు విడుదల చేయనున్నారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించిన ఏపీఈసెట్-2024 ఫలితాలను గురువారం ఉదయం 11 గంటలకు అనంతపురం- జేఎన్‌టీయూలో విడుదల చేయనున్నట్లు ఈసెట్ ఛైర్మన్ శ్రీనివాసరావు, కన్వీనర్ భానుమూర్తి వెల్లడించారు. మే 8న ఏపి ఈసెట్ పరీక్షలు నిర్వహించగా.. రాష్ట్రవ్యాప్తంగా 36,369 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఐసెట్-2024 ఫలితాలను సాయంత్రం 4గంటలకు విడుదల చేయనున్నట్లు ఐసెట్ కన్వీనర్ మురళీకృష్ణ వెల్లడించారు.

# కౌంటింగ్‌పై ఈసీ స్పెషల్ ఫోకస్

- ఫ్యాక్షన్ నాయకులపై యాక్షన్ ప్లాన్
- కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు
- దాదాపు 20 కంపెనీల బలగాలు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం

అమరావతి ... ఏపీలో జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపుపై స్పెషల్ ఫోకస్ పెట్టింది కేంద్ర ఎన్నికల సంఘం. పోలింగ్ అనంతరం భారీగా హింస చెలరేగిన నేపథ్యంలో ఏపీ కౌంటింగ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టింది. హింసాత్మక ఘటనలకు ఈసీ వైఫల్యమే కారణమని విమర్శలు వ్యక్తమైన నేపథ్యంలో.. కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా భద్రతను పెంచింది. దాదాపు 20 కంపెనీల బలగాలను కేంద్ర ప్రభుత్వం ఏపీకి కేటాయించింది. పోలింగ్ రోజు, ఆ తర్వాత ఘర్షణల్లో పాల్గొన్న వారిని కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించొద్దని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది ఈసీ. పలువురు నేతల్ని కూడా కౌంటింగ్ కేంద్రాల వద్దకు రాకూడదని ఆదేశాలిచ్చింది. కౌంటింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో ప్రజలు గుమికూడే అవకాశం లేకుండా.. 144 సెక్షన్ విధించారు. అలాగే సోషల్ మీడియాపై కూడా కన్నేసి ఉంచారు అధికారులు. అలాగే విజయోత్సవాలు, సంబరాలపై కూడా ఆంక్షలు విధించింది ఈసీ. పోలింగ్ ఫ్యాక్షన్‌ను దృష్టిని పెట్టుకుని.. కౌంటింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యాక్షన్ స్టార్ట్ చేశారు పోలీసులు. అన్ని జిల్లాలకు ప్రత్యేక పోలీస్ అధికారులను నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. ముఖ్యమైన కూడళ్లు, గ్రామ శివార్లు, నేరస్తుల ఇళ్లలో ముమ్మరంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా 168 సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. ఎన్నికల అనంతరం అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో తాడిపత్రి కూడా ఉంది. స్థానిక ఎమ్మెల్యే పెద్దారెడ్డి, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గీయుల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు జరిగాయి. కౌంటింగ్ రోజు ఆ పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డిలను గృహ నిర్బంధంలో ఉంచారు. వారి ఇంటి చుట్టూ ముళ్ల ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అలాగే వారి అనుచరులను అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి గొడవలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఇద్దరు నేతల ఇళ్లచుట్టూ ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. ఏపీవ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 350 స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేశారు అధికారులు. ఇప్పటికే స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. దీంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన భద్రతను పోటీలో ఉన్న అభ్యర్థులతో పాటు




ఏజెంట్లు కూడా పరిశీలించేందుకు అవకాశం కల్పించారు. కౌంటింగ్ ఏర్పాట్లలో భాగంగా ఏపీ డీజీపీ హరీష్ గుప్తా, సీఈవో ముఖేష్ కుమార్ మీనా పల్నాడులో పర్యటించారు. కౌంటింగ్ సెంటర్లను పరిశీలించారు. ఎస్పీ, కలెక్టర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందస్తు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఇక స్ట్రాంగ్ రూముల భద్రతతో పాటు కౌంటింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. మొత్తంగా కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తిచేసేలా ఎన్నికల కమిషన్ పక్కాగా ముందుకు వెళ్తోంది.

## ఏపీలో ఎన్నికలతో ఈ సారి భారీగా
# పట్టుబడ్డ మద్యం, డ్రగ్స్, సొమ్ము

ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పట్టుబడ్డ సొమ్ము, మద్యం, మత్తు పదార్థాల వివరాలను ఏపీ పోలీసు శాఖ వెల్లడించింది. 2019 ఎన్నికలతో పోల్చితే 2024లో ఏపీలో భారీగా మద్యం, డ్రగ్స్ భారీగా పట్టుబడ్డట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేసింది. ఒరిస్సా, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, పాండిచ్చేరి సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. 150 బోర్డర్ చెక్ పోస్ట్ ల్లో పోలీస్, సెబ్, వాణిజ్య పన్నుల శాఖ, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో దాడులు నిర్వహించారు. 35 మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు, 15 తాత్కాలిక చెక్ పోస్ట్ లలో నిఘా ద్వారా వీటిని పట్టుకున్నట్టు వెల్లడించింది ఏపీ పోలీసు శాఖ. ఈ ఎన్నికల్లో మొత్తంగా 3466 వాహనాలు సీజ్ చేశారు. గత, ప్రస్తుత ఎన్నికల్లో జప్తు చేసుకున్న సొమ్ము, మద్యం, మాదకద్రవ్యాల వివరాలు కింది విధంగా ఉన్నాయి.

నగదు సీజ్: 2019 ఎన్నికలు రూ.41.80 కోట్లు
2024 ఎన్నికలు రూ.107.96 కోట్లు
7305 మంది అరెస్ట్
మద్యం సీజ్:- 2019 రూ.8.97 కోట్ల విలువ మద్యం
2024 రూ.58.70 కోట్ల విలువ మద్యం
61543 మంది అరెస్ట్
డ్రగ్స్ సీజ్:-2019 రూ.5.04 కోట్లు విలువ డ్రగ్స్ సీజ్
2024 రూ. 35.61 కోట్ల విలువ డ్రగ్స్ సీజ్
1730 మంది అరెస్ట్
బంగారం వంటి వస్తువులు:- 2019 రూ.27.17 కోట్లు సీజ్
2024 రూ.123.62 కోట్లు సీజ్
42 మంది అరెస్ట్, ఉచితంగా పంపిణీ చేసే వస్తువులు:-
2019 రూ.10.63 కోట్లు సీజ్
2024 -రూ. 16.98 కోట్లు విలువ సీజ్
233 మంది అరెస్ట్

# మాచర్లను మాఫియా కేంద్రంగా మార్చిన పిన్నెల్లి

- జగన్ రెడ్డి నేర సామ్రాజ్యంలో ఇదొక కేస్ స్టడీ
- ఈవీఎంలు ధ్వంసం చేసినందుకు చర్యలొద్దా?
- వీడియో ఎలా వచ్చిందని సజ్జల ప్రశ్నించడం దేనికి సంకేతం
- ప్రత్యేక పుస్తకం రిలీజ్ చేసిన టీడీపీ



మాచర్ల : రెండు లక్షల నుండి రెండు వేల కోట్లకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎలా ఎదిగాడో జగన్ రెడ్డి నేర సామ్రాజ్యంలో ఇదొక కేస్ స్టడీ అని టీడీపీ నేతలు ప్రకటించారు. పిన్నెల్లి నేర సామ్రాజ్యంపై టీడీపీ పుస్తకం విడుదల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరినీ నామినేషన్లు వేయకుండా అరాచకం సృష్టించిన పిన్నెల్లిని ఆదర్శంగా తీసుకోమని జగన్ మిగతా ఎమ్మెల్యేలకు చెప్పాడని.. ఈవీఎంలు ధ్వంసం చేసినందుకు చర్యలు తీసుకోకుండా వీడియో ఎలా వచ్చిందని సజ్జల ప్రశ్నించడం వారి అరాచకాన్ని ఏ స్థాయిలో ప్రోత్సహిస్తున్నారో అర్థమవుతుందన్నారు.

పిన్నెల్లి చేసిన 79 అరాచకాల్లో 51 పైగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలపై చేసినవేనని టీడీపీ నేతలు తెలిపారు. పోలింగ్ మొదలవగానే ఏజెంట్లపై దాడులు చేశారు గొడ్డలి దెబ్బతిని మరి పోలింగ్ ఏజెంట్ గా కూర్చున్న పలనాటి మహిళ ధైర్యాన్ని.. ఈవీఎం ధ్వంసాన్ని అడ్డుకున్న శంకర్రావు తెగువను దేశం మొత్తం చూసిందన్నారు. కారంపూడి, మాచర్లలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలను తగలబెట్టారని.. ఒక సీఐపై దాడి చేస్తే పది రోజుల పైగా కేసు పెట్టలేని దుస్థితి కి వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారు అందుకే ఈవియం ల ధ్వంసానికి పాల్పడ్డాడని మండిపడ్డారు. చేసిన తప్పులకు, అరాచకాలకు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

మాచర్లలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేవాలయాల్లో విగ్రహాలు దొంగతనం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇచ్చారని బుద్దా వెంకన్న ఆరోపించారు. ఆనాడు గెలిచినప్పటి నుంచి పిన్నెల్లి, అతని సోదరుడి అరాచకాలకు అడ్డే లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గంలో పిన్నెల్లి పైశాచికత్వానికి అంతులేకుండా పోయిందన్నారు. పిన్నెల్లి సంపాదించుకోవడానికి వారికి వారే ఒక సపరేటు చట్టాన్ని రూపొందించుకున్నారని మండిపడ్డారు. 1996 నుంచి ఉమ్మడి ఏపీలో ఫ్యాక్షనిజం లేకుండా చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఈవీఎంలలో టీడీపీకి 18 ఓట్లు పోలైతే... వైసీపీకి 7 మాత్రమే వస్తున్నాయని.. దీనిని బట్టే పిన్నెల్లిపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత తెలుస్తోందన్నారు. 4 ఓట్లల్లో 1 ఓటు పిన్నెల్లికి, 3 ఓట్లు బ్రహ్మారెడ్డికి పడ్డాయని జోస్యం చెప్పారు. అందుకే పిన్నెల్లి అరాచకానికి తెరలేపారని మండిపడ్డారు.

స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మార్చి 11న మాచర్లలో జరిగిన హింసలో తాను గాయపడ్డానని... ఇక్కడ లా అండ్ ఆర్డర్ అదుపులో ఉండదని హైకోర్టు అడ్వొకేట్ కిషోర్ అన్నారు. ఇక్కడ కొందరు పోలీసులు యూనిఫామ్ కూడా వేసుకోరని ఆరోపించారు. పిన్నెల్లి పైశాచికత్వంతో విర్రవీగాడని... అందుకే అతని నేరానికి సంబంధించిన అన్ని వివరాలతో పుస్తకాన్ని విడుదల చేశామని పిల్లి మాణిక్యరావు తెలిపారు. వందల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నాడని ఆరోపించారు. పిన్నెల్లి రోడ్డు మీదికి వస్తే బందిపోటు దొంగలను కొట్టినట్లుగా కొడతారని హెచ్చరించారు.రానున్న రోజుల్లో పిన్నెల్లి తగిన మూల్యం చెల్లించుకుంటాడని హెచ్చరించారు. పిన్నెల్లిపై ఉన్న కేసులన్నింటినీ కోర్టులో నిరూపించి తగిన శిక్షపడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## హత్యాయత్నం కేసులో
# టీటీడీ డిప్యూటీ ఈఈ శ్రీలక్ష్మి అరెస్ట్

తిరుపతిలో హత్యాయత్నం కేసులో టీటీడీ డిప్యూటీ ఈఈ శ్రీలక్ష్మిని పోలీసులు అరెస్ట్ చేశారు. శివారెడ్డిపై హత్యాయత్నం కేసులో తిరుపతిలోని ఎన్జీవో కాలనీ నుంచి శ్రీలక్ష్మితో పాటు భర్త చంద్రారెడ్డిని అలిపిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటున్న శివారెడ్డి ఫ్లాట్ ఎదురుగానే శ్రీలక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నారు. అయితే శ్రీలక్ష్మి దంపతులకు అప్పు ఇచ్చిన వారికి... శివారెడ్డి అడ్రస్ చెబుతున్నారు. దీంతో వారు శివారెడ్డిపై కక్ష పెంచుకున్నారు. గతంలో శివారెడ్డి, శ్రీలక్ష్మి దంపతుల మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత తమకు అప్పు ఇచ్చిన వారికి అడ్రస్ చెప్పడాన్ని శ్రీలక్ష్మి దంపతులు జీర్ణించుకోలేకపోయారు. శివారెడ్డిని అడ్డు తొలగించుకోవాలని భావించిన... శ్రీలక్ష్మి దంపతులు అతనిపై సుపారీ గ్యాంగుతో హత్యాయత్నం చేశారు. శివారెడ్డి ప్రాణాపాయస్థితిలో చికిత్స పొందుతున్నారు. అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో శ్రీలక్ష్మి దంపతులే.. ఈ హత్యాయత్నానికి కారణంగా గుర్తించారు. దీంతో వారిని అరెస్ట్ చేశారు.

## ఒరిస్సాకు
# డిప్యూటీ సీఎం

హైదరాబాద్... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఒరిస్సాలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. బుధవారం రాత్ర హైదరాబాద్ నుంచి భువనేశ్వర్‌కి చేరుకుంటారు. గురువారం ఉదయం భువనేశ్వర్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి భద్రలోక్ పార్లమెంట్ నియోజకవర్గంలో యువ నేత రాహుల్ గాంధీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. గత వారం రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ప్రచారం నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా

BOBBILI

బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 30.08.2024 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd.
D.NO: 123, Ground Floor,
Velama Street, Revenue ward-2,
Bobbili, Vizianagaram,
Vizianagaram District,
Andhra Pradesh State, Pin- 535558.
Phone No - 8985291391.
Email id - mgbob1503@muthootgroup.com

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# రాజకీయ నాయకులతో కలిసి తిరిగితే నేతలు కాలేరు

- ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కే.ఆర్. సూర్యనారాయణ
- సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంక్రటామిరెడ్డిపై మండిపాటు
- ఈసీ సీఈవో మీనాకు ఫిర్యాదు చేయడంపై అభ్యంతరం



అమరావతి : సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంక్రటామిరెడ్డిపై ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కే.ఆర్. సూర్యనారాయణ మండిపడ్డారు. బుధవారం అమరావతిలో సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఉద్యోగులతో తాము అంతర్గతంగా సమావేశం పెట్టుకుంటే తమపై చర్యలు తీసుకోవాలని ఈసీ సీఈవో మీనాకు వెంకట్రామిరెడ్డి ఫిర్యాదు చేయడంపై ఆయన అభ్యంతరం తెలిపారు.
పోలింగ్ ముగిసిన అనంతరం ఉద్యోగ సంఘాలు సమావేశాలు పెట్టుకోవద్దని ఎక్కడా లేదని స్పష్టం చేశారు. గత అయిదేళ్లుగా తాము పడుతున్న ఇబ్బందులపై సమావేశాలు పెట్టుకోకూడదా? అంటూ వెంకట్రామిరెడ్డిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా తమ సంఘానికి అర్హత లేదని చాలా కాలంగా వెంకట్రామిరెడ్డి చెబుతూ వస్తున్నారన్నారు. మరి తమ సంఘాన్ని రద్దు చేయకుండా ఎందుకు కొనసాగిస్తున్నారంటూ ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిని సూర్యనారాయణ సూటిగా ప్రశ్నించారు. రాజకీయ నాయకులు భుజాన చేయి వేసినంత మాత్రాన నాయకులు కాలేరంటూ వెంకట్రామిరెడ్డికి చురకలంటించారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్లు ఇవ్వడం కూడా రాజు గారి దయ అయిపోయిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయితే ఉద్యోగుల జీతాల కోసం గతంలో తాము రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశామని గుర్తు చేశారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వం తమకు తాఖీదు ఇచ్చిందని సూర్యనారాయణ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక ఎన్నికల కోడ్ అమలులో ఉండగా.. ఏపీ టీచర్స్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్‌పై విద్యాశాఖను జేడీ అభిప్రాయం తీసుకోవడం దారుణమన్నారు. అందుకోసం ఆ శాఖ జేడీ రామలింగం వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఇది ఎన్నికల కోడ్‌కు పూర్తి విరుద్ధమని చెప్పారు. తక్షణం జేడీపై చర్యలు తీసుకోవాలని ఈసీ సీఈవో ఎం.కె. మీనాను కలిసి ఫిర్యాదు చేశామని కే.ఆర్. సూర్యనారాయణ వివరించారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC

డివిజన్- 14, GHMC

నిట్ నెం.06/E.E./GHMC/2024-25, తేది: 29-05-2024

**పని పేరు:** డివిజన్ 14, గోషామహల్, KZ, GHMC క్రింద వివిధ సివిల్ ఇంజనీరింగ్ వర్క్స్. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 7.72 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 30-05-2024 ఉ॥ 11.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 31-05-2024 ఉ॥ 11.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - 14, GHMC, 5వ అంతస్తు, పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్, సెల్: 9989930428. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

DIPR.RO.No.83-PP/CL/Advt/1/2024-25 , Dt : 29-05-2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ 14, GHMC

# వాలంటీర్ ఇంట్లో నాటు బాంబులు

- ఇప్పటికే ఘర్షణలతో పల్నాడు జిల్లా అతలాకుతలం
- తాజాగా మరోసారి దొరికిన నాటు బాంబుల డంప్
- వాటిని స్వాధీనం చేసుకుని దాచిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగే ఆస్కారం
- పల్నాడు జిల్లాలో అణువణువూ గాలిస్తున్న కాఖీలు



పల్నాడు : ఎన్నికల పోలింగ్తో జున మొదలైన ఘర్షణలు పల్నాడు జిల్లాను ఇంకా అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా జిల్లాలో మరోసారి నాటు బాంబులు కలకలం రేపాయి. అలర్ట్ అయిన పోలీసులు.. వాటిని స్వాధీనం చేసుకుని.. నాటు బాంబులను దాచిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పల్నాడు జిల్లా బెల్లంకొండ నాగిరెడ్డిపాలెంలో నాటు బాంబులు కలకలం రేపాయి. ఏకంగా ఓ ప్రభుత్వ వాలంటీర్ ఇంట్లోనే ఈ బాంబులు కనిపించాయి. ఎన్నికల పోలింగ్ సమయంలో జరిగిన అల్లర్లను దృష్టిలో ఉంచుకుని.. పోలీసుల అలర్ట్ అయ్యారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నారు పోలీసులు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో అణువణువూ గాలిస్తున్నారు.
ఈ క్రమంలోనే బుధవారం నాడు బెల్లంకొండ నాగిరెడ్డిపాలెంలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఓ వాలంటీర్ ఇంట్లో నాటు బాంబులు కనిపించాయి. వెంటనే వాటిని సీజ్ చేశారు పోలీసులు. వాలంటీర్‌ను అదువులోకి తీసుకున్నారు. ఈ వాలంటీర్ తండ్రి వైసీపీకి చెందిన నాయకుడు కావడం మరో విశేషం. దీంతో వాలంటీర్‌ను, అతని తండ్రిని అదువులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరువుతున్నారు.కొద్ది రోజులకు ముందు కూడా పలువురు వైసీపీ నేతల ఇళ్లలో నాటు బాంబులు, పెట్రోల్ బాంబులు దొరికాయి. జిల్లాలోని గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో వైసీపీ నేతల ఇళ్లలో పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు లభించాయి. ఎన్నికల వేళ జరిగిన గొడవల నేపథ్యంలో పోలీసులు పిన్నెల్లిలో తనిఖీలు చేపట్టగా.. ఈ బాంబులు లభించాయి. ఇప్పుడు నాగిరెడ్డిపాలెంలో నాటు బాంబులు దొరకడం కలకలం రేవుతోంది. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అల్లర్లు సృష్టిస్తారోనని ప్రజల్లోనూ భయాందోళనలు నెలకొన్నాయి.

MTAR TECHNOLOGIES LIMITED

✓ Total Income of Rs. 586.6 Cr for FY 2023-24

EXTRACT OF AUDITED FINANCIALS RESULTS FOR THE QUARTER ENDED AND YEAR ENDED 31ST MARCH 2024

(Amount in INR in Crores)

| Sl. No. | Particulars | Standalone | | | Consolidated | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Quarter ended 31 Mar, 2024 Audited | Year ended 31 Mar, 2024 Audited | Quarter ended 31 Mar, 2023 Audited | Quarter ended 31 Mar, 2024 Audited | Year ended 31 Mar, 2024 Audited | Quarter ended 31 Mar, 2023 Audited |
| 1. | Total Income from Operations | 143.50 | 586.40 | 200.99 | 143.35 | 586.56 | 200.95 |
| 2. | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items#) | 7.41 | 73.22 | 42.65 | 7.19 | 73.04 | 42.97 |
| 3. | Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items#) | 7.41 | 73.22 | 42.65 | 7.19 | 73.04 | 42.97 |
| 4. | Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items#) | 5.07 | 56.27 | 30.74 | 4.87 | 56.11 | 31.07 |
| 5. | Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | 5.15 | 56.35 | 27.25 | 4.96 | 56.20 | 27.58 |
| 6. | Equity Share Capital | 30.76 | 30.76 | 30.76 | 30.76 | 30.76 | 30.76 |
| 7. | Earnings Per Share (of Rs. 10 /- each) (for continuing and discontinued operations) - | | | | | | |
| | 1. Basic: | 1.65 | 18.29 | 9.99 | 1.58 | 18.24 | 10.10 |
| | 2. Diluted: | 1.65 | 18.29 | 9.99 | 1.58 | 18.24 | 10.10 |

Note: The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Annual Financial Results are available on the websites of the Stock Exchange(s) www.nseindia.com and www.bseindia.com and on company website www.mtar.in.

For and on Behalf of Board
Sd/-
Parvat Srinivas Reddy
Managing Director
DIN: 00359139

Place : Hyderabad
Date : 28 May 2024

Registered and Corporate Office: 18, Technocrats Industrial Estate, Balanagar, Hyderabad 500 037, Telangana, India
Tel: +91 40 4455 3333; E-mail: shubham.bagadia@mtar.in; Website: www.mtar.in; Corporate Identity Number: L72200TG1999PLC032836
CONCEPT

భారతదేశ అరేబియన్ నైరుతి తీరప్రాంత గోవా రాష్ట్రం దక్కన్ పీఠ భూమిగా పశ్చిమ కనుమలతో వేరు చేయబడి ఉంది. 'పనాజీ' కేంద్రంగా కోంకన్ అధికారిక భాష మాట్లాడే గోవా ప్రాంతం ప్రకృతి రమణీయతలకు, బీచ్ల కమనీయ విందులకు ప్రసిద్ధి గాంచింది. ఉత్తరాన మహారాష్ట్ర, పశ్చిమ, దక్షిణాన కర్నాటక, పశ్చిమాన సముద్ర తీరప్రాంతంగా పర్యాటకులకు స్వర్గతుల్యంగా నిలుస్తున్నది. భారత్ 15 ఆగష్టు 1947న స్వాతంత్ర్యం పొందినప్పటికీ గోవా మాత్రం పోర్చుగీస్ పాలనలోనే కొనసాగింది. 450 ఏండ్ల పోర్చుగీస్ పాలన అనంతరం 19 డిసెంబర్ 1961న భారత ప్రభుత్వం నిర్వహించిన 'ఆపరేషన్ విజయ్' త్రివిధ దళాల దాడితో 36 గంటల్లోనే

## 'ఆపరేషన్ విజయ్'తో విముక్తం విలక్షణ గోవా

డమన్, డయ్యూ ద్వీపాలతో పాటు గోవా కూడా విముక్తమై కేంద్రపాలిత ప్రాంతాలుగా భారత దేశంలో అంతర్భాగం అయ్యాయి. 30 మే 1987న భారత ప్రభుత్వం గోవాకు (25వ రాష్ట్రంగా) రాష్ట్ర హోదాను ఇవ్వడంతో డయ్యూ, డమన్లు మాత్రం కేంద్ర పాలిత ప్రాంతాలుగానే మిగిలి పోవలసి వచ్చింది. వైశాల్యంలో అతి చిన్న రాష్ట్రంగా, జనాభాలో నాలుగవ చిన్న రాష్ట్రంగా గోవా అరేబియా సముద్ర ఒడ్డున ఉన్నది. దేశంలోనే అత్యధిక 'పర్ కాపిటా జిడిపి' ( దేశంలో 2.5 రెట్లు అధికంగా) కలిగిన రాష్ట్రంగా గోవా ఉన్నత స్థితిలో ఉంది. ఉన్నత జీవన ప్రమాణాలతో అధిక మౌళిక వసతులు కలిగిన గోవాలో 65 మైళ్ల తీరప్రాంతంతో పాటు అందమైన బీచ్లు, విదేశీ పర్యాటకులకు స్వర్గతుల్యంగా ప్రసిద్ధిగాంచింది. కోంకన్ ప్రాంతంగా పిలువబడే గోవా రాష్ట్రం 30 మే 1987 నుంచి 'రాష్ట్ర అవతరణ దినోత్సవాలను' ఘనంగా నిర్వహించుట జరుగుతున్నది. గోవా ప్రాంతంలో జువారీ, మండోవి, తెరెకోల్, చపోర, గల్గిబాగ్, కుంబర్జువా కెనాల్, తల్పోన, సాల్ అనబడే ఏడు నదులు ప్రవహిస్తున్నాయి. అతి పెద్ద పట్టణంగా వాస్కోడెగామ ఉండగా గోవా రాష్ట్రం రెండు జిల్లాలుగా విస్తరించింది. గోవా రాష్ట్ర జనాభా 15.22 లక్షలు ఉంటుంది. హిందువులు, క్రిస్టియన్లు అధికంగా ఉన్న గోవాలో ముస్లిమ్లు, సిక్కులు, జైనులు కూడా కొద్ది జనాభా ఉంది. కోంకణి, మరాటీ, ఆంగ్ల భాష అధికంగా మాట్లాడే గోవాలో వ్యవసాయం ప్రధాన జీవనోపాధిగా ముందుకు దూసుకెలుతున్నది. ఖనిజ సంపద అధికంగా ఉన్న గోవాలో పారిశ్రామిక ప్రగతి కూడా చెప్పుకోదగినదే.

కొబ్బరి తోటల నీడన బీచ్లు, స్వర్ణమయ ఇసుక తిన్నెలు, ఆకు పచ్చ పరిసరాలు, వైవిధ్య భరిత సాంస్కృతిక వారసత్వ విలక్షణతలు, అద్భుత పురాతన చర్చిలు, దేవాలయాలు, కోటలు, పోర్చుగీస్ కళానైపుణ్య స్మారక కట్టడాలు, తూర్పు–పడమరల సాంస్కృతిక మేలుకలయికలతో గోవా ప్రముఖ రాష్ట్రంగా, 'వరల్డ్ హెరిటేజ్ సైట్'గా కూడా గుర్తించబడి దేశ విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తున్నది. 'పర్యాటకుల సర్గం'గా కొనియాడబడే గోవా ప్రత్యేకతల్ని ఆస్వాదిస్తూ, ఆధునికత పేరున సాంస్కృతిక విధ్వంసం, వారసత్వ సంపదకు విఘాతం కలుగకుండ కాపాడుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నది.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ప్రజాస్వామిక తెలంగాణకు పోరుబాటే శరణ్యమా

- తెచ్చామని కొందరు-ఇచ్చామని ఇంకొందరు
- ఉద్యమకారులు లేకుండానే ఆవిర్భావ సంబరాల ఆర్భాటమా?
- లక్ష్యసాధన కోసం తుపాకులు పట్టిన నేల ఇది
- రాష్ట్ర అవతరణ వేడుకలు ఎవరి కోసం?



రమణచారి,
9989863039

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 న ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం మరో మారు సిద్ధమవుతోంది. రాష్ట్రాన్ని తెచ్చామని కొందరు చెప్పుకుంటుంటే, ఇచ్చామని కొందరు ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం సాధ్యమైనది ఎవరితోనన్నది మాత్రం చెప్పేవారు కరువయ్యారు. ఐదు దశాబ్దాల కాలంలో, నాలుగున్నర కోట్ల ప్రజలు అనేక రూపాలలో సాగించిన అసమాన పోరాటాల చరిత్ర మరుగున పడిపోతున్నది. వందలాది ఉద్యమకారుల త్యాగాలు, జరిగిన బలిదానాలకు గుర్తింపు కరువైంది. అమరుల త్యాగఫలమైన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను ఆహ్వానించకుండా, వారి సంక్షేమం, అభివృద్ధి ఊసే లేకుండా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహి ంచేందుకు పూనుకోవడమన్నది అత్యంత శోచనీయం. దేశ చరిత్రలో తెలంగాణకు సుస్థిర స్థానం ఉంది. పలు రకాల ఉద్యమాలకు, విప్లవాలకు నాంది పలికి బాటలు వేసిన నేల ఇది. అత్యంత చైతన్యం, త్యాగ గుణం కలిగిన వీరుల కన్న గడ్డ ఇది. స్వాతంత్ర ఉద్యమంలో, విప్లవోద్యమంలో చరిత్ర సృష్టించిన ఘనత దీనికున్నది. దోపిడీ, పీడనలపై తిరుగుబాటుకు స్ఫూర్తి ఈ నేల. దేశ చరిత్రలో సాయుధ పోరాటానికి, నక్సల్బరీ ఉద్యమానికి ప్రేరణ విత్తనాలు పడింది ఇక్కడే. భూమి సమస్య ఇరుసుగా కొనసాగుతున్న ఉద్యమాలకు ఆశాదీపం తెలంగాణ గడ్డ. ప్రజాస్వామిక ఉద్యమాలకు పట్టుకొమ్మ. ఆత్మగౌరవం పోరాటాలకు నిలువెత్తు నిదర్శనం తెలంగాణ బాంచన్ దొర అనే దగ్గర నుండి బందూకు ఎత్తి విముక్తి ఉద్యమానికి సాలు పోసిన నేల తెలంగాణ. సాయుధ రైతాంగ పోరాటంతో భారతదేశ చరిత్రలో, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో కొత్త పొంతలు తొక్కించింది తెలంగాణ. అటు నిజాం ప్రభువును, రజాకార్లను, వారి తాబేదారులైన భూస్వాములను గడగడలాడించి, పల్లెలు వదిలి పట్నాలకు పరిగెత్తేలా చేసిన ఘన చరిత్ర తెలంగాణకే సొంతం. దేశ స్వాతంత్రం అనంతరం భాషాప్రయుక్త రాష్ట్రాల పేరుతో ఉమ్మడి రాష్ట్రం ఏర్పాటు చేసిన తర్వాత దగాపడ్డ ప్రాంతం తెలంగాణ. అన్ని రంగాలలో వివక్ష గురై రెండవ శ్రేణి పౌరులుగా మనుగడ సాగించలేక, ప్రత్యేక రాష్ట్రం కోసం వెల్లువలా ఉద్యమించిన చరిత్ర తెలంగాణ. సుమారు అర్థ శతాబ్దం పాటు అలుపెరుగని పోరాటం జరిపి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న ఘనత తెలంగాణది. అనేక పోరాట రూపాలు, వందలాది త్యాగాలు, లెక్కలేనన్ని బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. ఉద్యమ జ్వాల రగిలించి అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపై నిలిపి ఢిల్లీ పాలకుల నిగ్గదీసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న చరిత్ర తెలంగాణది. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షల, అమరుల త్యాగ ఫలమే తెలంగాణ. మా నీళ్లు, మా నిధులు, మా ఉద్యోగాలు, మా భూములు మాకే కావాలంటూ మమ్మల్ని మేమే పాలించుకుంటామని సాగించిన ఆత్మగౌరవ పోరాటం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే స్వపాలకుల ద్వారా సాధ్యమవుతుందని ఆశపడ్డారు. ప్రాంతేతరుడు దోపిడీ చేస్తే పొలిమేరల దాకా తన్ని తరుముదాం.., ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాంతంలోనే పాతర వేద్దాం... అన్న కాళోజి మాటలు యువతరాన్ని ఉద్రూతలూగించాయి. తెలంగాణ జన సభ, తెలంగాణ మహాసభ, తెలంగాణ ఐక్య వేదిక, తెలంగాణ ఐక్యకార్యాచరణకమిటీ, తెలంగాణా ప్రజా ఫ్రంట్ వంటి ప్రజా సంఘాలు ప్రజలను కదిలించాయి. మావోయిస్టుల సహకారమే లేకపోతే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమయ్యేది కాదని సీనియర్ జర్నలిస్టు వక్కాణించిన విషయం చారిత్రక వాస్తవం. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు ఉద్యమాలకు ఊపిరిలూదాయి. కవుల రచనలు, కళాకారుల ప్రదర్శనలు, రచయితల రచనలు ఉద్యమానికి చైతన్య రూపాన్ని ఇచ్చాయి. ఉపాధ్యాయులు, మేధావులు, విద్యార్థులు ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. జర్నలిస్టులు, డాక్టర్లు, లాయర్లు అండగా నిలిచారు. కార్మికులు, రైతాంగం తోడవడంతో తెలంగాణ ఉవ్వెత్తున ఎగిసి పడింది. నిరాహార దీక్షలు, రైలు రోకో రాస్తారోకోలు, సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్, సాగర హారాలు, బందులు, వంట వార్పు వంటి ఉద్యమ రూపాలెన్నో తెలంగాణలో నిత్యకృత్యమయ్యాయి. చెక్కుచెదరని స్ఫూర్తితో పోరాడిన ఉద్యమకారులపై అక్రమ కేసులు మోపడ్డాయి. అంబేద్కర్ రాజ్యాంగంలో పేర్కొన్న మూడవ అధికరణ ఆసరాగా పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టి, రాజకీయ పార్టీలన్నీ తప్పనిసరై ఆమోదించారు. దానితో కేవలం భౌగోళిక తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఏర్పడిందన్నది నిర్వివాదాంశం. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ సమస్యలన్నీ తీరుతాయని ప్రజలు కలలుగన్నారు. కానీ, ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, ఎడ్యుకేషన్ మాఫియా, మట్టి మాఫియా, గ్రానైట్ మాఫియా... ఇలా అన్ని రంగాలలో మాఫియా కోరలు సాచింది. తెలంగాణ వనరులన్నీ దోపిడికి గురయ్యాయి. పాలకుల హామీలన్నీ ఎండ మావులయ్యాయి. ఉత్తర తెలంగాణ అంతటా విస్తరించిన సింగరేణి ఓపెన్ కాస్ట్ మైన్ల సమస్యపై ఎలాంటి హామీ లేదు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బోధన్ షుగర్ ఫ్యాక్టరీ సిర్పూర్ కాగజ్ నగర్ కాగిత పరిశ్రమ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, నిజామాబాద్ పసుపు బోర్డు ఏర్పాటు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయి. ఫార్మాసిటీ రద్దు హామీ నెరవేరలేదు. మహబూబ్ నగర్ లో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతూనే ఉంది. ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందన్న ఆశ ఆచరణకు నోచుకోలేదు. ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఇంత వరకు ప్రభుత్వం తొలగించబడలేదు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగడం ఇంకెంత మాత్రం సబబు కాదని తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలి. ప్రజల స్థితిగతుల్లో పెద్దగామార్పు లేకుండానే, ఇంతకాలం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఒక తంతుగా మాత్రమే జరుగుతున్నాయి. ప్రియమైన ప్రజలారా! పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు అడియాశలు అయ్యాయి. అందరికీ ఉచిత విద్యా – వైద్యం అందుబాటులోకి రాలేదు. పౌర ప్రజాస్వామిక హక్కులు దోబూచులాడుతున్నాయి. కొత్త రాష్ట్రంలో ఆకాంక్షలు అడుగంటడంతో నిరాశా నిస్పృహలు ఆవరించాయి. ఎవరిపై పోరాటం చేయాలో స్పష్టత లేక అయోమయంలో పడ్డారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం ఎవరికోసం అన్న ప్రశ్న? వివిధ వర్గాల ప్రజలలో తలెత్తింది. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పాలకులు ఒక ప్రహసనంలా మార్చడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రజల కలలు కల్లలవడమే ఇందుకు ప్రధాన కారణం. ఇప్పుడున్న ప్రత్యేక పరిస్థితులలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, బుద్ధిజీవులు, విద్యార్థులు, యువకులు కలిసికట్టుగా మరోమారు హక్కుల సాధనా పోరాటానికి సమాయత్తం కావాలి. ఏ రాజకీయ పార్టీ ప్రజల ఆకాంక్షలను తీర్చేందుకు కృషి చేయదు . తెలంగాణ ప్రజల డిమాండ్లు అన్ని ఎన్నికల వాగ్దానాలు గానే మిగిలిపోతాయి. ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమించడం ద్వారానే ప్రజల ఆశలు నెరవేరుతాయి. అందుకు ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణనే పరిష్కారం. ఇప్పటికైనా పాలకులు ప్రజల ఆకాంక్షలను గౌరవించి, ఆశయాలను నెరవేర్చలేకపోతే, దేశంలోనే అత్యంత చైతన్యవంతమైన తెలంగాణ ప్రజలు పాలకుల అనుచిత ధోరణులను సహించరు, క్షమించరు. ఇది త్యాగాల, గాయల తెలంగాణ చరిత్ర చాటిన సత్యం.

# తెలంగాణ రాష్ట్ర గీతం వాణి, బాణీ మారాల్సిన అవసరం ఏముంది?

- కేసీఆర్ పై వ్యక్తిగత కోపంతో ఇది జరుగుతోందనిపిస్తోంది
- తెలంగాణ చరిత్ర,మాట,పాట, సంగీతం, సంస్కృతిని ప్రతిబింబించే గీతమది
- కోట్లాది ఉద్యమ కారుల నాల్కులపై నడయాడిన గీతం
- అందెశ్రీ రాసిన "రాష్ట్ర గీతాన్ని" సినిమా పాట స్థాయికి దిగజారుస్తారా?
- అప్పుడు కట్టిన సంగీతపు బాణీ ,చాలా గొప్పగా ఉందన్నది జనం మాట




డా.కోలాహలం రామ్ కిశోర్
9849328496

కేసీఆర్ పై వ్యక్తిగత కోపంతో,తెలంగాణలో ఆయన పాత్రను రూపుమాపుతాను అని ముఖ్యమంత్రి హోదాలో శపథం చేశాడు.కానీ ఆ ప్రయత్నం అతనిని నగుబాటుకు గురిచేస్తుంది.చరిత్ర హీనుణ్ణి చేస్తుంది. కళ్ళముందు కదలాడిన తెలంగాణ ఉద్యమ చరిత్రను,కేసీఆర్ పాత్రను తుడిచివేయటం ఎవరితరం కాదు.అది అసాధ్యం కూడా. రేవంత్ రెడ్డి తెలంగాణ చరిత్ర,మాట,పాట, సంగీతం, సంస్కృతిని ప్రతిబింబించే అందెశ్రీ రాసిన "రాష్ట్ర గీతాన్ని" సినిమా పాట స్థాయికి తెచ్చి కీరవాణితో ఆ గీతంలో మాటలు, పాడే భాణిని మార్చే ప్రయత్నం చేయొద్దు. తెలంగా మలిదశ పోరాట ఉద్యమ కాలంలో "జయ జయహే తెలంగాణ జననీ జెయ కేతనం" అనే గీతం భూమి పుత్రుడు,సహజ కవి,డా. అందెశ్రీ హృదయాంతరంగం నుండి తన్నుకువచ్చిన గీతం. అది ఆయన మధుర,గంభీర స్వరంతో అలవోకగా తనదైన సహజ బాణీతో రూపుదిద్దుకున్న పాట.అలా ఆగీతం అతి సహజంగా మధురంగా పురుడు పోసుకుంది. ప్రొ.జయశంకర్ .ప్రొ.హరగోపాల్, ప్రొ.కోదండరామ్,కేసీఆర్ హృదయాలను కదిలించిన గీతం అది. వారితో పాటు కోట్లాది ఉద్యమ కారుల నాల్కులపై నడయాడిన గీతం అది. ఆ గీతం ఉద్యమ కారులను ఉద్రూతలూగించింది.అప్పుడు కట్టిన సంగీతపు బాణీ ,చాలా గొప్పగా వచ్చింది.దానికి కీరవాణి కొత్తగా నగిషీలు చెక్కవలసిన పనిలేదు.రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేని వ్యక్తి. పైగా ఉద్యమకారులపై తుపాకీ గురిపెట్టిన వ్యక్తి.ఎందువల్లనో కేసీఆర్ తప్పిదం వల్ల ఆ గీతం..గత పదేళ్ళలో రాష్ట్ర గీతంగా రూపుదిద్దుకో లేదు. అంతమాత్రం చేత ఆ గీతానికి విలువ లేదని కాదు. "తెలంగాణ జాతీయ గీతంగా" పేరు పడిన రాష్ట్రగీతాన్ని మాట, భావం, బాణి, చరిత్ర,సంస్కృతికి ప్రతీకైన గీతాన్ని మార్చటం కోట్లాది తెలంగాణ ప్రజల హృదయాలను గాయం చేస్తుంది.ఆ గీతం సృష్టికర్త,కవిగా ఆపాట/గేయం పై డా.అందెశ్రీకి అన్నిహక్కులు ఉన్నాయి. దానిని ఎవరూ కాదనడం లేదు. కానీ కేవలం కేసీఆర్ పై వ్యక్తిగత కోపంతో ఆ రాష్ట్ర గీతానికి అవమానం చేయొద్దని మనవి. కీరవాణి గొప్ప సినీ సంగీత దర్శకుడు. ఆయనను అభిమానించని తెలుగు వారు లేరు. ఆయన తెలుగు పాటకు చక్కటి సంగీతం సమకూర్చిఎన్నో పాటలను సంగీత ప్రియులకు దెగ్గర చేశారు. ప్రపంచ స్థాయిలో తెలుగు పాటకు మొదటిసారి ఆస్కార్ అవార్డుసాధించి పెట్టిన ఘనుడు ఆయన.ఆయన మన తెలుగు వారి కీర్తి కిరీటం.ఆయన శక్తి,సామర్థ్యాలను ఎవరూ శంకించటం లేదు. కానీ ఇది సినిమా పాట కాదు. ఈ రాష్ట్ర గీతం తెలంగాణ చరిత్ర,సంస్కృతి,భావోద్వేగాలకు సంబంధించినది .ఈప్రాజెక్ట్ నుంచి ఆయన స్వచ్ఛందంగా తప్పుకోవడం మంచిది. ఆయన పట్ల కోట్లాది తెలంగాణా ప్రజల హృదయాలలో ఉన్న ప్రేమను గౌరవాన్ని నిలుపుకున్నట్లు అవుతుంది. ఉద్యమ కాలంలో స్థిరంగా ముద్రపడిన రాష్ట్ర గీతాన్ని కృత్రిమ బాణీలతో దిగజార్చవద్దు. తెలంగాణ సంగీత అభిమానుల హృదయాలలో కొత్త చిచ్చు పెట్టకండి. మీ చర్యతో రాష్ట్రాలుగా విడిపోయినా అన్నదమ్ముల్లా కలిసి,మెలిసివున్న తెలుగువారి మధ్య మరో అఘాదం సృష్టించకండి. మీ చరిత్రను తెలంగాణలో మీకు మీరు కళికతం చేసుకోకండి.ఆ గీతాన్ని యధాతదంగా ఉండనివ్వండి. మీ కొత్త సొబగులు,నగిశీలు అవసరం లేదు. దాని బాణీ సహజమైనది. మీ రంగులు,హంగులు అవసరం లేదు.దాన్ని ఉద్యమకాలంలో జనులంతా ఆబాల గోపాలం స్వంతం చేసుకున్న ప్రార్ధనా గీతం. తెలంగాణలో కాళూజీ, గద్దర్, విమలక్క,గోరేటి వెంకన్న,రసమయి బాలకిషన్,సుద్దాల ఆశోక్ తేజ, జయరాజ్,వరంగల్ శ్రీనివాస్, అంతడుపుల నాగరాజు మొదలైన కవులకు,కళాకారులకు కొదువ లేదు.మీరు తగుదునమ్మా అంటూ జీవనదిలా సహజ నడకతో సాగిపోయే మా బ్రతుకు చిత్రాన్ని మీరు వేలు పెట్టి, మాతెలంగాణ చరిత్రను, సాహిత్య,సంగీతాన్ని మార్చవలసిన అవసరం లేదు. ఉద్యమ సమయంలో కాంగ్రేస్ నాయకులు కూడా పోరాటం చేశారు.ఇప్పుడు వారిలో ఐక్యత లేక వారిలో అధిష్టానాన్ని ఒప్పించి ముఖ్యమంత్రి కాగలిగేశక్తి లేక ఇప్పుడు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా అరువు తెచ్చుకున్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కేసీఆర్ పై కోపంతో తెలంగాణ చరిత్రకు, ఉద్యమానికి,సంగీత,సాహిత్యానికి చెడు చేస్తే...రేవంత్ రెడ్డిని ఈవిషయంలో మీరు అడ్డుకోకపోతే ప్రొఫెసర్. కోదండరామ్ తో సహా చరిత్ర హీనులుగా మిగిలిపోతారు. ఇది తెలంగాణలో కాంగ్రేస్ నాయకులకు హెచ్చరిక.డా.అందె శ్రీమరో సారి ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.మీ నుండి పుట్టిన పాట,మీ గళంలో భాస్వరంలా వెలిగి నిలిచిన పాట తెలంగాణ జన జీవితంలో భాగమైంది. ప్రజల హృదయాలలో నాటుకుపోయింది. ప్రజల నాలుకులపై నాట్యమాడింది. అలాంటి రాష్ట్ర గీతాన్ని కేసీఆర్ పై కోపంతో కళికితం చేయకు. చరిత్ర క్షమించదు. భావితరాలు హర్షించరు.

# 'ఎంత 'పొగ'రు!' అని తిట్టుకోవటం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి

- ఈ నిర్లక్ష్యానికి తప్పదు భారీ మూల్యం!
- కాలే బీడీ, సిగరెట్ ఎక్కడ కనిపించినా ఉపేక్షించకండి
- భారత్లో పొగతాగే వారి సంఖ్యను 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గింది
- పరోక్షంగా పొగ పీల్చడం వల్ల ఏటా 82 లక్షల మరణాలు
- డబ్ల్యూహెచ్ఓ 'క్విట్ టొబాకో' నినాదం ప్రపంచ దేశాలన్నింటా మార్మోగాలి



- ముద్దం నరసింహస్వామి,
091 9949839699

ఈ నగరానికి ఏమైంది.. ఓ వైపు మసి.. మరో వైపు పొగ.. ఎవరూ మాట్లాడరేం.. కాలే బీడీ, సిగరెట్ ఎక్కడ కనిపించినా ఉపేక్షించకండి.. ఈ నిర్లక్ష్యానికి తప్పదు భారీ మూల్యం.. అంటూ థియేటర్లలో సినిమా ప్రారంభానికి ముందు తప్పకుండా వచ్చే ప్రకటన. జీవితాన్ని పొగబారుస్తున్న పొగాకు వినియోగాన్ని రూపుమాపాలన్న లక్ష్యంతో ప్రభుత్వాలు జారీ చేస్తున్న ప్రకటన ఇది. కానీ, ఆచరణకు వస్తే విశ్రాంతి సమయంలో ఓ దమ్ము లాగించేస్తున్న వారే ఎక్కువ. మరి ఎందుకిలా అంటే.. మంచిది కాదని తెలిసినా మానలేక పోతున్నాం.. గతంలో పెట్టె సిగరెట్ కాల్చేవాళ్లం ఇప్పుడు సగం పెట్టే కాలుస్తున్నాం.. అంటూ పొగరాయుళ్లు డైలాగులు చెబుతుంటారే తప్ప, పొగాకుకు దూరంగా ఉండడం లేదు. గుట్కా రూపంలోనూ పొగాకు వినియోగిస్తున్న వారు ఉన్నారు. పొగాకు వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించేందుకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 1988 నుంచి ఏటా పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తోంది. ఈమేరకు అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారత్లో పొగతాగే వారి సంఖ్యను 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గించగలిగారు. స్మోకింగ్ వల్ల కేన్సర్, బ్రైన్ స్ట్రోక్, ఊపిరితిత్తులు, గుండె వ్యాధులతో చనిపోతున్నవారే అధికంగా ఉన్నట్లు డబ్ల్యూహెచ్వో వెల్లడించింది. పొగరాయుళ్ల తీరుతో వారి ఆరోగ్యానికే కాదు చుట్టూ ఉండే వారికీ ప్రమాదమే! అయినా బహిరంగంగా వద్దంటే వినరు. 'ఎంత 'పొగ'రు!' అని తిట్టుకోవటం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని నిషేధాలు విధించినా, నిబంధనలు జారీ చేసినా ఫలితం అంతంతే! దూమపానం ప్రపంచాన్ని కలవర పెడుతోంది. కేవలం పొగ తాగేవారే కాదు, ఆ అలవాటులేని వారు కూడా పరోక్షంగా దీని ప్రభావాన్న పడుతున్నారు. ప్రపంచంలో 1.2 బిలియన్ పొగాకు బానిసలు ఉన్నారు. ఏటా 7 మిలియన్ మంది పొగాకు వల్ల కలిగే వ్యాధులతో చనిపోతున్నారు. పరోక్ష స్మోకింగ్ వల్ల 8,90,000 మంది మరణించారు. 'పొగాకు' వల్ల కలిగే మరణాలు.. 2030 నాటికి ఎనిమిది మిలియన్లకు పెరగొచ్చని అంచనా. ప్రపంచవ్యాప్తంగా 17 కోట్లకు పైబడిన కేసులు, సుమారు 35 లక్షల మరణాలకు కారణభూతమైన కరోనా– యావత్ మానవాళినీ హడలెత్తించింది. కోవిడ్ వంటి వ్యాధుల ముప్పు తీవ్రత పొగ తాగే అలవాటున్న వారిలో 50 శాతం వరకు అధికంగా ఉంటుంది.. పొగాకు వ్యసనాన్ని వదిలిపెట్టడమే పరిష్కారమని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. ఆ మేరకు మనదేశంతో సహా 29 దేశాల్లో ప్రత్యేక కార్యాచరణనూ ప్రతిపాదించింది. సిగరెట్, చుట్ట, బీడీల రూపేణా ధూమపానం, ఖైనీ, గుట్కా, పాన్ మసాలా తదితరాల వినియోగానిది– భల్లూకం పట్టు. ప్రత్యక్షంగా పొగాకు వాడకంవల్ల, పరోక్షంగా పొగ పీల్చడం వల్ల ఏటా 82 లక్షల మంది దాకా ప్రాణాలు కోల్పోతున్నారని లోగడే లెక్కకట్టిన డబ్ల్యూహెచ్ఓ 'క్విట్ టొబాకో' నినాదం ప్రపంచ దేశాలన్నింటా మార్మోగాలని అభిలాషిస్తోంది. మన ఆరోగ్యం, మన స్వేచ్ఛను తిరిగి పొందేందుకు.. పొగ రహిత జీవితం వైపు మనం వేసే ప్రతి అడుగు.. వ్యసనమనే సంకెళ్లను తెంచుకుని, బయటపడేదిగా వుండాలి. స్వచ్ఛమైన గాలి తీపి రుచి, పొగ భారం లేని ప్రపంచంలోని ప్రకాశవంతమైన రంగులు, ఆరోగ్యవంతమైన శరీరం బలంతో నిండిన భవిష్యత్తు వైపు కదలాలి. కాలే బీడీ, సిగరెట్ ఎక్కడ కనిపించినా ఉపేక్షించవద్దు.

# తెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితుల పోస్టులు భాష పండితులకే ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలోని భాష పండితుల పోస్టులు భాష పండితులకే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు డివిజనల్ బెంచ్ జడ్జిలు జస్టిస్ అభినందన్ కుమార్ షావలి, జస్టిస్ నామవరాపు రాజేశ్వరరావు 15.03.2024 నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేశారు. గత మూడు దశాబ్దాలుగా భాష పండితుల కోర్టు కేసు భాష పండితులకు అనుకూలంగా రావడంతో తెలంగాణా రాష్ట్రం లోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు,భాషోపాధ్యాయ సంఘాలు భాష పండితులకు పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వానికి కోరుతున్నారు.తెలంగాణ రాష్ట్రం లో జూన్ 4 వ తేదీ వరకు ఎన్నికల కోడ్ ఉన్నందున తెలంగాణా విద్యా శాఖ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)కి తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు గతంలో బదిలీలు తీసుకొని రిలీవ్ కాకుండా ఉన్న టీచర్లకు రిలీవ్ చేసే విధంగా అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది.కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) అనుమతి ఇవ్వగానే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని భాష పండితుల పోస్టులు భాష పండితులకే పదోన్నతులు కల్పించాలి. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉన్నత పాఠశాలలలో బోధిస్తూ ప్రాథమిక పాఠశాల వేతనాలు తీసుకుంటున్న భాషా ( తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ ఇతర భారతీయ భాషల ) పండితులు పదోన్నతులు లేక ఇరవై ఐదు, ఇరవై ఆరు సంవత్సరాలు గడిచాయి.పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో భాషా పండితుల పదోన్నతుల సమస్యను సులభంగా పరిష్కరించుకోగలిగారు. తెలంగాణ రాష్ట్రంలో భాష పండితుల పదోన్నతుల ప్రక్రియ పెద్ద సుడిగుండాల సమస్యగా చూస్తున్నారు. సమైక్యాంధ్ర రాష్ట్రంలో భాష పండితులు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 10 వేల 456 పోస్టులను ఉన్నతీకరణ ద్వారా భాష పండితులకు చేయాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిచేత మంజూరు చేయించుకోగలిగారు.ఎస్జీటి ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలలో పనిచేస్తున్న భాష పండితుల ఉన్నతీకరణ లో తమకు అవకాశం ఇవ్వాలని తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ను ఆశ్రయించడం జరిగింది.హైకోర్ట్ లో వాద,ప్రతివాదనల తర్వాత ఎస్జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతులలో ఎస్జీటీ ఉపాధ్యాయులు వచ్చినప్పటికీ అనేక ధర్నాలు, రాస్తారోకోలు, పాదయాత్రలు, ర్యాలీలు, సదస్సులు, సమావేశాలు నిర్వహించి సాధించుకున్న ఉన్నతీకరణ ( అఫ్ గ్రడేషన్ ) పోస్టులను భాషా పండితులు.పి.ఈ.టి లకే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,విద్య సంబంధించిన అధికారులకు భాష పండితుల నాయకులు కోరుతున్నారు. 2017 డిసెంబర్ లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో స్వయంగా తెలంగాణా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రం లోని భాషా పండితులకు వీలైనంత త్వరగా ఉన్నతీకరణ చేస్తామని ప్రారంభ, ముగింపు సమావేశలలో మనదేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రపంచ తెలుగు ప్రతినిధుల ముందు హామీ ఇచ్చారు.భాష పండితుల ఉన్నతీకరణ లో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితులకు ఉన్నతీకరణ చేస్తామని ఏడు సంవత్సరాలు నె గడిచినా భాష పండితులకు ఉన్నతీకరణ జరగలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో గ్రామ గ్రామానికి వెళ్ళి గడప గడపకు తిరిగి ఉద్యమానికి ఊపు తీసుకొని వచ్చారు. సమైక్యాంధ్ర రాష్ట్రంలో భాష పండితుల ఉన్నతీకరణ సమస్యను నాయకుల దృష్టికి తీసుకెళ్తే ప్రత్యేక రాష్ట్రం సిద్ధిస్తే మీ సమస్యలు పరిష్కరించడం చాలా సులభమని అనడంతో రేయింబవళ్ళు కష్టపడి తినడానికి తిండి లేకపోయినా పడుకోవడానికి నిద్ర లేకపోయిన తమ కవితల ద్వారా,పాటల ద్వారా, ఉపన్యాసాల ద్వారా, వంటావార్పు, సకల జనుల సమ్మె, మొదలైన అనేక ఉద్యమాలు, పోరాటాలలో ముందుండి ఉద్యమాలను విజయవంతం చేయడంలో నూటికి నూరు శాతం విజయం సాధించి ప్రత్యేక రాష్ట్రంను సాధించగలిగారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచి దశాబ్ది ఉత్సవాలను నిర్వహించిన భాష పండితులకు పదోన్నతులు రాలేదు. భాషా పండితులుగా ఉద్యోగం లో చేరి భాష పండితులుగా ఉద్యోగ విరమణ చేసే ఏకైక డిపార్ట్మెంట్ విద్యాశాఖ మాత్రమే. సుప్రీంకోర్టు పనికి తగిన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగం లో చేరినప్పటి నుండి ఉద్యోగ విరమణ వరకు కనీసం మూడు పదోన్నతులు కల్పించాలని ఉత్తర్వులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితుల విషయం లో ఏ ఒక్కటి అమలు కావడం లేదు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగుల పక్షపాతి, ఉపాధ్యాయులను గౌరవించే సంస్కృతి, సంప్రదాయాలు కలిగిన వారు తెలుగు భాషన్న తెలంగాణ భాష, యాస, సాహిత్యమన్న మంచిగా పట్టున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో భాష పండితులకు పదోన్నతులు లేక ఇరవై ఐదు, ఇరవై ఆరు సంవత్సరాల నుండి శ్రమదోపిడికి, వెట్టిచాకిరికి గురికావడం ఆందోళన కలిగిస్తుంది. పోరాటాలే శరణ్యం లేకుంటే అరణ్యంతెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితులకు ఉన్నతీకరణ గాని పదోన్నతులు గాని లభించక ఒకే కేటగిరీలో ఉద్యోగ జీవితాలను ముగించాల్సి రావడంతో నిరాశ, నిస్పృహలకు గురౌతున్నారు. దేవుడు కరుణించిన పూజారి వరమివ్వని సామెత తెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితుల విషయం లో అక్షరాల నిజం అనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రంలోని భాషా పండితులకు ఉన్నతీకరణ చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖాధికారులు, తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద, పెద్ద ఉపాధ్యాయ సంఘాల నాయకులు అని చెప్పుకుంటున్న వ్యక్తులు తయారు చేసిన జీ.వో లు లోప భూయిష్టంగా తయారై భాష పండితులకు పదోన్నతుల విషయం లో గందరగోళం నెలకొన్న సమస్యను తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు తీర్పు తో పరిష్కారం లభించింది.కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలంగాణ రాష్ట్ర 10 విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకానికి అనుమతి ఇవ్వడం, జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని జరుపుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం ( ఈసీ) అనుమతి ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలోని మధ్యంతరం గా ఆగిన ఉపాధ్యాయ పదోన్నతులు బదిలీలకు అనుమతి ఖచ్చితంగా వస్తుందని నమ్మకం తో ఉన్నారు.భాష పండితుల పదోన్నతుల అంశంలో కూడా కేంద్రం ఎన్నికల సంఘం ( ఈసీ) అనుమతి లభిస్తుందని కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు.

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
9290826988

# బిజినెస్

## నాలుగో రోజూ నష్టాల్లోనే




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, మదుపర్ల లాభాల స్వీకరణకు దిగడం వంటి కారణాలతో సూచీలు వరుసగా నాలుగో రోజూ నష్టపోయాయి. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీల పతనాన్ని శాసించాయి. సెన్సెక్స్ 660కు పైగా పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 22,700 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 74,826.94 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 74,454.55 – 74,986.22 పాయింట్ల మధ్య చలించిన సూచీ.. చివరికి 667.55 పాయింట్ల నష్టంతో 74,502.90 వద్ద ముగిసింది. నిఫ్టీ 184.20 పాయింట్ల నష్టంతో 22,703.95 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టపోయాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా, ఐటీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 84.94 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,368 వద్ద కొనసాగుతోంది.

### ఐఎండీబీ నటుల జాబితాలో
## దీపికా పదుకొణె దే అగ్రస్థానం




ముంబై ... సినిమాలు, టీవీ మరియు ప్రముఖుల సమాచారం కోసం ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన ఐఎండిబి ప్రపంచవ్యాప్తంగాఐఎండిబికి 250 మిలియన్లకు పైగా నెలవారీ సందర్శకుల పేజీ వీక్షణల ద్వారా గత దశాబ్దంలో అత్యధికంగా వీక్షించబడిన టాప్ 100 భారతీయ తారల జాబితాను ప్రకటించింది. 2007 లో ఓం శాంతి ఓం సినిమాలో షారుఖ్ ఖాన్ సరసన హిందీ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టిన దీపికా పదుకొణె ఐఎండిబిలో గత 10 సంవత్సరాలలో అత్యధిక మంది వీక్షించిన భారతీయ నటిగా నిలిచింది. దాదాపు రెండు దశాబ్దాల సినీ కెరీర్ లో కాక్ టెయిల్, యే జవానీ హై దీవానీ, పద్మావత్ వంటి పలు బ్లాక్ బ్లాస్టర్స్ ను తన ఖాతాలో వేసుకుంది. 2017లో విన్ డీజిల్తో కలిసి నటించిన 'ఎక్స్‌ఎక్స్: రిటర్న్ ఆఫ్ క్సాండర్ కేజ్' చిత్రంతో హాలీవుడ్ అరంగేట్రం చేసింది. "ప్రపంచ ప్రేక్షకుల మనోభావాలను ప్రతిబింబించే ఈ జాబితాలో చోటు దక్కించుకున్నందుకు కృతజ్ఞతలు. ప్రజల అభిరుచి, ఆసక్తి, ప్రాధాన్యతల సరైన నాడిని ప్రతిబింబిస్తూ విశ్వసనీయతకు ఒక దిక్సూచిగా నిలుస్తుంది. ఈ గుర్తింపును అందుకోవడం నిజంగా గర్వంగా ఉంది. ఇది తెరపై మరియు తెర వెలుపల ప్రేక్షకుల నుండి నేను పొందే ప్రేమతో కనెక్ట్ అవ్వడానికి, ప్రతిస్పందించడానికి ఇది నన్ను మరింత ప్రేరేపిస్తుందని" దీపికా పదుకొణె అన్నారు. దీపికా పదుకొణె నటించిన కల్కి 2898 ఏడీ (2024 జూన్ 27న విడుదల), సింగం ఎగైన్ ఈ ఏడాది చివర్లో థియేటర్లలో విడుదల కానున్నాయి."గత కొన్నేళ్లుగా ఎంటర్ టైన్ మెంట్ అభిమానులు తమ అభిమాన తారల గురించి అప్ డేట్ తెలుసుకోవడం కోసం ఐఎండిబి పై ఆధారపడుతున్నారు. మా అధికారిక డేటాతో నడిచే ఈ ఖచ్చితమైన జాబితా, గత దశాబ్దంలో భారతదేశ వినోద రంగంలోని పరిణామల గురించిన అంతర్దృష్టిని అందిస్తుంది" అని ఐఎండిబి ఇండియా హెడ్ యామిని పటోడియా అన్నారు. గత దశాబ్దంలో అత్యధికంగా వీక్షించబడిన భారతీయ నటులు 1. దీపికా పదుకొణె, 2. షారుఖ్ ఖాన్, 3. ఐశ్వర్య రాయ్ బచ్చన్, 4. అలియా భట్, 5. ఇర్ఫాన్ ఖాన్, 6. అమీర్ ఖాన్, 7. సుశాంత్ సింగ్ రాజ్ పుత్, 8. సల్మాన్ ఖాన్, 9. హృతిక్ రోషన్, 10. అక్షయ్ కుమార్, 11. కత్రినా కైఫ్ 12. అమితాబ్ బచ్చన్, 13. సమంత రూత్ ప్రభు, 14. కరీనా కపూర్, 15. త్రిప్తి డిమ్రీ, 16. తమన్నా భాటియా,17. రణబీర్ కపూర్, 18. నయనతార, 19. రణ్వీర్ సింగ్, 20. అజయ్ దేవగన్ ... 100 మంది తారల జాబితాలో హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ చిత్ర పరిశ్రమలకు చెందిన నటులు ఉండటం గమనార్హం. 1960లో బాల నటుడిగా అరంగేట్రం చేసిన కమల్ హాసన్ 54వ స్థానంలో ఉన్నారు. 2017లో అరంగేట్రం చేసిన త్రిప్తి డిమ్రీ 15వ స్థానంలో నిలిచింది.

## టయోటా సస్టైనబుల్ సిటీస్ హోస్ట్ గా వారణాశి



వారణాసి : టయోటా మొబిలిటీ ఫౌండేషన్ యొక్క సస్టైనబుల్ సిటీస్ ఛాలెంజ్‌లో భాగంగా రెండు ప్రపంచ నగరాలు డెట్రాయిట్ మరియు వెనిస్‌లతో పాటు వారణాసిని ఇన్నోవేషన్ ఛాలెంజ్‌ను హోస్ట్ చేయడానికి ఎంపిక చేసినట్లు టయోటా మొబిలిటీ ఫౌండేషన్ ఈరోజు ప్రకటించింది. నగరాలు పర్యావరణ అనుకూల చలనశీలత దిశగా పయనించేలా పయనించేలా చేయడం, ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన పట్టణ వాతావరణాలను పెంపొందించడం, %వి%9 మిలియన్ల గ్లోబల్ ఇనిషియేటివ్ యొక్క లక్ష్యం. వారణాసి మునిసిపల్ కార్పొరేషన్/వారణాసి స్మార్ట్ సిటీ మున్సిపల్ కమిషనర్/చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అక్షత్ వర్మ,మాట్లాడుతూ , "టొయోటా మొబిలిటీ ఫౌండేషన్ యొక్క సస్టైనబుల్ సిటీస్ ఛాలెంజ్‌లో పాల్గొనడం వారణాసికి మహోన్నత అవకాశాన్ని అందిస్తుంది. వినూత్న ఆలోచనలతో సహకరించడం ద్వారా, మేము వారణాసిని ప్రపంచ ప్రధాన పర్యాటక కేంద్రంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అన్నారు టొయోటా మొబిలిటీ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రస్ గణేష్ మాట్లాడుతూ, "టొయోటా మొబిలిటీ ఫౌండేషన్‌గా, మేము మొబిలిటీ యొక్క స్వేచ్ఛ పట్ల అభిరుచి కలిగివున్నాము. వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ మరియు ఛాలెంజ్ వర్క్స్ వంటి ఆలోచనలు గల భాగస్వాములతో, మేము వినూత్న పరిష్కారాలను అన్వేషిస్తాము. మేము ఇప్పుడు వారణాసి సహా ఎంపికైన మూడు నగరాల యొక్క ముఖ్యమైన మొబిలిటీ సమస్యలను పరిష్కరించే వినూత్న ఆలోచనలను వెతుకుతాము. ." అని అన్నారు

## ఇంటర్‌గ్లోబ్ లాజిస్టిక్స్ బ్రాండ్ మొవిన్ కు రెండేళ్లు




యూపీఎస్ మరియు ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ మధ్య జాయింట్ వెంచర్‌గా ప్రారంభమైన లాజిస్టిక్స్ బ్రాండ్ మొవిన్, భారతదేశంలోని వ్యాపారాల కోసం వస్తువుల తరలింపును సులభతరం చేయడాన్ని ప్రారంభించి, రెండేళ్ల వార్షికోత్సవాలను ఆచరించుకుంటోంది. గత రెండేళ్లలో కంపెనీ తన ఎయిర్ ఎక్స్‌ప్రెస్, గ్రౌండ్ సర్వీసెస్‌తో అంతరాయం లేని, వేగవంతమైన లాజిస్టిక్స్ సొల్యూషన్‌లను 49 నగరాల్లో, 3500ం పిన్ కోడ్‌లను కవర్ చేస్తూ 1500ం వినియోగదారులకు విశ్వసనీయ భాగస్వామిగా సుస్థిరమైన స్థానాన్ని దక్కించుకుంది. . చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్‌కతా, పుణె, ముంబయి, బెంగళూరు మరియు ఢిల్లీ ఎన్‌సీఆర్ తదితర ప్రధాన వాణిజ్య కేంద్రాలతో సహా 16 వ్యూహాత్మక ఎయిర్ మరియు గ్రౌండ్ హబ్‌లతో, మొవిన్ స్థిరమైన, ఊహాజనిత మరియు ప్రతిస్పందించే కార్యకలాపాల ద్వారా మద్దతునిచ్చే వస్తువుల నిరంతరాయ తరలింపును నిర్ధారిస్తుంది. కంపెనీ 2 లక్షల చ.అ.ల కన్నా ఎక్కువ మొత్తం సౌకర్యాన్ని కలిగి ఉండగా, వస్తువులను సమర్థవంతంగా నిర్వహించేందుకు, పంపిణీ చేయడం సాధ్యమవుతుంది. ఇందులో పుణె, కోల్‌కతాలలో ఉన్న సినర్జిస్టిక్ యూపీఎస్ మరియు మొవిన్‌కు ఉమ్మడి సౌకర్యాలు ఉన్నాయి. కంపెనీ ఇప్పుడు భారతదేశంలోని తన కార్యాలయాలు, హబ్‌లలో దాదాపు 500 మంది సిబ్బందిని కలిగి ఉంది.
మొవిన్ ఎక్స్‌ప్రెస్ డైరెక్టర్ జేబీ సింగ్ మాట్లాడుతూ, "గత రెండేళ్లలో మొవిన్ సాధించిన విజయాల పట్ల మేము చాలా గర్వపడుతున్నాము" అని అన్నారు. "మా విలువైన వినియోగదారులు తమ నిరంతర మద్దతు, భాగస్వామ్యానికి మేము వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మేము ముందుకు కొనసాగుతున్నప్పుడు, భారతదేశంలో అత్యంత ఆకాంక్షాత్మకమైన ఎక్స్‌ప్రెస్ లాజిస్టిక్స్ బ్రాండ్‌ను రూపొందించే లక్ష్యాన్ని మేము కలిగి ఉన్నాము. మా వినియోగదారులకు సామర్థ్యాలను పెంపొందిస్తూ, సాధికారతను మరియు మమేకం అయ్యేలా చేయడంలో మేము పెట్టుబడి పెట్టడాన్ని కొనసాగిస్తాము. భాగస్వాములకు అత్యుత్తమ లాజిస్టిక్స్ సేవలను అందించడం ద్వారా మేము చేపట్టే ప్రతిదానిలో శ్రేష్ఠతను సాధించేందుకు మేము సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటున్నాము. మేము అన్ని పరిమాణాల వ్యాపారాలను బలోపేతం చేయడం, కొత్త శిఖరాలను చేరుకోవడంలో మరియు దేశ ఆర్థిక వృద్ధికి దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాము" అని వివరించారు.

## రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ నుంచి పర్సనల్ యాక్సిడెంట్ 360షీల్డ్

ముంబై ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ ఇప్పుడు తన తాజా ఉత్పత్తి, వ్యక్తులు మరియు కుటుంబాలకు అసమానమైన రక్షణను అందించుటకు రూపొందించబడిన ఒక వ్యక్తిగత యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, రిలయన్స్ పర్సనల్ యాక్సిడెంట్ 360షీల్డ్ ను ప్రకటించుటకు గర్విస్తోంది. ఈ ప్రత్యేక రక్షణ కవర్ మిమ్మల్ని మరియు మీ ప్రియమైన వారిని కేవలం వ్యక్తిగత ప్రమాదాల ప్రభావము నుండే కాకుండా, ఒక ప్రమాదము యొక్క అనంతర షాక్ గా ఉత్పన్నము అయ్యే ప్రభావము నుండి కూడా రక్షిస్తుంది.ఈ పాలసీ భారతదేశము & ప్రపంచవ్యాప్తంగా, ప్రభావము యొక్క అన్ని గణనీయంగా అంశాలలో 360–డిగ్రీల రక్షణను అందించుట లక్ష్యంగా రూపొందించబడింది. ఈ ప్రత్యేక పాలసీ సంప్రదాయిక ప్రమాదవశాత్తు కలిగే వైకల్యము లేదా డెత్ కవరేజ్, అనంతర ప్రమాణాలు మరియు సంబంధిత ఖర్చులను ప్రస్తావించడం కంటే ఎక్కువగా అందిస్తుంది. ప్రమాదాలు అనేవి క్షణాలలో జీవితాలను తలక్రిందులు చేయగలవు, అవి కేవలం శారీరిక హాని చేయడమే కాకుండా గణనీయమైన ఆర్థిక ఒత్తిడి కూడా కలిగిస్తాయి. హాస్పిటలైజేషన్ ఖర్చుల నుండి అవుట్–పేషెంట్ ఖర్చుల వరకు, ఇల్లు, వాహనము & విద్యా ఋణము వంటి వ్యక్తిగత & ఆర్థిక బాధ్యతల నుండి న్యాయ సహాయము కొరకు ఏర్పాటు చేసుకోవడం వరకు & మరెన్నో కవర్ చేయడము వరకు ఈ పాలసీ ఇన్సూర్డ్ & వారి కుటుంబానికి అవసర సమయములో సంపూర్ణ సహకారాన్ని అందిస్తుంది. వివిధ ప్రమాద–సంబంధిత ఆకస్మిత పరిస్థితులకు ఆల్–ఇన్–వన్ కవరేజ్ ఉండేలాగా ఈ సమగ్రమైన పాలసీ నిర్ధారిస్తుంది. అదనంగా, ఇందులో విస్తృతమైన రక్షణను అందించుటకు ప్రయోజనాలను మరియు నష్టపరిహార లక్షణాలను కలిసి ఉంటాయి.

ఈ ఉత్పత్తి ప్రారంభం గురించి మాట్లాడుతూ, రాకేష్ జైన్, సీఈఓ, రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్, ఇలా పేర్కొంటూ తన అభిప్రాయాలను వ్యక్తపరచారు,"తోటి భారత పౌరులు మరియు వారి కుటుంబాలు అనుకోని సంఘటనల నుండి రక్షించబడ్డారని నిర్ధారించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఆవశ్యక కవరేజెస్ మాత్రమే కాకుండా, అత్యవసర సమయాలలో సమగ్ర సహకారము కూడా అందించడము కొరకు రిలయన్స్ పర్సనల్ యాక్సిడెంట్ 360షీల్డ్ రూపొందించబడింది. ధృఢమైన ఋణము మరియు ఈఎంఐ రక్షణతో ఈ ప్లాన్ ఆర్థిక భారము నుండి ఉపశమనం కలిగిస్తుంది, తద్వారా ప్రభావిత కుటుంబాలు ఆర్థిక ఒత్తిడికి లోనవ్వకుండా తమ సంక్షేమము పై దృష్టి కేంద్రీకరించుటకు అనుమతిస్తుంది. అదనంగా, ఈ పాలసీ ప్రపంచ వ్యాప్త ప్రయాణ సంరక్షణను అందిస్తుంది మరియు వ్యక్తిగత ప్రమాదాలకు ప్రపంచవ్యాప్త కవరేజ్ ను నిర్ధారిస్తుంది. ట్రామా కౌన్సెలింగ్, పునర్నిర్మాణాత్మక శస్త్రచికిత్స మరియు ప్రత్యేక పరిస్థితుల కొరకు పెరిగిన కవరేజ్?ల వంటి వాటిని ఏకీకృతం చేయడం ద్వారా, మేము 360–డిగ్రీల షీల్డ్

## స్పార్క్స్ స్టైలిష్ 2024 కలెక్షన్




నేటి యువత ఎప్పటికప్పు తమ అభిరుచుల్ని మార్చుకుంటుంది. అందుకు తగ్గట్లుగానే మార్కెట్ లోకి రోజుకో బ్రాండ్ వస్తోంది. అయితే ఎన్ని వచ్చినా... నేటి భారతీయ యువతలో అత్యంత విశ్వసనీయమైన బ్రాండ్ గా పేరు తెచ్చుకుంది స్పార్క్స్. కాలానుకునుగుణంగా ఎప్పటికప్పుడు సరికొత్త మోడల్స్ ని సిద్ధం చేసే స్పార్క్స్ ఇప్పుడు తాజాగా.. ఈ వేసవి కోసం చాలా కంఫర్ట్ మరియు స్టైల్ తో కూడిన స్ప్రింగ్ సమ్మర్ కలెక్షన్ 2024ని సిద్ధంగా ఉంచింది. ఈ సరికొత్త ఉత్పత్తులు స్టైలిష్ డిజైన్ ను అందిస్తాయి. అదే సమయంలో ఫ్యాషన్ గా ఉంటాయి.

ఈ సందర్భంగా రిలాక్సో ఫుట్వేర్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ దువా మాట్లాడుతూ... "స్టైలిష్ తో సౌకర్యవంతమైన చెప్పుల డిమాండ్ ను తీర్చడానికి రూపొందించిన మా కొత్త స్ప్రింగ్ సమ్మర్ కలెక్షన్ ను ఆవిష్కరించడం మాకు చాలా ఆనందంగా ఉంది. అందరికి అనుకూలంగా ఉండే ఈ చెప్పులు తేలికైన, తేమను తగ్గించే పదార్థాలతో తయారు చేయబడ్డాయ. ఇందులో ఉండే వివిధ రకాల డిజైన్ లు సాధారణ విహారయాత్రలు మరియు రోజువారీ కార్యకలాపాలకు అనువైనవి. మేము అసాధారణమైన కస్టమర్ అనుభవాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాము. ఈ సీజన్లో చక్కదనం మరియు ఆచరణాత్మకత రెండింటినీ కోరుకునే వారికి ఈ కొత్త సేకరణ అత్యుత్తమ ఎంపికగా మారుతుందని మేము నమ్ముతున్నాము." అని అన్నారు ఆయన.

## ఫైజర్-యశోద హాస్పిటల్స్ అడల్ట్ వ్యాక్సినేషన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్



హైదరాబాద్ : హైదరాబాదులోని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీలో అడల్ట్ వ్యాక్సినేషన్ కోసం ప్రత్యేక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఈ)ని ప్రారంభించేందుకు ఫైజర్ ఇండియా మరియు యశోద హాస్పిటల్స్ భాగస్వామ్యం చేసుకున్నాయి. రోగుల సంరక్షణను మెరుగుపరచాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ సిఓఈ ను సమాజం అంతటా వయోజన టీకా యొక్క సంపూర్ణ కవరేజీని నిర్ధారించడానికి తీర్చిదిద్దారు. ఇది న్యుమోకోకల్ వ్యాధి, ఇన్ఫ్లుఎంజా, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ హెపటైటిస్ ఏ మరియు బి వంటి అనేక రకాల వ్యాక్సిన్ ల ద్వారా నివారించగల వ్యాధులకు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని ఇది అందిస్తుంది. భారతదేశంలో, వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధుల కారణంగా దాదాపు 95% మరణాలు పెద్దవారిలో సంభవిస్తున్నాయి. వయోజన టీకా అనేది ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి సమర్థవంతమైన, సైన్స్–ఆధారిత పరిష్కారం అయినప్పటికీ, దేశంలో దాని స్వీకరణ తక్కువగా ఉంది. దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి , మధుమేహం, దీర్ఘ కాలిక గుండె వ్యాధులు , దీర్ఘకాలిక మూత్ర పిండాల వ్యాధులు మరియు ఇతర ఇమ్యునో కాంప్రమైజింగ్ పరిస్థితులు వంటి కొమొర్బిడిటీలు ఉన్నవారికి, ముఖ్యంగా ప్రమాదంలో ఉన్న వ్యక్తులకు, నిరూపిత –ఆధారిత ప్రయోజనాలు మరియు సకాలంలో పెద్దలకు వ్యాక్సినేషన్ అవసరం గురించి ముఖ్యమైన సమాచారాన్ని ఆరోగ్య సంరక్షణ అభ్యాసకులకు అందించడంలో సిఓఈ కీలక పాత్ర పోషిస్తుంది. ఇతర ప్రమాద కారకాలలో ధూమపానం, కాలుష్యం ఉంటాయి . 50 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ఉన్నారు. ఇది సమగ్ర శిక్షణా మాడ్యూల్స్ మరియు సామర్థ్య నిర్మాణ ప్రయత్నాలను కలిగి ఉంటుంది, వయోజన టీకా మార్గదర్శకాలు మరియు ప్రోటోకాల్ సిఫార్సులకు చేయటం చేస్తుంది. యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటి మాట్లాడుతూ, "యశోద హాస్పిటల్స్ వద్ద , మేము వ్యాధి నివారణ మరియు టీకాలు వేయడంలో ముందంజలో ఉండటానికి ప్రయత్నిస్తున్నాము. టీకాలు వేయించుకోవటం కీలకం. అది బాల్యంలో మాత్రమే కాదు, ఒక వ్యక్తి జీవితాంతం తప్పనిసరి. మరీ ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు మరియు వృద్ధులతో సహా రోగ నిరోధక శక్తి తక్కువగా వున్న వ్యక్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. మా కొత్త సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు ఏర్పాటు చేయడం, రోగులకు నాణ్యమైన సంరక్షణను అందించాలనే మా నిబద్ధతను ప్రదర్శించడంలో ఒక ముఖ్యమైన దశగా ఉపయోగపడుతుంది. ఫైజర్తో ఈ భాగస్వామ్య కార్యక్రమం ద్వారా, సమాజానికి సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తూనే, టీకాతో నివారించగల వ్యాధులను నివారించడానికి అడల్ట్ వ్యాక్సినేషన్ స్వీకరణను ప్రోత్సహించటం పై మేము దృష్టి సారించాము..." అని అన్నారు.

## ఎంజీ ఇండియా-హెచ్‌పీసీఎల్ భాగస్వామ్యం



స్థిరమైన సంచారం దిశగా తీసుకున్న చర్యలో భాగంగా, భారతదేశపు ఈవీ ఛార్జింగ్ మౌలికసదుపాయాన్ని మెరుగుపరిచి మరియు సుసంపన్నం చేయడానికి తమ వ్యూహాత్మకమైన భాగస్వామాన్ని ఎంజీ మోటార్ ఇండియా మరియు హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్. (హెచ్ పీసీఎల్) లు ప్రకటించాయి. ఈ చర్యలో భాగంగా, ఎంజీ మరియు హెచ్ పీసీఎల్ లు కలిసి 50కిలో వాట్స్ డిసి ఫాస్ట్ ఛార్జర్స్ ను కీలకమైన ప్రదేశాల్లో అనగా భారతదేశంలో నగరాలు, జాతీయ రహదారులపై ఏర్పాటు చేస్తాయి. తమ దూర ప్రయాణాలు మరియు ఇంటర్ సిటీ ప్రయాణం చేసే సమయంలో ఈవీ ఛార్జర్స్ లభ్యతను పెంచడం ద్వారా ఈవీ యూజర్స్ కు సౌకర్యాన్ని కేటాయించడంపై ఈ సహకారం దృష్టి కేంద్రీకరించింది.ఎంజీ మోటార్ ఇండియా ఛీఫ్ గ్రోత్ ఆఫీసర్, గౌరవ్ గుప్తా మాట్లాడుతూ, "ఎలక్ట్రిక్ సంచారానికి విజయవంతంగా పరివర్తన చెందడానికి కీలకం ధృఢమైన ఈవీ పర్యావరణ వ్యవస్థ ఉండాలి. ఈవీ రంగంలో ముందస్తు చర్యగా ఎంజీ శక్తివంతమైన ఈవీ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంలో ముందుంది. బ్యాటరీ రీసైక్లింగ్ %ఠ% ఎలక్ట్రిక్ వాహనాల యొక్క పూర్తి సుస్థిరత కోసం బ్యాటరీ రెండవ జీవిత కాల పరిష్కారాలకు అదనంగా మా పర్యావరణ వ్యవస్థ భాగస్వాములతో పాటు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్స్ యొక్క విస్తృతమైన నెట్ వర్క్ ను తయారు చేయడానికి మేము పని చేస్తున్నాం. కస్టమర్ ఆత్మవిశ్వాసాన్ని ఈవీలలో మెరుగుపరచడానికి మరియు శక్తివంతం చేయడానికి భారతదేశంలో ఈవీ ఛార్జింగ్ మౌలికసదుపాయాన్ని విస్తరించడానికి హెచ్ పీసీఎల్ తో మా భాగస్వామం మరొక చర్య. దేశంలో ఇప్పటికే ఉన్న మరియు కాబోయే ఈవీ యూజర్స్ మా ఛార్జింగ్ పరిష్కారాలను సౌకర్యవంతంగా పొందగలరని భారతదేశంలో హెచ్ పీసీఎల్ విస్తృతమైన నెట్ వర్క్ మరియు గణనీయమైన ఉనికి నిర్ధారిస్తుందన్నారు.
రాజ్ దీప్ ఘోష్, ఛీఫ్ జనరల్ మేనేజర్, హైవే రీటైలింగ్, హెచ్ పీసీఎల్ మాట్లాడుతూ, "హెచ్ పీసీఎల్ కు దేశవ్యాప్తంగా 22000ం ఫ్యూయల్ స్టేషన్స్ నెట్ వర్క్ ఉంది మరియు కస్టమర్స్ కు పర్యావరణానుకూలమైన ఇంధనం కేటాయించడం ద్వారా సుస్థిరమైన భవిష్యత్తుకు కట్టుబడింది. ఇంకా, డిసెంబర్ 2024 నాటికి 5000 ఎలక్ట్రిక్ వెహికిల్ ఛార్జింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేసే లక్ష్యం కలిగి ఉంది. ఎంజీ మోటార్ ఇండియాతో ఈ భాగస్వామం ద్వారా, హెచ్ పీసీఎల్ భారతదేశవ్యాప్తంగా ఏర్పాటు చేయబడిన తమ ఛార్జర్స్ వినియోగాన్ని పెంచడానికి ఎంజీ యొక్క వాహనాలను సమన్వయం చేస్తుంది. కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు వివిధ ప్రాంతాలలో ఈవీ ఛార్జింగ్ లో వ్యూహాత్మకమైన విస్తరణను విస్తరించడానికి హెచ్ పీసీఎల్ ఛార్జర్ వాడకాన్ని విశ్లేషిస్తుంది . ఈ సమన్వయం రాబోయే రోజుల్లో ఈవీల వృద్ధిలో సహాయపడుతుందన్నారు.

## సాంప్రదాయ వంట పాత్రల కోసం గోల్డ్ డ్రాప్ గైడ్



విభిన్న రుచులు, సువాసనల సమ్మేళనం , తెలంగాణ వంటకాలు. విభిన్నమైన పదార్థాలకు మించి సాంప్రదాయ పాత్రల యొక్క రహస్య ప్రపంచమూ ఇక్కడ ఉంది, ఈ మహోన్నత మైన రుచుల రూప కల్పనలో ప్రతి ఒక్కటి కీలక పాత్ర పోషిస్తాయి. గోల్డ్ డ్రాప్ గైడ్తో తెలంగాణ యొక్క మహోన్నత వారసత్వాన్ని పరిశోధిద్దాం.
1. రాతి చిప్ప: ఈ రాతి పాత్రను కల్ చట్టి అని కూడా పిలుస్తారు, తెలంగాణ వంటశాలలలో అసలైన మల్టీ టాస్కర్ ఇది. సన్నటి మంటపై వండితే రుచి బాగుంటుందనుకునే వంటకాలు అయిన పప్పులు మరియు సాంబార్లకు అనువైనదిగా చేస్తుంది, మహోన్నత రుచులు అభివృద్ధి చెందడానికి వీలు కల్పిస్తుంది. చేతితో చెక్కిన ఈ పాత్రలను ఆహారాన్ని నిల్వ చేయడానికి కూడా ఉపయోగిస్తారు.
2.ఉరులి: ఒక గుండ్రని వంట పాత్ర ఇది. కేరళలోని నైపుణ్యం కలిగిన కళాకారులచే ఫుడ్–గ్రేడ్ ఇత్తడితో రూపొందించబడిన ఈ పాత్ర కడాయి యొక్క కార్యాచరణతో హండి యొక్క అందాన్ని మిళితం చేస్తుంది. వివిధ రకాల వంటకాలకు అనువైనది ఈ ఉరులి. ఆవాలు, జీలకర్ర, ఉల్లిపాయలు మరియు టమోటాలతో వండిన రుచికరమైన బెండకాయ వేపుడు (వేయించిన ఓక్రా)తో సహా తెలంగాణ లో పలు వంటకాలకు ప్రామాణికతను జోడిస్తుంది.
3. మురుక్కు అచ్చు: ఇది కరకరలాడే మురుక్కు లేదా జంతికలు కోసం తప్పనిసరిగా ఉండవలసిన సాధారణ సాధనం. చిన్న జాలిస్లో దీని రహస్యం దాగి ఉంది.
4.అట్టుకల్: భారతదేశం అంతటా సిల్ బత్తా మరియు కల్ బత్తా వంటి విభిన్న పేర్లతో పిలువబడే ఈ గ్రౌండింగ్ రాయి మొత్తం మసాలాలు, ధాన్యాలు మరియు పప్పులను సువాసనగల పేస్ట్ మరియు పొడర్లుగా మారుస్తుంది. అట్టుకల్లో చట్నీలను గ్రైండింగ్ చేయడం వల్ల అది ఒక మోటైన శోభను ఇస్తుంది మరియు ఇంటి వంటల యొక్క మధురమైన జ్ఞాపకాలను సృష్టిస్తుంది.
5. మత్తి పత్ర: సహజమైన మట్టితో రూపొందించిన ఈ సంప్రదాయ కుండ, కోడి కూర (ఆంధ్రా స్టైల్ చికెన్ కర్రీ) చేయడానికి సరైనది. మట్టి యొక్క ప్రత్యేక లక్షణాలు తేమను నిలుపుకోవడంలో సహాయపడతాయి. ఈ కుండలు అవసరమైన పోషకాలను కూడా కలిగి ఉంటాయి.
6. ది మ్యాజిక్ ఆఫ్ కాస్ట్ ఐరన్: కాస్ట్ ఐరన్ తో చేసిన వంటసామాను తో కూడా తెలంగాణ వంటకాలు వండుతారు. ఈ దృఢమైన కుండలు మరియు పాన్స్ సన్నగా దోసెలు , మీ నోటిలో కరిగిపోయే హల్వా మరియు గుంట పొంగడాలు వంటి వాటికి అనుకూలం. గోల్డ్ డ్రాప్ సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ మితేష్ లోహియా మాట్లాడుతూ, " మట్టి కుండల నుండి వాటి మట్టి సువాసనలతో రుచులను నింపే ఇనుప పాత్రల వరకు సాంప్రదాయ తెలంగాణ వంట పాత్రలు ప్రతి వంటకానికి ప్రామాణికతను జోడిస్తాయి " అని అన్నారు

### గ్లెన్ మార్క్ ఫార్మా రక్తపోటు
## అవగాహన మాసం ముగింపు

ముంబై : పరిశోధన ఆధారిత గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ అయిన గ్లెన్ మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (గ్లెన్ మార్క్) మే నెలను రక్తపోటు అవగాహన మాసంగా గుర్తించింది. గ్లెన్ మార్క్ దేశవ్యాప్తంగా 250కి పైగా నగరాలు, పట్టణాల నుంచి 1000 మందికి పైగా వైద్య నిపుణులతో (హెల్త్ కేర్ ప్రొఫెషనల్–హెచ్‌సీపీ) భాగస్వామ్యం కుదుర్చుకుంది. రక్తపోటు గురించి సామూహిక అవగాహన కల్పించడానికి 400కు పైగా ప్రజా అవగాహన ర్యాలీలు, పరీక్ష శిబిరాలను నిర్వహించింది. ఈ కార్యక్రమం గురించి గ్లెన్ మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్, హెడ్ ఆఫ్ ఇండియా ఫార్ములేషన్స్ శ్రీ అలోక్ మాలిక్ మాట్లాడుతూ, "భారతదేశంలో అధిక రక్తపోటుపై పోరాటంలో అవగాహన కల్పించడానికి, అర్థవంతమైన ప్రభావాన్ని చూపడానికి గ్లెన్ మార్క్ సంస్థలో మేమంతా గట్టిగా కట్టుబడి ఉన్నాము. వ్యాప్తి పెరుగుతున్నందున, 18 ఏళ్లు పైబడిన యువకులతో సహా భారతీయ జనాభాలో ఈ సైలెంట్ కిల్లర్ గురించి అవగాహన పెంచడానికి మేము ప్రాధాన్యం ఇవ్వడం చాలా ముఖ్యం. అధిక రక్తపోటు భవిష్యత్తులో కార్డియో–వాస్కులర్ ప్రమాదాలను కలిగిస్తుంది కాబట్టి, మా కార్యక్రమాల ద్వారా రక్తపోటును ముందుగానే గుర్తించుకుని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అవగాహన పెంచడాన్ని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ సమస్యతో ప్రభావితమైన లక్షలాది మంది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మేము గణనీయమైన ప్రభావం చూపించగలం" అని తెలిపారు.

### సన్ ఫీస్ట్ హర్ టిఫిన్ కి స్వీట్ ఎండింగ్"
## షారుక్ ఖాన్ క్యాంపెయిన్




హైదరాబాద్: సన్ ఫీస్ట్ బ్రాండ్ తన "హర్ టిఫిన్ కి స్వీట్ ఎండింగ్" పేరుతో షారుక్ ఖాన్ నటించిన తాజా క్యాంపెయిన్ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భోజనం తర్వాత స్వీట్స్/డెసర్టను తరచుగా తీసుకుంటున్నట్టు గుర్తించిన నేపథ్యంలో సన్ ఫిస్ట్ ద్వారా ఈ నూతన టీవీసి తీసుకువచ్చామని ఐటీసీ బిస్కెట్స్ %ఠ%కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హ్యారిస్ షేర్ చెప్పారు. టీవీ సీ లో సినిమా పేజీల నుంచి ఫ్యాన్ పేజీలతో పాటుఫరా ఖాన్ కుందర్, తారుక్ రైనా వంటి సెలబ్రిటీలు, స్టార్ షెఫ్సంజ్యోత్ కీర్, ప్రముఖ కొరియోగ్రాఫర్ షెహజాన్ ఖాన్, అలాగే ఇన్ఫ్లుయెన్సర్ ఆర్యన్ కటారియాసైతం "షారుక్ ఖాన్ టిఫిన్లో ఏముంది" అనే విషయాన్ని తెలుసుకోవాలన్న తమ తీవ్ర ఆకాంక్షను సోషల్ మీడియాలో వ్యక్తం చేశారన్నారు. ఇంకా షేర్ చేశారు కూడా అన్నారు. సలాడ్ల నుంచి బిర్యానీ వరకు ఇలా చాలా ఊహాగానాలు ఇంటర్నెట్లో చక్కర్లు కొట్టాయని, చివరికి చాలా మంది భారతీయుల్లాగానే తాను కూడా టిఫిన్లో తియ్యదనం అంటే ఇష్టపడతానని ఎస్ఆర్కే ఎట్టకేలకు వెల్లడించారన్నారు. అలాగే తన టిఫిన్లో తనకు ఎంతో ఇష్టమైన సన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీ కుకీ లను వెంట తీసుకెళ్తానని కూడా చెప్పేశారన్నారు. కరిగిన మోల్టెన్ చాకోక్రీమ్తో నిండి ఉన్న సన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీ కుకీ లను అనేది భోజనం తర్వాత తినేందుకు సరైన డెసర్ట్ అన్నారు.భోజనం చేసిన తర్వాత నోరు తీపి చేసుకోవడాన్ని అందరూ ఇష్టపడతారన్న విషయాన్ని గుర్తిస్తూ, టిఫిన్ అనుభూతిని పెంచే వినూత్న అవకాశాన్నిసన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీ దక్కించుకుందని .బెంగళూరుకు చెందిన ఎఫ్బీబీ ఉల్కా ప్రెసిడెంట్ %ఠ%ఆఫీస్ హెడ్ ఎం. దామోదరన్ తెలిపారు.

## స్టోరీ జైసల్మేర్‌తో రాజస్థాన్‌కు విస్తరించిన ఐటిసి



న్యూఢిల్లీ : ఐటిసి హోటల్స్ ఇటీవల రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో స్టోరీ అనే బ్రాండ్ కింద ఉన్న ఆస్తి కోసం జైపూర్‌కు చెందిన దంగయాచ్ గ్రూప్‌తో మేనేజ్‌మెంట్ ఒప్పందంపై సంతకం చేసింది. ఐటిసి హోటల్స్‌చే స్టోరీ, జైసల్మేర్ జోధ్‌పూర్–జైసల్మేర్ రోడ్‌లో నగరానికి తూర్పున ఉన్న 119–కీ రిసార్ట్‌గా సెట్ చేయబడింది. రిసార్ట్‌లో రెస్టారెంట్, బార్, సుమారు 7000 చదరపు అడుగుల విస్తీర్ణం మరియు సమావేశ స్థలం ఉంటుంది. ఐటిసి హోటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్, అనిల్ చద్దా మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్ట్ మా ప్రతిష్టాత్మకమైన బ్రాండ్ స్టోరీతో అధిక దృశ్యమానత మరియు ప్రసిద్ధ లీజర్ మార్కెట్‌లోకి త్వరితగతిన ప్రవేశించడానికి అనుమతించే అద్భుతమైన లీప్. మేము ఇప్పటికే రాజస్థాన్‌లోని మా వివిధ బ్రాండ్‌లలో 800 కీలతో ఉన్నాము. వీటిలో జైపూర్, జోధ్‌పూర్, ఖీమ్‌సర్, జైసల్మేర్ మరియు ఉదయపూర్‌లోని హోటళ్లు రాజస్థాన్ ఎడారి సర్క్యూట్‌లో మరో ప్రత్యేకమైన గమ్యస్థాన అనుభవాన్ని అందించగలవు. దంగయాచ్ గ్రూప్ చైర్మన్ %ఠ% వ్యవస్థాపకుడు హరిమోహన్ దంగయాచ్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అతుల్ దంగయాచ్ సంతకం కార్యక్రమంలో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "జైసల్మేర్‌లో మా తాజా రిసార్ట్ ప్రాజెక్ట్ కోసం స్టోరీపై సంతకం చేయడం మాకు ఆనందంగా ఉంది. బలమైన విశ్రాంతి మార్కెట్‌లో రిసార్ట్ స్థానం బాగానే ఉంది. ఐటిసి హోటల్స్ యొక్క కార్యాచరణ బలంతో అనుబంధంగా ఉన్న బ్రాండ్ స్టోరీ ప్రత్యేక స్థానంతో మేము భవిష్యత్తులో వృద్ధిని ఆశిస్తున్నామన్నారు.

## అమెజాన్ ఇండియా మెషిన్ లెర్నింగ్ సమ్మర్ స్కూల్ ప్రారంభం

అమెజాన్ ఇండియా నేడు మెషిన్ లెర్నింగ్ సమ్మర్ స్కూల్ నాల్గవ ఎడిషన్ కోసం రిజిస్ట్రేషన్ తేదీలను ప్రకటించింది. ఇది అమెజాన్‌లోని శాస్త్రవేత్తల నుంచి కీలకమైన మెషిన్ లెర్నింగ్ నైపుణ్యాలను, సాంకేతికతలను అందుకునే అవకాశాన్ని విద్యార్థులకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మెషిన్ లెర్నింగ్‌లో కెరీర్ కోసం వారిని పరిశ్రమకు కావలసిన విధంగా సిద్ధం చేస్తుంది. విద్యర్థులు 31 మే నుంచి జూన్ 21, 2024 వరకు తమ పేర్లను నమోదు చేయించుకోవలసి ఉంటుంది. ఉచిత విద్యా కోర్సు జూలైలో 4 వారాంతాల్లో నిర్వహించనున్నారు. ఇది ఎనిమిది మాడ్యూళ్లను కవర్ చేస్తుండగా, విద్యార్థులకు కీలకమైన మెషిన్ లెర్నింగ్ అంశాలపై నైపుణ్యాలను పొందే అవకాశాన్ని అందిస్తుంది. వీటిలో సూపర్‌వైజ్డ్ లెర్నింగ్, డీప్ న్యూరల్ నెట్‌వర్క్‌లు, డైమెన్షనాలిటీ రిడక్షన్, పర్యవేక్షణ లేని అభ్యాసం, సీక్వెన్షియల్ మోడళ్లు , రీన్‌ఫోర్స్‌మెంట్ లెర్నింగ్, జెనరేటివ్ ఏఐ, ఎల్ఎల్ఎంలు , సైద్ధాంతిక భావనలు మరియు ఆచరణాత్మక అనువర్తనాల్లో బలమైన పునాదిని పెంపొందించడంపై దృష్టి సారించే క్యాజువల్ ఇన్‌ఫెరెన్స్ ఉన్నాయి.భారతదేశంలోని ఏదైనా గుర్తింపు పొందిన సంస్థ నుంచి బ్యాచిలర్, మాస్టర్స్ లేదా పిహెచ్‌డి డిగ్రీలలో నమోదు చేసుకున్న ఇంజనీరింగ్ విద్యార్థులందరికీ మరియు 2025 లేదా 2026లో గ్రాడ్యుయేట్ అయ్యే వారికి మెషిన్ లెర్నింగ్ సమ్మర్ స్కూల్‌లో చేరేందుకు అవకాశం ఉంటుంది. అర్హత ఉన్న విద్యార్థులకు మూల్యాంకనాన్ని అనంతరం, టాప్ 3000 మంది విద్యార్థులు తదుపరి మిషన్ లెర్నింగ్ సమ్మర్ స్కూల్‌లో చేరేందుకు అవకాశాన్ని కల్పిస్తారు.
అమెజాన్‌లోని ఇంటర్నేషనల్ మెషిన్ లెర్నింగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్ రస్తోగి మాట్లాడుతూ, "మెషిన్ లెర్నింగ్ కి డిమాండ్ పెరిగేందుకు వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో మెషిన్ లెర్నింగ్ కీలకంగా మారింది. అయినప్పటికీ, డిమాండ్ ఎక్కువగా ఉండడంతో మెషిన్ లెర్నింగ్ వర్క్‌ఫోర్స్ సరిపోవడం లేదు. అమెజాన్ మెషిన్ లెర్నింగ్ సమ్మర్ స్కూల్‌తో, మెషిన్ లెర్నింగ్ నైపుణ్యం మరియు అనువర్తిత సైన్స్ నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించి, విద్యార్థులను సైన్స్ కెరీర్‌లకు పరిశ్రమ–సిద్ధంగా చేయడం ద్వారా ఈ అంతరాన్ని భర్తీ చేయడమే మా లక్ష్యం. మెషిన్ లెర్నింగ్ అంశాల విస్తృత శ్రేణిలో అగ్రశ్రేణి శిక్షణను అందించడమే కాకుండా, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు ప్రతిభను ప్రయోగాత్మకంగా అందించడంలో అర్హులను సిద్ధం చేయడంలో కీలకమైన అప్లికేషన్–ఆధారిత విధానానికి కూడా మేము ప్రాధాన్యత ఇస్తున్నాము" అని వివరించారు.

సూర్య
విజయవాడ
గురువారం
30 మే 2024
6

## రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సీజన్లో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని జూన్ లోపే రైతులకు పాత రుణాలు రద్దుచేసి కొత్త రుణాలను ఇవ్వాలని అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మధు పిలుపునిచ్చారు.ములకలపల్లి మండలంలో సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కుంజ కృష్ణ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే పరిస్థితులు ఈ రాష్ట్ర ప్రభుత్వం లేదని వారన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు పథకాలతో పాటు రైతాంగ సమస్యలను రుణమాఫీలను ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ప్రగల్భాల్ పలికి ఈరోజు వరకు సమస్యలను పరిష్కరించలేదని పైగా రైతుల వ్యవసాయ సీజన్ మొదలైనప్పటికీ ఇప్పటివరకు రైతుల రుణాలను మాఫీ చేయలేదని అన్ని రకాల ధాన్యాలకు బోనసిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు దొడ్డు ధాన్యానికే ఇస్తామని చెప్పడంలో వీరి పరిపాలన విధానం అర్థమవుతుందని వారు అన్నారు. రైతులకు విత్తనాలను సబ్సిడీల ద్వారా ప్రభుత్వమే సరఫరా చేయాలని పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే విధిగా కొనుగోలు చేయాలని అర్హులైన రైతులందరికీ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని నకిలీ విత్తనాలు అమ్ముతున్న రైతు వ్యాపార వర్గాల పై చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని వారు కోరారు.రైతన్న సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు ధర్నాలు నిర్వహిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కె ఉమర్,సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ,కొండపనేని కృష్ణయ్య,సవాళ్ల ఆదినారాయణ,వంకా సురేష్,దుబ్బా వెంకటేశ్,వల్లోజు రమేష్,వరకూటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి తీరు మార్చుకోకపోతే

# తెలంగాణ ఉత్సవాలను బహిష్కరిస్తాం

● సోనియాగాంధీ సరే రేవంత్ రెడ్డి సంగతి ఏమిటి? ● మారోజు వీరన్న, గద్దర్‌లను మరిచిపోయారు
● ఉద్యమకారులకు అన్యాయం చేసిన మహేందర్ రెడ్డిని అందలమెక్కిస్తారా ● ఉద్యమ ద్రోహులను అందలమెక్కిస్తున్నారు
● ఉద్యమకారులను అవమానపరుస్తున్నారు ● గత ప్రభుత్వంలో ఉద్యమ ద్రోహులే పెత్తనం చెలాయించారు
● ఈ ప్రభుత్వంలో ఉద్యమ ద్రోహులకే పెద్దపీట వేస్తున్నారు ● సీఎం రేవంత్ రెడ్డికి ఉత్సవాలు జరిపే అర్హత లేదు
● దొంగలకు సద్దులు కట్టడం మానుకోవాలి ● రేవంత్ రెడ్డి చంద్రబాబు సహచరుడు
● తెలంగాణ రాష్ట్ర లోగో మారిస్తే సాకలి ఐలమ్మ ఫోటో పెట్టాలి ● 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి ● సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల పక్షాన మరో పోరాటం తప్పదని సీనియర్ జర్నలిస్టు ఆశయం యాదగిరి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ రెండవ తేదీన నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి అర్హత ఉందని, అయితే రాష్ట్రంలో ఉద్యమ ద్రోహులకు సీఎం రేవంత్ రెడ్డి అందలమెక్కిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ బిల్లు ఆమోదం సందర్భంగా పెప్పర్ స్ప్రేకు గురైన ఎంపీలకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ బిల్లు సందర్భంగా తెలంగాణ ఎంపీలు ఎంతో త్యాగం చేశారన్నారు. 41 మంది ఎమ్మెల్యేలతో తెలంగాణ కోసం సంతకాలు పెట్టించిన చిన్నారెడ్డికి ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను అణిచివేసిన, అవమానపరిచిన వారికి అందలమెక్కిస్తున్నారని విమర్శించారు. డిజిపిగా పనిచేసిన మహేందర్ రెడ్డి కెసిఆర్ ప్రభుత్వంలో ఉద్యమకారులను ఇబ్బందులు పెట్టారని అలాంటి వ్యక్తికి టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి వచ్చి పదేళ్లైనప్పటికీ అమరులైన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఉద్యమకారులకు సైతం న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది అమరవీరుడు బలిదానం చేసుకుంటే కేవలం 500 మందిని గత ప్రభుత్వం గుర్తించిందని మిగిలిన వారిని వెంటనే గుర్తించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పృథ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు అవమానాలు, ఉద్యమ ద్రోహులకు సన్మానాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1969 లో 369 పైగా ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ కాల్చి చంపలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానం చేసుకున్న వారి కుటుంబాలకు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ఉద్యమంలో బలి దానం చేసుకున్న 188 కుటుంబాలను తీసుకువచ్చి జయరాం రమేష్ సమక్షంలో సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ ఇచ్చింది మేమే తెచ్చింది మేమే అంటూ రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకుంటున్నాయని మరి ఉద్యమకారులు అంతకుమించి బలిదానం చేసుకున్న అమరుల కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసిన దానం నాగేందర్, మైనంపల్లి హనుమంతరావు, భూములు కబ్జా చేసిన రంజిత్ రెడ్డి లకు పెద్దపీట వేస్తూ ఉద్యమకారులను అవమానిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి వేదికగా డిక్లరేషన్ 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ చిహ్నం మార్పు పై ఉన్న దృష్టి అమరుల కుటుంబాలను ఆదుకోవడంలో లేదని అన్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయకపోతే మరో ఉద్యమానికి తెరలేద్దామని హెచ్చరించారు. అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పటికీ హైకోర్టు సరిపోవలసి ఉండగా యూనివర్సిటీల స్థలాన్ని తీసుకొని హైకోర్టు కొత్తగా నిర్మించడమేమిటంటే ప్రశ్నించారు. ఈ నిర్ణయం పై యూనివర్సిటీ భూములు యూనివర్సిటీకే దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోచం, అంబు రాథోడ్ కోరే సాయిరాం, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కొత్త అధికారిక చిహ్నంపై కసరత్తు

● డిజైన్లను ఫైనల్ చేసే పనిలో రేవంత్ రెడ్డి
● రాచరికపు పోకడలు లేకుండా కొత్త చిహ్నం
● ప్రజలతో కలిసి ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించిన కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త అధికారిక చిహ్నన్ని ఖరారు చేయనుంది. కొత్త చిహ్నం రూపొందించడంలో రూపకర్త రుద్ర రాజేశం అండ్ కో బిజీగా ఉంది. వారు సిద్ధం చేసిన కొన్ని లోగోలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అందులో ఒకదానిని సెలక్ట్ చేసి కొన్ని మార్పు చేర్పులు సూచించినట్లుగా తెల్సుతోంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం వెల్లివిరిసేలా 40కి డిజైన్లు రూపొందించారు.

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖరారు చేసిన లోగో రాచరిక పోకడలతో ఉందని.. అమరుల త్యాగాలు ఎత్తిపట్టేలా తెలంగాణ చిహ్నం ఉండాలని రేవంత్ నిర్ణయించారు. తెలంగాణ కోసం బిడ్డలు ప్రాణ త్యాగం చేశారని. వారి త్యాగాలు ఉట్టిపడేలా చిహ్నం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి రుద్ర రాజేశంకు సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా లోగోను ఖరారు చేయనున్నారు. తెలంగాణ చిహ్నం చూశాక ప్రజలు తప్పకుండా సంతోషిస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రేవంత్ రెడ్డి మొదటి నుంచి తెలంగాణ చిహ్నం మారుస్తామని చెబుతున్నారు. తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలని.. ఇక్కడ రాచరిక ఆనవాళ్లకు చోటు లేదని చెప్పారు. అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణం కూడా ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్కు చెందిన ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్కు రాజముద్ర రూపకల్పన బాధ్యతల్ని అప్పగించామని రేవంత్ పేర్కొన్నారు. సమ్మక్క-సారక్క, నాగోబా జాతర స్ఫూర్తి ప్రతిబింబించేలా తెలంగాణ చిహ్నన్ని తయారు చేస్తున్నామని రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. తెలంగాణ ఖ్యాతికి నిదర్శనమైన చార్మినార్, రామప్ప దేవాలయం, కాకతీయ తోరణంను రాష్ట్ర చిహ్నం నుంచి తొలగించడంపై కేటీఆర్ విరుచుకుపడుతున్నారు. రాచరికపు గుర్తులు ఉన్నాయంటూ తొలగించారని, కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ఇలాంటి చిహ్నాలు ఉన్నాయన్నారు. వాటినీ తొలగిస్తారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి వీటిని తొలగించడం అంటే రాష్ట్ర చరిత్రను చెరిపేయడం, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమే అంటున్నారు. తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

## సీఎం రేవంత్ దృష్టికి పేట్ బషీరాబాద్ కబ్జా భాగోతం

● అన్ని అంశాలు పరిశీలిస్తానని సీఎం రేవంత్ హామీ
● జేఎన్‌జే సొసైటీకి భూమి అప్పగింతపై మీడియా అకాడమీ చైర్మన్‌తో రిపోర్టు
● ఢిల్లీలో మీడియా చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కి కేటాయించిన భూములలో కబ్జా అంశంపై పూర్తి స్థాయిలో పరిశీలన చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. జేఎన్జే సొసైటీకి భూమి అప్పగింతపై మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి తో రిపోర్టు తెప్పించుకుంటానని అన్నారు ..మంగళవారం ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ చేసిన సందర్భంగా కొందరు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.. తాజాగా హైదరాబాదులోని పెట్ బషీరాబాద్ లో జర్నలిస్టుల స్థలాలపై పెట్టిన సైన్ బోర్డులను కొందరు భూకబ్జాదారులు అక్రమంగా తీసేసారని విలేకరులు అడగడంతో దీనిపైన పరిశీలన చేస్తానని, రిపోర్ట్ కూడా తెప్పించుకొని తగు చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు . కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు.. గతంలో ఇచ్చిన మాట ప్రకారం నడుచుకుంటామని అన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చిన హామీ ప్రకారంగా స్థలాలను ఇవ్వాలని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సానుకూలంగా స్పందించడంతో సొసైటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా ట్యాంక్ బండ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అవతరణ వేడుకలకు ట్యాంక్ బండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలువ నుంది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలతో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

జూన్ 2 వ తేదీన సాయంత్రం ట్యాంక్ బండ్ పై పండుగ వాతవరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్యాంక్ బండ్ పరిసరాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎం ఎల్ సి లు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్న నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అవతరణ వేడుకలలో సామాన్య ప్రజలు కూడా ఉత్సాహంగా తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ఆనందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్శకులను ఆకట్టుకునే ప్రదర్శనలు, ఆట వస్తువులు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు జరిపేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన వేదిక పై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు



నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ' పై పోలీసు సిబ్బంది తో ప్రదర్శన నిర్వహించనున్నారు. బాణాసంచాలు పేలుస్తూ ఉత్సవ వాతవరణాన్ని అనుభూతి పొందేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్యాంక్ బండ్ పై దాదావు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో రాష్ట్రంలోని హస్త కళలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులు, చేనేత ఉత్పత్తులు, నగరం లోని పలు ప్రముఖ హోటళ్ళచే ఫుడ్ కోర్టులు ఉండనున్నాయి.

### ట్యాంక్ బండ్ ఏర్పాట్లు సమీక్షించిన ఉన్నతాధికారులు

ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను బుధవారం సాయంత్రం పలు విభాగాల ఉన్నతాధికారులు ట్యాంక్ బండ్ వేదిక వద్ద పరిశీలించారు. వేదిక అలంకరణ, వేడుకలకు హాజరయ్యే అతిథిలకు, పాల్గొనే ప్రజలకు సీటింగ్ , బ్యారికేడింగ్, పార్కింగ్ , త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, పోలీస్ బందోబస్తూ తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు, మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్.ఈ.డీ స్క్రీన్ ల తో, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ , హైదరాబాద్ వాటర్ వర్క్స్ యం.డి. సుదర్శన్ రెడ్డి, జి.హెచ్.యం.సి కమీషనర్ రోనాల్డ్ రాస్, పంచాయత్ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హెచ్.యం.డి.ఎ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ ఆమ్రపాలి, సిటీ పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డి.జి. శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, వివిధ శాఖల అధికారులు ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లను సమీక్షించారు.

## బాంబ్ బెదిరింపు కేసులో హైదరాబాద్ పోలీసులు పురోగతి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:. బాంబ్ బెదిరింపు కేసులో హైదరాబాద్ పోలీసులు పురోగతి సాధించారు. 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేసి హైదరాబాద్ తీసుకొచ్చారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. నిందితుడు గుంటూరుకు చెందిన రామకృష్ణగా గుర్తించి.. అతన్ని అరెస్ట్ చేశారు. నిన్న ఉదయం పంజాగుట్ట ప్రజా భవన్ లో, నాంపల్లి కోర్టులో బాంబ్ పెట్టాము అంటూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి టెన్షన్ క్రియేట్ చేశాడు రామకృష్ణ. అయితే.. నిందితుడు భార్యతో గొడవ పడి మద్యానికి బానిసగా మారి, భార్య లేదన్న బాధలో ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. కాగా మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కుటుంబం నివాసం ఉంటున్న ప్రజా భవన్‌లో బాంబు ఉన్నట్లు నిందితుడు 100కు డయల్ చేసి చెప్పాడు. దీంతో రాష్ట్ర పోలీస్ శాఖ వెంటనే అప్రమత్తమయింది. ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ పోలీస్ అధికారులను రంగంలోకి దింపింది. హుటాహుటిన బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ప్రజాభవన్‌కు చేరుకొని అడుగడుగున తనిఖీలు చేపట్టారు. ప్రజాభవన్ ఎంట్రన్స్ నుంచి నివాసం లోపల ఉన్న అన్ని గదులను, బెడ్రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్, విజిటర్ హాల్స్, ఉప ముఖ్యమంత్రి ఛాంబర్, జిమ్, గార్డెన్, పరిసర ప్రాంతాలను అణువణువునా డాగ్ స్క్వాడ్ బృందం పోలీసులు తనిఖీలు చేశారు.

## 1200 మంది ఫోన్లు ట్యాప్ చేశాం

● అందులో ఎవరెవరున్నారంటే ? ● మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు వాంగ్మూలం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడైన మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు వాంగ్మూలం ఇచ్చారు. ఇందులో అనేక సంచలన విషయాలను ఆయన వెల్లడించారు. 56 మంది ఎస్వోటీ సిబ్బందితో కలిసి 1200 మంది ఫోన్లు ట్యాప్ చేశామని ప్రణీత్ రావు వాంగ్మూలంలో తెలిపారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై దృష్టి పెట్టినట్లు ఒప్పుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం 17 కంప్యూటర్లు వినియోగించినట్లు వెల్లడించారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై నిఘా ఉంచినట్లు వాంగ్మూలంలో ప్రణీత్ రావు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు వెళ్లే డబ్బును అడ్డుకున్నామని చెప్పారు.

జడ్జిలు, నేతలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేశామన్నారు. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాయంతో ట్యాపింగ్ చేసినట్లు స్పష్టం చేశారు. 17 కంప్యూటర్లను ఫోన్ ట్యాపింగ్ కోసం వినియోగించినట్లు తెలిపారు. అంతే కాకుండా ట్యాపింగ్ కోసం 56 మంది ఎస్వోటీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ప్రభాకర్ రావు చెప్పారని ప్రణీత్ రావు అన్నారు.ఫోన్లు,పెన్డ్రైవ్ లు బేగంపేట్ నాలాలో పడేశామని.. అందుకే పాత వాటిని ధ్వంసం చేసి వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చినట్లు వెల్లడించారు. ధ్వంసం చేసిన ఆధారాలను నాగోల్,



మూసారాంబాగ్ వద్ద ఉన్న మూసీ నదిలో పడేసినట్లు తెలిపారు. ఫార్మెట్ చేసిన ఫోన్లు, పెన్డ్రైవ్ లు బేగంపేట్ నాలాలో పడేసినట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడైన అదనవు ఎస్పీ నాయని భుజంగరావు రాజకీయ నాయకుల ఫోన్లనే కాకుండా జడ్జీలు, జర్నలిస్టుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు తెలిపారు. 2018 శాసన సభ ఎన్నికల ముందు ట్యాపింగ్ చేయడం ప్రారంభించామన్నారు.

## రాజా సింగ్‌కు బెదిరింపు కాల్స్

● టెర్రరిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి నెంబర్
● కాల్స్‌పై అమిత్ షాకు, తెలంగాణ డిజీపీకి లేఖలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి. బుధవారం ఉదయం 9.19 నుంచి పలుమార్లు, చాలా నెంబర్ల నుంచి తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని రాజా సింగ్ తెలిపారు. టెర్రరిస్టుల నుంచి బెదిరింపు కాల్స్ రాగా, అందులో ప్రైవేట్ నెంబర్ కూడా ఉందని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు.తనకు బెదిరింపు కాల్స్ చేస్తున్న నిందితులకు తాను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నెంబర్ ఇచ్చానన్నారు రాజా సింగ్. అందుకు కారణం చెప్పారు. ధర్మం కోసం పనిచేయకూడదని, మతం మారాలని లేకపోతే తన కుటుంబాన్ని హత్య చేస్తామని బెదిరించినట్లు తెలిపారు. గతంలో సీఎం కేసీఆర్ హయాంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని ఆరోపించారు. కొత్త ప్రభుత్వంలోనూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు ప్రాణహాని ఉందని అరెస్ట్ చేస్తే గతంలో ఎలాంటి అరెస్టులు జరగలేదని, ఒకవేళ ఆ నిందితులు తాను ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నెంబర్ కు ఫోన్ చేసి బెదిరిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూద్దామన్నారు. ఎమ్మెల్యేకు బెదిరింపు కాల్స్ వస్తే పోలీసులు పట్టించుకోలేదని, మరి సీఎంకు ఫోన్ కాల్స్ వస్తే అయినా విచారణలో భాగంగా తన విషయం పరిశీలించి చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నుంచి తనకు బెదిరింపులు రావడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు రాజా సింగ్ లేఖ రాశారు. తనకు రక్షణ కల్పించాలని, విచారణ చేపట్టాలని తెలంగాణ డీజీపీ రవి గుప్తాకి సైతం రాజాసింగ్ మరో లేఖ రాశారు.

## ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ మార్గం

● ఎంచుకున్న రేవంత్ ప్రభుత్వం ● బీర్ల కొరత సృష్టించింది రాష్ట్ర ప్రభుత్వమే
● బాండ్ల పేరుతో ఆదాయానికి ఎదురుచూస్తోంది ● బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్. వి. సుభాష్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ మార్గం ఎంచుకుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఎన్ వి సుభాష్ అన్నారు.

బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర మీడియా ఇంచార్జ్ ఎన్ వి సుభాష్ మాట్లాడారు.రాష్ట్రంలో బీర్ల కొరత సృష్టించి, 5 కొత్త బ్రాండ్లను తీసుకొచ్చింది.కొత్త బ్రాండ్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేస్తోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ద్వారా రూ. 42 వేల కోట్ల ఆదాయం గడించింది. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త ఆశ పుట్టుకొచ్చింది.సోం డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్ లిమిటెడ్ అనే కంపెనీ తన బ్రాండ్ బీర్లను అమ్ముకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇది కాంగ్రెస్ మధ్యప్రదేశ్ కు చెందిన పెద్ద నాయకుడు తెలుస్తోంది. ఈ కొత్త బ్రాండ్ల ఎంట్రీ వ్యవహారంలో ఇంకెవరెవరు ఉన్నారో అనే విషయంపై అనేక అనుమానాలు ఉన్నాయి.మధ్యప్రదేశ్కు చెందిన సోం డిస్టిలరీస్ ను బ్యాక్ డోర్ ఎంట్రీగా తీసుకొచ్చింది.కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ఫండింగ్లో ఈ సంస్థ గురుదక్షిణ కింద కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. పాఠశాలలు మొదలయ్యే సీజన్ ఇది. కొత్త బట్టలు తీసుకురావడం ఒక ఆనవాయితీ. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఢిల్లీ పెద్దల సూచనల మేరకు కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి, లిక్కర్ మీద ఆదాయం సమకూర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది.కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొస్తున్నారనే వార్త అబద్ధం. ప్రభుత్వానికి లేని ఆలోచనను పుట్టిస్తున్నారు. ఇప్పటివరకు కొత్త మద్యం బ్రాండ్ కోసం మాకెవరూ దరఖాస్తు చేసుకోలేదంటూ మే 21న మంత్రి జూపల్లి ప్రకటించారు. కాని, 5 కొత్త బ్రాండ్లకు ప్రభుత్వం అనుమతులు ఎలా మంజూరు చేసింది..?దక్షిణాదిలోనే తెలంగాణ అగ్రగామిగా నిలవడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని ఎలా ప్రవహింపజేస్తోందో అర్థమవుతోంది.



బెల్ట్ షాపులను రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక లిక్కర్ ను పెంచి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడటమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..?స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రైతాంగాన్ని పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ.. రైతులు బాగుపడుతుంటే చూడలేక కండ్లల్లో నిప్పులు పోసుకుంటున్నది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా అవమానించి, వేలాదిమంది ప్రాణాలను బలిగొంది. ఆత్మహత్యల వైపు తీసుకెళ్లింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తామేం తక్కువా అన్నట్లు రైతులను చిత్రహింసలు పెడుతోంది. రైతులు నాణ్యమైన విత్తనాలు దొరకక రైతుల ఇబ్బందులు పడుతున్నారు.



# తెలంగాణలో కొత్త కంపెనీ బీరు... స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

సోమ్ డిస్టిలరీస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తెలంగాణలోకి ఈ కంపెనీకి చెందిన కొత్తరకం మద్యం వస్తోందని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో మంగళవారం మంత్రి మాట్లాడుతూ... నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తు లను తెలంగాణ బేవరేజెస్ కార్పోరేషన్కు సరఫరా చేసేందుకు అనుమ తించినట్లు చెప్పారు.కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎలాంటి దరఖాస్తులు రాలేదని గతంలో ఓ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. తన వద్దకు ఏ ఫైలూ రాలేదన్నారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకునే అధికారం బేవరేజెస్ కార్పోరేషన్కు ఉందన్నారు. ఈ క్రమంలోనే సోమ్ డిస్టిలరీస్కు అనుమతి ఇచ్చినట్లు చెప్పారు.బేవరేజెస్ కార్పోరేషన్ రోజువారీ కార్యకలాపాలు తన దృష్టికి రాలేదన్నారు. కానీ కొన్ని పత్రికలు వాస్తవాలు తెలుసుకోకుండా ప్రచురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్ – సప్లైని బట్టి కొత్త కంపెనీలకు బేవరేజెస్ కంపెనీ అనుమతులు ఇస్తుందని గుర్తించాలన్నారు. సోమ్ డిస్టిలరీస్ రెండు దశాబ్దాలుగా... 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సరఫరా చేస్తోందని తెలిపారు. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ హయాంలోనూ కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. బేవరేజెస్ కార్పోరేషన్ గతంలో ఎలాగైతే అనుమతులు ఇచ్చిందో... ఇప్పుడూ అవే నిబంధనల మేరకు ఇచ్చిందని తెలిపారు. మన దేశానికి చెందిన బేవరేజెస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేయడం విడ్డూరమన్నారు.

# ముమ్మరంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు హాజరయ్యే ఈ ఆవిర్భావ వేడుకల నిర్వహణకు సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో వివిధ శాఖలు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టాయి. ఉదయం ముఖ్యమంత్రి గన్–పార్క్ లో అమరవీరుల స్థూపానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో హాజరయ్యే దాదావు ఇరవై వేలమంది పట్టె భారీ షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. వేసవి ఉండడంతో హాజరయ్యే ప్రజలకు, ప్రముఖులకు ఏమాత్రం ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తగు జాగ్రత చర్యలు చేపడుతున్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు కూడా చేస్తున్నారు. తాగునీటి సౌకర్యములు, తగు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల




శాఖ ఆధ్వర్యంలో ఎల్.ఈ.డీ స్క్రీన్ లు, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేశారు.

ట్యాంక్ బండ్ పై కనులపండగగా సాంస్కృతిక కార్యక్రమాలు

జూన్ 2 వ తేదీన సాయంత్రం ట్యాంక్ బండ్ పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కార్నివాల్, బాణ సంచా లేజర్ షో, ఫుడ్, గేమింగ్ స్టాళ్ళను ఏర్పాటు చేశారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు ఉంటాయి. ప్రధాన స్టేజీ పై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ' పై జాతీయ జెండాలతో మార్చ్–ఫాస్ట్ నిర్వహిస్తారు.

**మిరుమిట్లు గొలిపే ఫైర్ వర్క్స్ ప్రదర్శన :** ట్యాంక్ బండ్ పై దాదావు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్టాళ్లలో రాష్ట్రంలోని హస్త కళలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులు, చేనేత ఉత్పత్తులు, నగరం లోని పలు ప్రముఖ హోటళ్ళచే స్టాళ్ళ ఏర్పాటు. చిన్న పిల్లలకు గేమింగ్ షో ల ఏర్పాటు చేశారు.

# రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా?

● విత్తనాల పంపిణీలో రేవంత్ నిర్లక్ష్యం ● ప్రభుత్వ తీరు పట్ల కేటీఆర్ అసహనం
● బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్ : రాష్ట్రంలోని రైతులకు విత్తనాల పంపిణీ చేస్తున్న తీరు పట్ల మాజీ మంత్రి, భారతీయ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తనాలు తీసుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు ట్వీట్ చేశారు. విత్తనాల పంపిణీకి సంబంధించి ఇబ్బందులను చెబుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేస్తూ ట్వీట్ చేసిన కేటీఆర్.. ప్రభుత్వ తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.విత్తనాల కోసం రైతులకు వెతలు తప్పడం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విత్తనాల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాల్సిన వ్యవసాయ శాఖ మంత్రి ఎక్కడ ఉన్నారన్న కేటీఆర్.. ముందు చూపు లేని ముఖ్యమంత్రి జాడేదని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో తిరగడం తప్ప.. ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో లెక్క లేదా..? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం అమ్ముకుందామంటే కొనేవాడు లేక రైతులు ఇబ్బందులు పడ్డారని, విత్తనాలు కొందామంటే ప్రస్తుతం అమ్మేవాడు లేక రైతులు అవస్థలు పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాలన పూర్తిగా పడకేసిందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలని కేటీఆర్ ప్రశ్నించారు. సాగునీరు ఇవ్వడం చేతకాక పంటలను ఎండగట్టారని, ఇప్పుడు విత్తనాలు అందించే విజన్ కూడా లేదా అని దుయ్యబట్టారు. గడిచిన 10 ఏళ్లలో రైతులకు 10 నిమిషాల్లో విత్తనాలు అందించామని, ప్రస్తుతం 10 గంటలపాటు పడిగాపులు పడిన అందించలేరా అంటూ కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు.రంగారెడ్డి నుంచి కామారెడ్డి దాకా రైతులకు విత్తనాలు కష్టాలు తప్పడం లేదని, ఇంకెన్నాళ్లపాటు ఈ కన్నీళ్లు అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దేశంలోని ప్రజల కడుపు నింపే స్థాయికి ఎదిగిన తెలంగాణ.. ప్రస్తుతం అన్నదాతకే తిండి తిప్పలు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరిపడా విత్తనాలు స్టాక్ తెప్పించాలని, బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా కళ్లెం వేయాలని కేటీఆర్ ప్రభుత్వానికి సూచించారు. అన్నదాతలను అరిగోస పెట్టకుండా చూడాలని కోరిన కేటీఆర్.. లేకపోతే రైతుల సంఘటితశక్తిలో ఉన్న బలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చవి చూడక తప్పదని హెచ్చరించారు.

# ఉద్యమకారులకు సముచిత గౌరవం ఇవ్వండి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మలివిడత తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కోదండరామ్ ను ఉద్యమకారులు కలిసి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఉద్యమకారులకు సముచిత గౌరవం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ ఆశలు చిగురించాయి. అమరవీరుల కుటుంబాలతో పాటు ఉద్యమకారులకు న్యాయం జరగాలన్న ఉద్దేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు తెలిసింది.

అందుకే సోనియాను ఆహ్వానించాం.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన నాయకురాలిగా సోనియాగాంధీని ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానించినట్టు సీఎం రేవంత్ తెలిపారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాల నేపథ్యంలో తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన ఉద్యమకారులందరినీ ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానించనున్నట్టు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఆ జాబితాను తయారు చేసే బాధ్యతను ప్రొఫెసర్ పెద్దలు కోదండరామ్కు అప్పగించినట్టు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఉద్యమకారులందరికీ సముచిత గౌరవం దక్కుతుందని తెలిపారు. ప్రజా తెలంగాణలో మొట్టమొదటి సారిగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ గ్రేటర్ హైదరాబాద్ కోఆర్డినేటర్ గా వ్యవహరించిన రామగిరి ప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు సంబంధించిన ఉద్యమకారుల జాబితాను రూపొందించి ప్రొఫెసర్ కోదండరాం కు అందజేయడం జరిగింది, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల నెరవేర్చే ప్రధాన అంశంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వీకరిస్తుందన్న ఆశాభావాన్ని రామగిరి ప్రకాష్ వ్యక్తపరుస్తూ ఆనాటి తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది ఉద్యమకారులపై కేసులైనప్పటికీ, కేసులు కాకుండా నష్టపోయిన ఉద్యమకారులకు కూడా సముచిత న్యాయం దక్కాలని ప్రొఫెసర్ కోదండరామ్ గారికి అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి ప్రకాష్తో పాటు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ కో చైర్మన్ టేకుమట్ల సంజయ్, తెలంగాణ మాల మహానాడు నాయకుడు బీరకాయల మధుసూదన్, ఆర్టీసీ కంటోన్మెంట్ జేఏసీ నాయకులు జి సుధాకర్, ఉండాడి లాలయ్య, పాకాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆనవాళ్లు చెరిపేస్తారా?

**బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ చారిత్రాత్మక ఆనవాళ్లు చెరిపేస్తారా అని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసో శ్రావణ్ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.ప్రజల జీవితాలలో మార్పు తెస్తానని అధికారం హస్తగతం చేసుకొన్న రేవంత్ రెడ్డి ప్రజాభ్యుదయానికి సంబంధం లేకుండా ప్రభుత్వ గుర్తులను మార్చి తెలంగాణ చరిత్ర ఆనవాళ్ళను తుడిచివేసే పనిలో పడటం తన అవివేకానికి, మూర్ఖత్వానికి మరుగుజ్జు మనస్తత్వానికి పరాకాష్ట అని అన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ప్రభుత్వ గుర్తులు మార్చడం తుగ్లక్ చర్య అని అన్నారు. ఒక వేళ రేపో మాపో భవిష్యత్తులో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవినుండి దిగిపోవాల్సి వస్తే, ఆతరువాత వచ్చే కొత్త ముఖ్యమంత్రి మరో కొత్త లోగో తేవాల్నా?? ఏందీ తమాషా? ప్రజా పాలన అంటే పిల్లలాటగా ఉందా?? ఒక వేళ మార్చాల్సిన అవసరమే ఉంటే, ప్రజలను ఒప్పియ్యండి, మెప్పియండని అని సూచించారు. అంతే కానీ ముఖ్యమంత్రి మరియు తన వందిమాగధుల స్వంత నిర్ణయం కాకూడదన్నారు. అన్ని వర్గాలకు చెందిన సంప్రదింపుల నిర్ణయం కావాలని, కనీసం అసెంబ్లీలోనైనా చర్చ జరగాలన్నారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి రాజు కాదు ఏది పడితే అది చేయడానికి, కేవలం ప్రధాన సేవకుడు మాత్రమే, అదికూడా శాశ్వతం కాదన్నారు.

# కామన్ స్కూల్ సాధననే టిపిటిఎఫ్ ఎజెండా

**టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కామన్ స్కూల్ విద్యా విధానం ను అమలు చేసినప్పుడు మాత్రమే విద్యా రంగంలో కొనసాగుతున్న అంతరాలు తొలగిపోతాయని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ అన్నారు. 29.05.24న హైదరాబాద్ లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయం చెన్నుపాటి లక్ష్మయ్య భవన్ ఎదుట టీపీటీఎఫ్ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్ సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. విద్యారంగానికి సరిపడా బడ్జెట్ ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగంలో ఉన్న ఖాళీలను నింపకుండా ఏండ్ల తరబడి తాత్సారం చేస్తున్నాయని అన్నారు. దీంతో సర్కారు బడులలో విద్యార్థులు తమ విలువైన భవిష్యత్తును నష్టపోతున్నారని అన్నారు. కేంద్రం తెచ్చిన ఎన్ఈపీ పేదలకు విద్యను దూరం చేసేదిగా ఉందని విమర్శించారు. అది విద్యా ప్రయివేటీకరణను బలోపేతం చేసేదిగా ఉందన్నారు. కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని సంస్థ విధానాలను ఒక సైనికునిలాగా ముందుకు తీసుకు పోవడానికి ఫెడరేషన్ సభ్యులు ప్రయత్నం చేయాలన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలో వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ విద్యార్థులలో ప్రమాణాలు పెంచడానికి కృషి చేయాలని కోరారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలన్నారు. పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీ పోస్టులలో విద్యా వాలంటీర్ లను నియామకం చేయాలని చెప్పారు. పాఠశాలలో స్కావెంజర్స్ ను వెంటనే



నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం. ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ భాస్కర్ రెడ్డి, ప్రొఫెసర్ వినయ్ బాబు హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, అధ్యక్షులు వెంకట ప్రసాద్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సుధాకర్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిపూర్ణా చారి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, రాష్ట్ర కౌన్సిలర్ రామానందయ్య ,పి.సోమిరెడ్డి, సునీతా ఖన్నా, లక్ష్మయ్య యాదవ్, మల్లారెడ్డి, నరసింహారావు, అంజయ్య, సురేష్,రవి,సురేందర్ మరియు ఫెడరేషన్ సీనియర్ నాయకులు ఏనిశెట్టి శంకర్,తుర్లపాటి లక్ష్మి, యం.డాంగే, బి.ముత్యాలు, నారాయణ రెడ్డి, డి.రాజయ్య ,డి.రవీందర్ , అమరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రాముడికి దుబ్బాక చీర అలంకరణ

**జాతీయ స్థాయిలో వస్త్ర ఖ్యాతి దేశం నలుమూలల విస్తరణ**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అయోధ్యరాముడి అలంకరణకు దుబ్బాక చేనేత వస్త్రం ఉపయోగించడం పట్ల దుబ్బాక చేనేత కార్మికులు హర్షించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక చేనేత వస్త్ర ఖ్యాతి దేశం నలుమూలల విస్తరించింది. నూతన వస్త్ర డిజైన్లకు అనుగుణంగా తయారుచేస్తూ ప్రశంసలు పొందుతున్నారు దుబ్బాక చేనేత కార్మికులు. సాక్షాత్తు అయోధ్య శ్రీరామచంద్రుడే దుబ్బాక చేనేత వస్త్రాన్ని ధరించి మరింత ఖ్యాతిని విస్తరింపజేశాడు. వారం రోజుల పాటు రోజుకో రంగుతో తయారైన వస్త్రాన్ని శ్రీరాముడికి అలంకరించేందుకు ఆర్డర్ అందుకున్నారు. దుబ్బాకలో ఏర్పాటైన దుబ్బాక హ్యాండ్లూమ్స్ కంపెనీలో తయారైన లినెన్ ఇక్కత్ చేనేత వస్త్రాన్ని (పింక్ కలర్) ఆదివారం ఆయోధ్య రాముడికి అలంకరించి ప్రశంసలు అందుకున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బోడ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. అయోధ్య రాముడి అలంకరణకు తాము తయారు చేస్తున్న లినెన్ వస్త్రాలు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.ప్రతి సోమవారం నుంచి ఆదివారం వరకు వివిధ రంగులతో తయారు చేసిన వస్త్రాలను రాముడికి అలంకరించేందుకు ఢిల్లీకి చెందిన డిజైనర్ మనీశ్త్రిపాఠి ఎంపిక చేస్తారు. ఈ క్రమంలో దుబ్బాకలో తయారైన లినెన్ చేనేత వస్త్రం డిజైన్లు నచ్చి తమ కంపెనీకి అర్డర్ ఇచ్చారని శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం రెండు రంగులతో కూడిన రెండు డిజైన్ లినెన్ ఇక్కత్ వస్రాలను అందించామన్నారు. ప్రతి వస్త్రం 12 మీటర్ల పొడవు ఉంటుందన్నారు. ఆదివారం శ్రీరాముడికి పింక్ కలర్ వస్త్రాన్ని అలంకరణ చేసే నిబంధన ఉండటంతో తాము తయారు.

# ఫోన్ టాపింగ్లో రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం ఎందుకు? : డాక్టర్ కే లక్ష్మణ్

న్యూఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: ప్రముఖుల ఫోన్ టాపింగ్ చేసి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రముఖులపై కేసులు ఎందుకు పెట్టడం లేదని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ ప్రశ్నించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తులో సంచలన విషయాలు బయటపడుతున్నా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పట్టనట్టే వ్యవహరిస్తోందని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ సర్కార్ లో జరిగిన అవినీతి, అక్రమాల చిట్టాను వెలికితీసి నిందితులను జైలుకు పంపిస్తామన్న కాంగ్రెస్ నాయకులు.. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి విషయంలో అంతకుముందు టీఎస్పీఎస్సీ అవకతవకలపై హడావిడి చేసి తదనంతరం అంతా మర్చిపోయారని విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ పైనా అదే ధోరణి అవలంభిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ చేశామని టాస్క్ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్రావు ఇచ్చిన వాంగ్మూలంలోనే స్వయంగా వెల్లడించినప్పటికీ.. మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడానికి, ఆయనపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు



వెనకాడుతున్నట్లు అని లక్ష్మణ్ ప్రశ్నించారు. శాంతిభద్రతల పరిరక్షణకు, దేశ రక్షణ కోసం ఉపయోగించాల్సిన వ్యవస్థను సొంత ప్రయోజనాల కోసం ప్రతిపక్ష నాయకులపైనా, సొంత పార్టీలోని నాయకులపైనా, రియల్టర్లపైనా, వ్యాపారులపైనా జర్నలిస్టులు, అడ్వకేట్లు, జడ్జిలపైనా ఉపయోగిస్తే చివరకు విద్యార్థులపైనా, సోషల్ మీడియాలో ట్రోల్ చేసేవారపైనా ఉపయోగిస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై డాక్టర్ కె.లక్ష్మణ్ నిప్పులు చెరిగారు. ల్యాండ్ సెటిల్మెంట్లకు కూడా ఫోన్ ట్యాపింగ్ ను వాడుకొని చివరకు వ్యాపారుల నుంచి బలవంతంగా పార్టీ ఎలక్టోరల్ బాండ్లు కొనిపిచ్చారంటే ఏ స్థాయిలో దుర్వినియోగం చేశారో ఊహకు కూడా అందడం లేదన్నారు. నిఘా వ్యవస్థ మొత్తం బిజెపి నాయకుల డబ్బును పట్టుకునేందుకు బిజెపి ఆర్థిక మూలాలు దెబ్బతీసేందుకు బీఆర్ఎస్ డబ్బును సురక్షితంగా చేర్చాల్సిన చోటుకు చేర్చేందుకే ఫోన్ ట్యాపింగ వ్యవహారాన్ని నడిపించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సామాన్య నేరం కాదు, దేశ ద్రోహం లాంటిదే.దేశ ద్రోహులను ఉపేక్షించ వద్దు. ఈ కేసులో సూత్రధారి పై చర్యలు తీసుకోవాలి. సీఎం రేవంత్ చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు. ఢిల్లీ పెద్దల ఒత్తిడితో రేవంత్ ఈ కేసులో రాజీపడుతున్నారు.తానే ఫోన్ ట్యాపింగ్ బాధితుడే అయినా రేవంత్ ఏం చేయలేని స్థితిలో ఉన్నారు. కాంగ్రెస్ – బిఆర్ఎస్ ఒక్కటే అని ఈ వ్యవహారంతో తేలిపోయింది. ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఇండీ కూటమి లో చేరడం ఖాయం. ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారనే ఆరోపణలతో ఢిల్లీ బిజెపి నేతను కేసులో ఇరికించి, కవిత ను కాపాడేం దుకు ఈ కేసును వాడుకోవాలని కుట్ర జరిగిందని పోలీసు అధికారులు వాంగ్మూలంలో చెప్పడం, వారి దిగజారుడు చర్యలకు పరాకాష్ట. తెలంగాణలో బిజెపికి డబుల్ డిజిట్ ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

# దచ్చన్న దారిలో త్యాగాల పాట అమరవీరులకు అంకితం

● అమరుల త్యాగం ఎంతో గొప్పది : ప్రొఫెసర్ కోదండరామ్ ● అమరుల కుటుంబాలను విస్మరిస్తే ఉద్యమమే : సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి
● ఉద్యమంలో అమరులైనదీ యువతే పోరాటం చేసిందీ యువతే : ప్రొఫెసర్ హరగోపాల్ ● గత పభుత్వ అవినీతిపై సమీక్ష జరుపుతాం : ఎమ్మెల్సీ మహేశ్కుమార్గౌడ్
● అమరులది ఉద్యమంలో కీలకపాత్ర : విమలక్క ● దచ్చన్న దారిలో త్యాగాల పాట లాంటి మరోపాట : నేర్నాల కిశోర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నేర్నాల క్రియేషన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన దచ్చన్నదారిలో త్యాగాల పాటను తెలంగాణ అమరవీరులకు అంకితమిస్తున్నట్లు రచయిత, గాయకుడు, దచ్చన్నదారిలో త్యాగాల పాట రూపకర్త నేర్నాల కిశోర్ ప్రకటించారు. మలివిడత తెలంగాణ ఉద్యమంలో అమరులకు స్ఫూర్తిగా దచ్చన్నదారిలో త్యాగాల పాటను రాష్ట్ర రాజధానిలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్కుమార్గౌడ్, ప్రొఫెసర్ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, పృథ్వీరాజ్ యాదవ్, సినీ దర్శకుడు ఎన్. శంకర్, కవి గాయకురాలు విమలక్క, సీనియర్ న్యాయవాది గోపాల్ శర్మ, గద్దర్ కుమార్తె వెన్నెల, గాయకురాలు స్వర్ణ, దరువు ఎల్లన్న, శివాజీ, వెంకట్, కాంగ్రెస్ నాయకురాలు భవానీ రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో భవిష్యత్ ఉన్న యువత ఆత్మబలిదానాలు చేసుకోవడం బాధాకరమన్నారు. భవిష్యత్ తరాలకు తెలంగాణ స్ఫూర్తి కావాలనే లక్ష్యంతోనే ఎంతో భవిష్యత్ ఉన్న యువత ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాము తెలంగాణ రాష్ట్రం సిద్ధించేంత వరకు అవిశ్రాంతంగా పోరాటం చేశామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరులకు నివాళులర్పిస్తూ ప్రముఖ కవి, గాయకుడు నేర్నాల కిశోర్ అద్భుతంగా దచన్నదారిలో త్యాగాల పాటను రూపొందించడం



అభినందనీయమన్నారు. అమరులు ఆశించిన తెలంగాణ కోసం అందరం కలిసి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ అమరులు లేనిదే తెలంగాణ లేదని అయితే అమరుల కుటుంబాలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల కుటుంబాలను పట్టించుకోకపోతే తిరుగుబాటు తప్పదన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించి ఉద్యమద్రోహులకు పెద్దపీట వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఉద్యమ ద్రోహులను ప్రోత్సహిస్తుందన్నారు. ఉద్యమకారుల కుంటుంబాలను ఆదుకుంటూ ఉద్యమకారులను గుర్తించాలన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్కుమార్గౌడ్ మాట్లాడుతూ దచ్చన్నదారిలో త్యాగాల పాటను వింటుంటే కళ్లకు నీళ్లు వస్తున్నాయని ఎంతో మంది అమరులకు స్ఫూర్తిగా ఈ పాట నిదర్శనంగా ఉంటుందన్నారు. అమరుల బలిదానాలకు చలించిన ఏఐసిసి నాయకురాలు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే వచ్చిన తెలంగాణను కెసిఆర్ కుటుంబం సర్వనాశనం చేసిందన్నారు. గత పదేళ్లలో అందినకాడికి దోచుకుని తెలంగాణను అప్పులమయంగా మార్చిన ఘనత కెసిఆర్కే ద క్కుతుందన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తూ అరాచక పాలనకు తెరదీస్తే ప్రజలు కాంగ్రెస్కు పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమరులను గౌరవిస్తూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిపై ఎత్తివేస్తామన్నారు. అవినీతికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై సమీక్ష జరిపి తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ మలివిడత తెలంగాణ ఉద్యమం త్యాగాల చరిత్ర అన్నారు. భగత్సింగ్ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అమరవీరుల బలిదానాలు ఉద్యమకారుల స్ఫూర్తి మరువలేనిదన్నారు. త్యాగాలు చేసిన వారిని మరచిపోతే రాజకీయ పార్టీలకు

మనుగడే ఉండదన్నారు. భవిష్యత్లో అమరుల చరిత్ర స్ఫూర్తికి దచ్చన్నదారిలో త్యాగాల పాట నిదర్శనంగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా పాట రూపొందించిన నేర్నాల కిశోర్ను అభినందించారు. కవి, గాయకురాలు విమలక్క మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం ప్రారంభమైన ఉద్యమాలు మలివిడత తెలంగాణ ఉద్యమం వరకు ఎంతో మంది బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం పోరాటస్ఫూర్తికి ప్రతిబింబంగా ఉండే తెలంగాణ ప్రాంతం తెలంగాణ ఉద్యమంలో ప్రధానంగా యువత కీలక పాత్ర పోషించారని అన్నారు. అయితే తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్నవారు ఎక్కువ శాతం యువతే కావడం దురదృష్టకరమన్నారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన రచయిత, గాయకుడు, దచ్చన్నదారిలో త్యాగాల పాట రూపకర్త నేర్నాల కిశోర్ మాట్లాడుతూ మలివిడత తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బలిదానం చేసుకున్న అమరులకు నివాళులర్పించేందుకే ఈ పాట రూపొందించామన్నారు. భవిష్యత్లో కూడా మరోపాట రూపొందిస్తామని ప్రకటించారు. దచ్చన్నదారిలో త్యాగాల పాట రూపొందించేందుకు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అధికార గీతంపై

# రగడ ఎందుకు?

**● తెలంగాణ ఉద్యమంలో ప్రతి సభలలో, సమావేశాలలో మారుమోగిన గీతం ● నేడు వివాదాల మయం కావటం బాధాకరం ● తొమ్మిది సంవత్సరాలకు పైగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం ● ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వ తొలి క్యాబినెట్‌లోనే ఆమోదం ● మళ్లీ తెరమీదుకు ప్రాంతీయ విభేదాలు, వివాదాలు, రాద్ధాంతాలు**



మూడు తరాల ఉద్యమం, 60 ఏళ్ల కొట్లాట, ఎన్నో బలిదానాలు, మరెన్నో అవమానాలు, చివరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులు ప్రముఖ గే రచయిత అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే పాట రాష్ట్ర గీతం అంటూ పాట పాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయితే ఆ పాటను గత ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సీఎం రేవంత్ రెడ్డి ఆ పాటను రాష్ట్ర గీతంగా ప్రకటించింది. అయితే రాష్ట్ర గీతం ఇదే ఉన్నప్పటికీ సంగీత దర్శకుడు కీరవాణి సారథ్యంలో తిరిగి రూపొందిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో మరోసారి ఆంధ్ర, తెలంగాణ వాదం తెరపైకి వచ్చింది. పాట అందెశ్రీ రాశారు ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, తాను పాట రాసినప్పటికీ ప్రభుత్వం రాష్ట్ర గీతంగా ప్రకటించిన పరిస్థితుల్లో అది ప్రభుత్వానికి సంబంధించిన విషయమని అందెశ్రీ తేల్చి చెప్పారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ వాదులు కీరవాణి సారథ్యంలో ఎలా రూపొందిస్తారని ప్రశ్నించడం, నిరసన తెలుపడం జరుగుతుంది. దీంతో జయ జయహే తెలంగాణ అనే పాట మరోసారి చర్చకు వచ్చింది. ఈ నేపథ్యంలో దీనిపై ప్రత్యేక కథనం.

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని వివాదం చేయడం ఆందోళన కరమైన విషయం. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రతి సభలలో, సమావేశాలలో మారుమోగిన గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అందరూ జయ జయహే తెలంగాణ జననీ జయకేతనంను రాష్ట్ర గీతంగా ప్రకటిస్తారని అనుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, ప్రైవేటు పాఠశాలలు ఒక అడుగు ముందుకు వేసి జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గీతంగా ప్రకటించక పోయినప్పటికీ ఉదయం ప్రార్థన సమయంలో జాతీయ గీతం, జాతీయ గేయం, వెంబడి రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని రాష్ట్ర గీతంగా పాడుతూ వస్తున్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే సమావేశాలలో రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీతాన్ని పాడుతూ వస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అధికారికంగా రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని ప్రకటించక పోయిన తెలంగాణ సమాజం, తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, కవులు, కళాకారులు జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని రాష్ట్ర గీతంగా తమకు తాము ప్రకటించుకున్నారు. గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలకు పైగా తెలంగాణ రాష్ట్రంను పరిపాలించిన తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ జననీ జయకేతనంఅనే గీతాన్ని కానీ మరెవరైనా లబ్ధ ప్రతిష్ఠులైన కవులు, సినీ కవులు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల ఉప కులపతులు, ఉపన్యాసకులు, ఆచార్యులు, ఉపాధ్యాయులు ఎవరితోనైనా తెలంగాణ రాష్ట్ర గీతంను రాపించి ప్రకటించకపోయారు. తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించడానికి ఇద్దరు, ముగ్గురు కవులు, ఆచార్యులతో ప్రయత్నాలు చేసినా జయ జయయే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతానికి ఏ మాత్రం సంబంధం లేకుండా తెలంగాణ ఆత్మగౌరవం లేకుండా ఉండడం వల్ల ఆ గీతాలను పరిగణనలోకి తీసుకోలేదు. తెలంగాణ రాష్ట్ర గీతం లేకుండా తొమ్మిది సంవత్సరాలకు పైగా పరిపాలన సాగింది.

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తొలి క్యాబినెట్‌లోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించారు.

ఇది ప్రజా విజయంగా చెప్పుకొవొచ్చు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం అయినందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి ఏర్పాట్లు చేస్తుంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన సోనియా గాంధీని ముఖ్య అతిథిగా పిలుస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో పతాకావిష్కరణ చేసి తెలంగాణా రాష్ట్ర గీతంను ఆవిష్కరించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆవిష్కరించడానికి ఆ గీత రచయిత డాక్టర్ అందెశ్రీకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి స్వాతంత్ర్యం ఇవ్వడం జరిగింది. జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని రాష్ట్ర గీతంగా ఆవిష్కరించడానికి సంగీత దర్శకులు ప్రముఖ సంగీత దర్శకులు కీరవాణి పేరును సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్ర గీతం రచయిత డాక్టర్ అందెశ్రీని, ప్రముఖ సంగీత దర్శకులు కీరవాణిని పిలిచి ఇద్దరు సమక్షంలో జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం రాష్ట్ర గీతాన్ని సంగీతం కూర్చడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతం నిడివి 5,6 నిమిషాలు ఉంది. దానిని 50,55 సెకనుల నిడివి ఉండి తెలంగాణ రాష్ట్ర గౌరవం, తెలంగాణ రాష్ట్ర గొప్పదనం, తెలంగాణ ఆత్మ ఆవిష్కరించాలని సూచించడం జరిగింది. జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతం రచయిత డాక్టర్ అందెశ్రీ 50,55 సెకనులకు గీతాన్ని అద్భుతమైన తెలంగాణ రాష్ట్ర గీతంగా తీర్చి దిద్దారు.



కొంత మంది సెలబ్రిటీలు కావాలనో లేదా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనంను విమర్శిస్తే, వివాదం చేస్తే పేరు, ప్రఖ్యాతులు, కీర్తి ప్రతిష్ఠలు వస్తాయనో వివాదం చేస్తున్నారు.సోషల్ మీడియాలో ప్రముఖ సంగీత దర్శకులు కీరవాణి ది ఆంధ్ర ప్రదేశ్ అని తెలంగాణ రాష్ట్రంలో సంగీత దర్శకులు లేరా? అనే వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు రాజకీయంగా, ప్రాంతాల వారీగా విడిపోయారు కానీ తెలుగు రాష్ట్రాలలోని తెలుగు ప్రజలందరూ అన్నదమ్ములతో సమానం. తెలంగాణ భాష, తెలంగాణ యాస, తెలంగాణ సంస్కృతి, తెలంగాణ సంప్రదాయాల మీద తెలంగాణ అస్తిత్వం మీద జరిగిన పోరాటమే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం. ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా రూపొందించడానికి తెలంగాణ రాష్ట్రంలోని సంగీత దర్శకులు లేరా? ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకులు ఎం.ఎం. కీరవాణి ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వ్యక్తి అంటూ కొంతమంది చర్చలు, వివాదాలు, రాద్ధాంతం చేస్తున్నారు. గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారే స్వయంగా ఆడియో తయారు చేపించి ఆ బాధ్యతను మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ సాంస్కృతిక సారథి రసమయి బాలకృష్ణకు అప్పగించారు. రసమయి బాలకృష్ణ దగ్గరుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని రాయల సీమ కళాకారుడు రామకృష్ణ రమణ చేత ఆడియో చేసి విడుదల చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న సమయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రముకు చెందిన కళాకారుడు రామకృష్ణ చేత ఆడియో చేపించినప్పుడు రాని అభ్యంతరం ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి సంగీత దర్శకత్వం వహిస్తే తప్పుతుందా? గత దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్ర గీతంను గత ప్రభుత్వం ప్రకటించకపోతే అడిగే నాథుడేడి ? అడిగే సాహసం ఎవ్వరూ చేయలేదు. ఇప్పుడు ఒక మేధావి ఆస్కార్ అవార్డు వచ్చిన రచయిత చేత తెలంగాణ రాష్ట్ర గీతంను రాపించి తెలంగాణ రాష్ట్ర గీతం గా ప్రకటించాలని ఉచిత సలహా ఇస్తున్నారు. గత పది సంవత్సరాల నుండి ఇలాంటి ఆలోచనలు ఎందుకు రాలేదని తెలంగాణ సమాజం ప్రశ్నిస్తుంది. నిచ్చెన మెట్ల సమాజంలో అందెశ్రీ చివరి మెట్టు మీద ఉన్న వ్యక్తి. చదవడానికి ఏ మాత్రం అవకాశాలు లేని కుటుంబ నేపథ్యం కలిగి ఎంతో కష్టపడి తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేసి అనేక సినీ పాటలను రాసి తెలుగు సాహిత్యంలో తమకంటూ ప్రత్యేక స్థానంను పదిలపరుచుకున్నారు.



తెలుగు భాషకు కేంద్ర ప్రభుత్వం ప్రాచీన హోదా కల్పించింది. తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు సంస్కృతి సంప్రదాయాలు పాటించే వారు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారు. తెలంగాణ భాష తెలుగు భాషలో భాగంగానే చూడాలి. తెలుగు మాట్లాడే వారంతా ఒకే కుటుంబం సభ్యులు. ప్రాంతాల వారీగా విడిపోయిన తెలుగు భాష విషయంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు ప్రాంతాల వారు సమానమే. తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలకు, కళలకు హద్దులు నిర్ణయించడం తగదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతంను ఆడియో రూపంలో విడుదల చేయడం పట్ల ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ స్వాగతించాల్సిన విషయం.తెలంగాణ రాష్ట్ర గీతం పై వివాదము, రాద్ధాంతం, విమర్శలు, చర్చలు ఆపివేసి తెలంగాణ రాష్ట్ర గీతంను రాసిన కవి అందెశ్రీని, సంగీత దర్శకత్వం వహించిన ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం. కీరవాణికి ముఖ్యంగా గత దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్ర అధికార రాష్ట్ర గీతంగా ప్రకటించకుండా నిర్లక్ష్యం చేసిన గీతాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయగానే తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి జూన్ 2,2024 దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆడియో విడుదల చేయడం అభినందనీయం. ప్రశంసించదగిన విషయం. హర్షణీయం. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు స్వాగతం పలకాల్సిన శుభ తరుణం

**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్, 9290826988**





## రోహిత్ శర్మ సతీమణిపై హిందూ సంఘాలు ఫైర్!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్దే అనవసర వివాదంలో చిక్కుకుంది. సోషల్ మీడియా వేదికగా ఆమె షేర్ చేసిన ఓ పోస్టు హిందూ సంఘాలు, నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాంతో ఆమె ఆ పోస్టు తొలగించారు. అయినా నెటిజన్లు రితికా పోస్ట్ స్క్రీన్ షాట్లు షేర్ చేస్తూ జుగుప్సాకరమైన రీతిలో ట్రోలింగ్ చేస్తున్నారు. గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ జరువుతున్న దాడులను ఉద్దేశించిన రితికా ఇన్స్టాగ్రామ్ స్టోరీలో 'అందరి కళ్లు రఫాపైనే ఉన్నాయి'అనే ఫొటోను షేర్ చేసింది. అయితే హిందువులపై దాడి జరిగినప్పుడు స్పందించారా? అంటూ కొంతమంది నెటిజన్లు ట్రోలింగ్కు దిగారు. కశ్మీర్ పండిట్లు, మణిపూర్లో హింసతో పాటు దేశంలో నెలకొన్న అనేక సమస్యలపై ఎప్పుడైనా స్పందించారా? అని రితికాను నిలదీస్తున్నారు. కేవలం ట్రెండ్ను ఫాలో అవుతూ పోస్టు చేయడం సరికాదని విమర్శలు గుప్పిస్తున్నారు. రఫా నగరంపై జరువుతున్న దాడులపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెలెబ్రిటీలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రితికా సజ్దే కూడా ఇన్స్టాలో రఫాకు మద్దతుగా ఓ పోస్టు షేర్ చేసింది. రఫాలోని ఓ శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ దాడి చేయడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ దాడిలో పిల్లలు, మహిళలు సహా 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రతీ ఒక్కరిని కలిచివేస్తున్నాయి. ఈ క్రమంలోనే భారత్కు చెందిన ప్రముఖులు పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ పోస్టు పెడుతున్నారు. సినీతారలు సమంత, త్రిష, మాళవికా మోహనన్, రష్మిక, దుల్కర్ సల్మాన్, పార్వతి తిరువొత్తు, అమీ జాక్సన్, అలియా భట్, కరీనాకపూర్, ప్రియాంకా చోప్రా, వరుణ్ ధావన్, సోనాక్షి సిన్హా, దియా మీర్జా, త్రిప్తి డిమ్రిలు సోషల్ మీడియా వేదికగా తమ సంఘీభావాన్ని ప్రకటించారు. రితికా సోషల్ మీడియా వేదికగా చాలా యాక్టీవ్గా ఉంటుంది. ముఖ్యంగా రోహిత్ శర్మకు సంబంధించి అనేక విషయాలను అభిమానులతో పంచుకుంటుంది. ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు నిర్ణయంపై కూడా రితికా బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేసింది.

# అమెరికాలో ప్రాక్టీస్ మొదలుపెట్టిన రోహిత్ సేన



- న్యూయార్క్ లోని నసావు కౌంటీ అంతర్జాతీయ స్టేడియంలో సాధన
- అభిమానులతో సోషల్ మీడియాలో ఫొటోలు పంచుకున్న స్టార్ ప్లేయర్లు
- జట్టుతో కలిసిన హార్దిక్ పాండ్యా.. ఆన్ నేషనల్ డ్యూటీ అంటూ పోస్ట్

జూన్ 2 నుంచి జరగనున్న టీ20 ప్రపంచ కప్ కోసం టీం ఇండియా సిద్ధమవుతోంది. అమెరికా, వెస్టిండీస్ లలో జరగనున్న ఈ టోర్నీకోసం సోమవారం నుంచి వార్మప్ మ్యాచ్లు కూడా మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో రోహిత్ సేన మంగళవారం ప్రాక్టీస్ మొదలుపెట్టింది. న్యూయార్క్ లోని నసావు కౌంటీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్ ఆధ్వర్యంలో సాధన చేసింది. ఇందులో రోహిత్ శర్మతోపాటు సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్, మొహమ్మద్ సిరాజ్ తదితరులు ప్రాక్టీస్ సెషన్లో పాల్గొన్నారు. అనంతరం ఆటగాళ్లంతా కాసేపు ఫుట్ బాల్ ఆడారు. ఆ తర్వాత వర్కౌట్స్ చేశారు. ఇందుకు సంబంధించిన కొన్ని ఫొటోలను స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ సహా పలువురు ఆటగాళ్లు తమ అభిమానుల కోసం సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అందులో మన ఆటగాళ్లంతా జాగింగ్ చేస్తూ కనిపించారు.వ్యక్తిగత కారణాల వల్ల జట్టుతోపాటు అమెరికా వెళ్లని ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా విడిగా అక్కడకు చేరుకున్నాడు. జట్టులోని సహచరులతో కలసి ప్రాక్టీస్ చేశాడు. ఆన్ నేషనల్ డ్యూటీ అంటూ తన ప్రాక్టీస్ ఫొటోలను అభిమానులతో పంచుకు న్నాడు. మరోవైపు కింగ్ కోహ్లీ ఇంకా జట్టులోకి చేరాల్సి ఉంది.గ్రూప్ ఏలో ఉన్న రోహిత్ సేన ఐర్లాండ్, కెనడా, చిర కాల ప్రత్యర్థి పాకిస్థాన్తోపాటు అమెరికాతో తలపడనుంది. జూన్ 5న ఐర్లాండ్తో తొలి మ్యాచ్ ఆడనుంది. అలాగే జూన్ 1న బంగ్లాదేశ్తో వార్మప్ గేమ్ శక్తిసామర్థ్యాలను పరీక్షించుకోనుంది.

## సర్జరీ చేయిస్తానని ధోనీ మాట ఇచ్చాడు

### మైదానంలోకి దూసుకొచ్చిన అభిమాని!



శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్న తనకు సర్జరీ చేయిస్తానని భారత దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ మాట ఇచ్చాడని అతని డైహార్డ్ ఫ్యాన్, ఐపీఎల్ 2024 సందర్భంగా మైదానంలోకి దూసుకెళ్లిన వ్యక్తి చెప్పాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్లో సదరు అభిమాని సెక్యూరిటీ కళ్లు గప్పి మైదానంలోకి దూసుకెళ్లాడు.

తన అభిమాన క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీని కలిసి, అతని ఆశీర్వాదం తీసుకున్నాడు. ఈ సందర్భంగా ధోనీతో సదరు అభిమాని కాసేపు మాట్లాడాడు. ఆ సంభాషణకు సంబంధించిన వివరాలను తాజాగా ఆ అభిమాని మీడియాకు వెల్లడించాడు. తాను మాట్లాడుతుండగానే తన శ్వాసకోశ సమస్యను ధోనీ గుర్తించాడని, సర్జరీ కూడా చేయిస్తానని చెప్పాడని తెలిపాడు.

'నేను ధోనీని చూడగానే.. ఆయనకు లొంగిపోయే ప్రయత్నం చేశాను. నా రెండు చేతులను పైకెత్తి ధోనీని అందుకునే ప్రయత్నం చేశాను. ధోనీ భాయ్ మాత్రం..'నేను కాస్త ఫన్ క్రియేట్ చేయాలనుకుంటున్నా'అని నాకు దూరంగా పరుగెత్తాడు.

ధోనీని చూడగానే నాకు పిచ్చెక్కిపోయింది. వెంటనే ఆయన కాళ్లు మొక్కాను. ధోనీ ఓ దిగ్గజం. ఆ క్షణం నా కళ్ల నుంచి నీరు వచ్చాయి. ధోనీ భాయ్ వెంటనే శ్వాస అంత గట్టిగా ఎందుకు తీసుకుంటున్నావ్? అని అడిగాడు. నేను ఫెన్సింగ్ దూకి మైదానంలో వేగంగా పరుగెత్తడంతో బాగా దమ్ము వచ్చింది. దాంతో ఎక్కువగా గాలి పీల్చుకునే ప్రయత్నం చేశాను.

దాంతో ధోనీ భాయ్ నా శ్వాస తీసుకోవడం గురించి ప్రశ్నించాడు. నా ముక్కులో సమస్య ఉందని ధోనీ భాయ్కి చెప్పాను. ఆయన వెంటనే.. నీకు సర్జరీ నేను చేయిస్తా. దిగులు చెందవద్దు. నీకు ఏమీ జరగనివ్వనని చెప్పాడు.'అని సదరు అభిమాని చెప్పుకొచ్చాడు.

సదరు అభిమానిని చూసిన వెంటనే ధోనీ వెనక్కి పరుగెత్తాడు. ఆ తర్వాత అతనిపై చేతులేసి మాట్లాడాడు. ఏమి అనవద్దని సెక్యూరిటీని కూడా ఆదేశించాడు. ఈ వీడియో అప్పట్లో బాగా ట్రెండ్ అయ్యింది. ఐపీఎల్ 2024 సీజన్లో ధోనీ బ్యాట్తో సత్తా చాటాడు. తన విధ్వంసకర బ్యాటింగ్తో అభిమానులను అలరించాడు. అయితే సీఎస్కే ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది.

42 ఏళ్ల వయసు గల ధోనీ వచ్చే సీజన్ ఆడుతాడా? లేదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. తన ఐపీఎల్ రిటైర్మెంట్కు సంబంధించి ధోనీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

సీఎస్కే మేనేజ్మెంట్ సైతం ధోనీ రిటైర్మెంట్పై స్పష్టత లేదని చెప్పింది. తాము కూడా వచ్చే సీజన్ ఆడాలని కోరుకుంటున్నట్లు పేర్కొంది.

అయితే వచ్చే ఏడాది మెగా వేలం జరగనున్న నేపథ్యంలో ధోనీని రిటైన్ చేసుకుంటే సీఎస్కు నష్టం జరగనుంది. ఒక్క సీజన్ కోసం ధోనీని రిటైన్ చేసుకొని రిస్క్ చేస్తుందా? అనేది చూడాలి.

# ఓపెనర్గా రోహిత్ వద్దు.. మాజీ క్రికెటర్ కొత్త ప్రతిపాదన



మరో నాలుగు రోజుల్లో మహా సమరం ప్రారంభం కానుంది. జూన్ 2న నుంచి మొదలయ్యే టీ20 వరల్డ్ కప్పు అమెరికా-వెస్టిండీస్ ఉమ్మడిగా ఆతిథ్యం ఇస్తున్నాయి. వన్డే వరల్డ్ కప్పు తృటిలో చేజార్చుకున్న భారత్ పొట్టి ప్రపంచకప్లో హాట్ ఫేవరేట్గా బరిలోకి దిగుతోంది. ఈ సారి కప్పు ముద్దాడాలని పక్కా ప్రణాళికలతో యూఎస్ఏలో అడుగుపెట్టింది.

అగ్రరాజ్యంలో కఠోర సాధన చేస్తూ టీమిండియా చెమటోడుస్తుంది. అక్కడి పరిస్థితులకు అలవాటు పడుతూ వ్యూహాలు రచిస్తోంది. అయితే ఈ మెగాటోర్నీలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఓపెనర్గా బరిలోకి దిగొద్దని మాజీ క్రికెటర్ వసీమ్ జాఫర్ సూచించాడు. రోహిత్కు బదులుగా యశస్వీ జైస్వాల్తో కలిసి విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్ ప్రారంభించాలని పేర్కొన్నాడు. పరిస్థితులకు తగ్గట్లుగా రోహిత్ బ్యాటింగ్ ఆర్డర్లో మార్పులు చేసుకోవాలని అన్నాడు.

జట్టు ఆరంభానికి తగ్గట్లుగా సూర్యకుమార్ యాదవ్తో కలిసి రోహిత్ మూడు లేదా నాలుగో స్థానంలో బ్యాటింగ్కు రావాలని పేర్కొన్నాడు. హిట్మ్యాన్ స్పిన్లో ఎంతో బాగా ఆడగలడని, కాబట్టి నాలుగో స్థానంలో వస్తే ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదని వసీమ్ జాఫర్ అభిప్రాయపడ్డాడు. ట్విటర్ వేదికగా తన సలహాలు వివరించాడు. ఐపీఎల్లో విరాట్ కోహ్లీ ఓపెనర్గా సత్తాచాటాడు. 15 మ్యాచ్లో 61 సగటు, 154 స్ట్రైక్రేటుతో 741 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ను అందుకున్నాడు.

అయితే ఓపెనర్గా కోహ్లీ ఓకే అని, కానీ రోహిత్ నాలుగో స్థానంలో బ్యాటింగ్కు రావడం సరైన ఆలోచన కాదని జాఫర్ ట్వీట్కు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుత ఫామ్ దృష్ట్యా రోహిత్ ఓపెనర్గా రావడమే కరెక్ట్ అని తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. కాగా, గ్రూప్-ఏలో భారత్తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, ఆతిథ్య జట్టు అమెరికా ఉన్నాయి. న్యూయార్క్ వేదికగా జూన్ 5న ఐర్లాండ్తో టీమిండియా తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

టీ20 వరల్డ్ కప్పు ఎంపిక చేసిన టీమిండియా:

రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్) సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, అర్ష్దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

రిజర్వ్ ప్లేయర్లు: శుబ్మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

# టీమిండియా కోచ్ రేసులో కొత్త ట్విస్ట్.. గంభీర్ కూడా నో చెప్పాడా?

టీమిండియా కొత్త కోచ్ పదవి ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ కొనసాగుతానే ఉంది. ఈ పదవికి బీసీసీఐ దరఖాస్తుల కోరినప్పటి నుంచి రోజుకో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. రాహుల్ ద్రవిడ్ స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్ బాధ్యతలు అందుకుంటాడని తొలుత ప్రచారం జోరుగా సాగింది. కానీ భారత సీనియర్ జట్టు బ్యాఎందానికి గురువు బాధ్యతలు అందుకోవడానికి లక్ష్మణ్ ఆసక్తి చూపించట్లేదని తర్వాత తేలింది.

ఆ తర్వాత విదేశీ క్రికెటర్లు రికీ పాంటింగ్, జస్టిన్ లాంగర్లలో ఒకరిని ఎంపిక చేయాలనే ఉద్దేశంతో బీసీసీఐ ఉందని వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలు తనని సంప్రదించాయని పాంటింగ్ కూడా స్వయంగా చెప్పాడు. మరోవైపు కేఎల్ రాహుల్ సలహాతో భారత కోచ్ పదవికి దూరంగా ఉండాలనుకుంటున్నాని లాంగర్ వివరించాడు. అయితే బీసీసీఐ కార్యదర్శి జైషా మాత్రం భిన్నంగా స్టేట్మెంట్ ఇచ్చాడు. వారిద్దరినీ బీసీసీఐ కాంటాక్ట్ చేయలేదని అన్నాడు.

అంతేగాక దేశవాళీ క్రికెట్ పట్ల లోతైన అవగాహన ఉన్న వ్యక్తినే కోచ్గా నియమిస్తామని జై షా తెలియజేయడంతో, భారత మాజీ క్రికెటరే టీమిండియా కొత్త కోచ్ అని స్పష్టత వచ్చింది. ఈ నేపథ్యంలో గౌతమ్ గంభీర్ పేరు గట్టిగా వినిపించింది. ఆశిష్ నెహ్రా, హర్భజన్ సింగ్ పేర్లు కూడా వినిపించినప్పటికీ గంభీర్ వైపు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం సాగింది. గంభీర్ మెంటార్గా బాధ్యతలు చేపట్టి కేకేఆర్ను విజేతగా నిలపడంతో అతని ఎంపిక ఖరారైనట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. మరోవైపు ఐపీఎల్ ఫైనల్ ముగిసిన అనంతరం గౌతమ్ గంభీర్తో జై షా ప్రత్యేకంగా చర్చించడం వార్తలకు మరింత బలాన్ని చేకూర్చింది. అయితే టీమిండియా కోచ్ రేసులో తాజాగా కొత్త ట్విస్ట్ ఎదురైంది. కోచ్ పదవికి గంభీర్ దరఖాస్తు చేసినట్లుగా స్పష్టత లేదని జాతీయ మీడియాలో ప్రచారం సాగుతోంది. అందుకే ఎంపిక విధానాన్ని బీసీసీఐ ఆలస్యం చేస్తుందని పేర్కొంది. అంతేగాక భారత కోచ్గా చేయాలా వద్దా అనే సందిగ్ధతలో గంభీర్ ఉన్నాడని, అతని నిర్ణయం కోసం బీసీసీఐ ఎదురుచూస్తుందని తెలిపింది.

కేకేఆర్ యజమాని షారుక్ ఖాన్కు గంభీర్ అత్యంత సన్నిహితుడు. టీమిండియా కోచ్ పదవి చేపడితే గంభీర్ కేకేఆర్కు 2027 వరకు గుడ్ బై చెప్పాల్సి వస్తుంది. దీంతో గంభీర్ ఆలోచించి నిర్ణయం తీసుకోనున్నాడు. మరోవైపు టీ20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత కోచ్ ఎంపిక ప్రక్రియపై దృష్టిసారించాలని బీసీసీఐ ఆలోచిస్తోందని బోర్డు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రపంచకప్ తర్వాత శ్రీలంక, జింబాబ్వేతో టీమిండియా సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్లకు సహాయక బృందంతో కూడా మ్యానేజ్ చేయవచ్చని, అందుకే కోచ్ విషయంలో తొందరేమి లేదని పేర్కొన్నారు.



## రోహిత్, విరాట్కు ఇదే చివరి ఛాన్స్

- రోహిత్, విరాట్ రిటైర్మెంట్కు దగ్గర్లో ఉన్నారన్న కైఫ్
- ఇద్దరు క్రికెటర్లూ మరో రెండుమూడేళ్లల్లో రిటైర్ కావచ్చని అభిప్రాయం
- భారత్ కోసం ప్రపంచకప్ గెలిచేందుకు వారికి ఇదే చివరి ఛాన్స్ అని వ్యాఖ్య




త్వరలో టీ20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో టీమిండియా సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అప్రమత్తం చేశాడు. దేశం కోసం ప్రపంచకప్ గెలిచేందుకు వారికి ఇదే చివరి అవకాశం అని స్పష్టం చేశారు. తాను ఎక్కువ రోజులు ఆడలేనన్న విషయం రోహిత్ శర్మకు తెలుసు. బహుశా మరో రెండు, మూడు ఏళ్లు అతడు ఆడొచ్చు, విరాట్ విషయం కూడా ఇంతే. కాబట్టి వారికి ఇదే చివరి అవకాశం. అహ్మదాబాద్ లో జరిగిన ప్రపంచకప్ ఫైనల్స్ లో వారు కప్పు చేజార్చుకున్నారు. ఎవరో వారి నుంచి కప్ లాగేసుకున్నట్టు అనిపించింది. అభిమానుల గుండె పగిలింది అని వ్యాఖ్యానించారు. 2007లో భారత జట్టు ధోని సారథ్యంలో తొలి టీ20 వరల్డ్ కప్ గెలుచుకుంది. నాటి జట్టులో రోహిత్ కూడా ఒక సభ్యుడు. ఇక 2011లో రెండో సారి టీ20 విశ్వవిజేతగా నిలిచింది. అప్పట్లో కోహ్లీ టీమిండియా సభ్యుడిగా ఉన్నాడు. ఇక విరాట్, రోహిత్ ఇద్దరూ 2013 నాటి ఛాంపియన్స్ ట్రోఫీ విజేతలుగా నిలిచారు. ఈసారి వరల్డ్ కప్ లో ఇద్దరూ కలిసి ఆడినా భారత్ ఫైనల్స్ లో కప్పు చేజార్చుకుంది. పాట్ కమిన్స్ సారథ్యంలోని ఆస్ట్రేలియా జట్టు విశ్వవిజేతగా నిలిచింది. ఈసారి టీ20 వరల్డ్ కప్ భారత్ గ్రూప్ ఏ లో ఉంది. భారత్ తో పాటు అమెరికా, ఐర్లాండ్, కెనడా, పాకిస్థాన్, గ్రూప్ ఏ లో ఉన్నాయి.

## స్టార్క్కు రూ. 24.75 కోట్లు,

# తనకు రూ. 55 లక్షలు.. రింకూ స్పందన

- ఏడేళ్లుగా ఐపీఎల్ ఆడుతున్న రింకూ సింగ్
- ప్రస్తుతం అతడికి రూ.55 లక్షలు మాత్రేమ ఇస్తోన్న ఫ్రాంచైజీ
- రూ. 55 లక్షలు కూడా తనకు చాలా ఎక్కువ అన్న స్టార్ ప్లేయర్



కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) స్టార్ ప్లేయర్ రింకూ సింగ్ ఏడేళ్లుగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఆడుతున్నాడు. కొన్ని సీజన్ల నుంచి కేకేఆర్ తరఫున నిలకడగా రాణిస్తున్నాడు. తన పవర్ హిట్టింగ్తో కోల్కతాకు అనేక విజయాలు అందించాడు. అయితే, ఫ్రాంచైజీ అతడికి రూ.55 లక్షల జీతం మాత్రమే ఇస్తోంది. మరోవైపు చాలా ఏళ్ల తర్వాత ఐపీఎల్లోకి అడుగుపెట్టిన ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ను అదే ఫ్రాంచైజీ ఇటీవల వేలంలో ఏకంగా రూ. 24.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఇదే విషయమై రింకూను ఓ ఇంటర్వ్యూలో ప్రశ్నించగా.. దానికి అతడు కూల్ గా బదులిచ్చాడు.

రింకూ సింగ్ మాట్లాడుతూ.. నాకు రూ. 50- 55 లక్షలు కూడా చాలా ఎక్కువ. ఇంత సంపాదిస్తానని కూడా నేను ఎప్పుడూ ఊహించలేదు. నా చిన్నతనంలో రూ. 5- 10 రూపాయలు వస్తే చాలా ఎక్కువని భావించేవాడిని. ఇప్పుడు నేను ఏకంగా రూ. 55 లక్షలు సంపాదిస్తున్నా. ఇది చాలా ఎక్కువ. దేవుడు ఇచ్చిన దాంట్లోనే నేను సంతోషంగా ఉంటా. రూ. 55 లక్షల రూపాయలతో నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఇది కూడా నా దగ్గర లేనప్పుడు, డబ్బు విలువ నాకు అర్థమైంది. నేనెప్పుడూ నాకు ఇంత ఇచ్చి ఉండాల్సిందని లెక్కలు కూడా వేసుకోలేదు. అవి లేని రోజులను చవిచూశా. అందుకే డబ్బు విలువ నాకు తెలుసు అంటూ రింకూ చెప్పుకొచ్చాడు.

ఇక రింకూ సింగ్ ఐపీఎల్ కెరీర్ విషయానికి వస్తే.. 2017లో ఈ క్యాష్ లీగ్ లోకి అడుగుపెట్టాడు. ఆ ఏడాది రింకూను పంజాబ్ కింగ్స్ జట్టు కొనుగోలు చేసింది. అయితే, ఆ సీజన్లో అతడికి ఆడే అవకాశం రాలేదు. ఆ తర్వాతి ఏడాది జరిగిన వేలంలో కేకేఆర్ ఫ్రాంచైజీ రింకూను రూ. 80 లక్షలకు కొనుగోలు చేసింది. అలా 2018లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తో జరిగిన మ్యాచ్లో కోల్కతా తరఫున రింకూ తొలిసారి మైదానంలో దిగాడు.

అప్పటి నుంచి ఆ జట్టులో తన పవర్ హిట్టింగ్తో కీలక ఆటగాడిగా మారాడు. అయితే, గాయం కారణంగా 2022లో రింకూ ఐపీఎల్ కు దూరమయ్యాడు. ఇక 2023 ఐపీఎల్ మినీ వేలంలో మళ్లీ కేకేఆర్ అతడిని రూ. 55 లక్షలకు సొంతం చేసుకుంది. కాగా, ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ 17వ సీజన్లో ఈ యువ ఆటగాడికి బ్యాటింగ్ చేసే అవకాశం అంతగా రాలేదు. దాంతో టోర్నీ మొత్తంలో కేవలం 168 పరుగులే చేశాడు.

## మిథాలీ రాజ్తో పెళ్లి..

# వార్త నిజం కాదు



టీమిండియా మహిళా క్రికెట్ దిగ్గజం మిథాలీ రాజ్ను వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్ పెళ్లి చేసుకోబోతున్నాడనే వార్త ఆ మధ్య హల్చల్ చేసింది. తన సతీమణి ఆయేషా ముఖర్జీతో శిఖర్ ధావన్ విడాకులు తీసుకున్న అనంతరం ఈ ప్రచారం జోరుగా సాగింది. అయితే ఈ వార్తలపై అప్పట్లో అటు మిథాలీ రాజ్గానీ.., ఇటు శిఖర్ ధావన్గానీ స్పందించలేదు.

ఆ తర్వాత ఈ ఇద్దరి దిగ్గజ క్రికెటర్ల పెళ్లి గురించి ఎక్కడా చర్చ జరగలేదు. అయితే ఈ పెళ్లి గురించి తాజాగా శిఖర్ ధావన్ స్పందించాడు. జియో సినిమాలో శిఖర్ ధావన్ హోస్ట్గా వ్యవహరిస్తున్న 'ధావన్ కరంగే'అనే షోలో మిథాలీ రాజ్తో పెళ్లి వార్తలపై పెదవి విప్పాడు.

తన గురించి తాను విన్న విచిత్రమైన పుకారు ఇదేనని తెలిపాడు. ఇందులో ఏ మాత్రం నిజం లేదని స్పష్టం చేశాడు. 'నేను మిథాలీరాజ్ను పెళ్లి చేసుకోబోతున్నాననే వార్తను విన్నాను. నా గురించి నేను విన్న అత్యంత విచిత్రమైన పుకారు ఇది. ఇందులో ఏ మాత్రం నిజం లేదు.'అని పేర్కొన్నాడు.

ఐపీఎల్ 2024 సీజన్లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్గా వ్యవహరించిన శిఖర్ ధావన్ గాయంతో సీజన్ మధ్యలోనే జట్టు నుంచి తప్పుకున్నాడు. ఇప్పటికే టీమిండియాకు దూరమైన ధావన్.. కెరీర్ చివరి దశలో ఉన్నాడు. మరోవైపు అంతర్జాతీయ క్రికెట్ నుంచి వీడ్కోలు పలికిన మిథాలీ రాజ్.. వుమెన్స్ ప్రీమియర్ లీగ్లో గుజరాత్ జెయింట్స్కు మెంటార్గా వ్యవహరిస్తోంది.

ఇక ఫేస్బుక్లో పరిచయమైన ఆయేషా ముఖర్జీని శిఖర్ ధావన్కు 2012లో వివాహం చేసుకున్నాడు. అప్పటికే పెళ్లై ఇద్దరి కూతుళ్లకు ఆయేషా జన్మనిచ్చింది. విడాకులు తీసుకొని తన భర్తకు దూరంగా ఉండగా.. శిఖర్ ధావన్ ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఈ ఇద్దరికి జోరావెర్ అనే కుమారుడు జన్మించాడు.

ప్రస్తుతం శిఖర్ ధావన్తో విడాకులు తీసుకున్న ఆయేషా ముఖర్జీ.. అతనికి దూరంగా ఆస్ట్రేలియాలోనే ఉంటుంది.

తన కొడుకు జోరావెర్ను కలవనీయడం లేదని ధావన్ ఇటీవల సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

సూర్య cinema@suryaa.com
విజయవాడ
గురువారం
30 మే 2024



# సరికొత్త ఎమోషనల్ డ్రైవ్ తో ఎంగేజ్ చేసే "భజే వాయు వేగం"

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాం త్‌రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న "భజే వాయు వేగం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సందర్భంగా సినిమా హైలైట్స్‌తో పాటు తన కెరీర్ విశేషాలను ఇవాళ్టి ఇంట ర్వ్యూలో తెలిపారు హీరో కార్తికేయ గుమ్మకొండ.



లాక్ డౌన్ టైమ్ లో ప్రశాంత్ రెడ్డి కలిసి "భజే వాయు వేగం" కథ వినిపించాడు. కథ చెప్పడం ప్రారంభించిన కొద్దిసేపటికే నేను అందులోని ఎమోషన్స్‌కు కనెక్ట్ అయ్యాను. ఈ సినిమా ఖచ్చి తంగా చేయాలని నిర్ణయించుకున్నాను. క్యారెక్టర్ కోసం రెడీ అయ్యేందుకు కొంత టైమ్ అడిగాను. "భజే వాయు వేగం" సినిమా షూటింగ్ ప్రారంభించిన తర్వాత కథ మీద దర్శకుడు ప్రశాంత్ మీద మరింత నమ్మకం పెరిగింది. ముందు త్వరగా ఫినిష్ చేయాలనుకున్న ఈ సినిమాను ఇలా కాదు ఇంకాస్త టైమ్ కేటాయించి ఇంకా బెటర్‌గా చేద్దామని అనుకున్నాం. నేను అప్పటికే బెదురులంక స్టార్ట్ చేశాను. ఆ సినిమా పూర్తి చేసి మళ్లీ "భజే వాయు వేగం"కు తిరిగి రావాలని టీమ్‌తో డిస్కస్ చేసి వెళ్లాను. అందుకే ఈ సినిమాలో కొన్నిచోట్ల జాగ్రత్తగా అబ్జర్వ్ చేస్తే నా హెయిర్ స్టైల్ మారినట్లు తెలుస్తుంది. "భజే వాయు వేగం" సినిమా ఇప్పుడున్న నా ఇమేజ్ కు సరైన మూవీ. హీరో అంటే మనం పోల్చుకునేలా ఉండాలి. హీరోగా నాకు కొంచెం సోషల్ కన్సర్న్ ఉంది. అది నేను చేసే పాత్రల మీద రిఫ్లెక్ట్ అవుతుంటుంది. మంచి ఎంటర్ టైన్ మెంట్ కూడా "భజే వాయు వేగం"లో ఉంటుంది. ఇలాంటి చిత్రంలోనే నేను నటించాలని కోరుకున్నాను. ఇందులో హీరోయిజం, యాక్షన్, సెంటిమెంట్, ఎమోషన్, లవ్ అన్నీ కుదిరాయి. ఈ కథ దర్శకుడు ప్రశాంత్ చెప్పినప్పుడు కార్తి హీరోగా నటించిన ఖైదీ టైపులో ఊహించుకున్నాను. ఖైదీలో ఉన్నంత యాక్షన్ ఈ మూవీలో ఉండదు కానీ అలాంటి ఎమోషనల్ డ్రైవ్, హీరోకు ఒక ప్రాబ్లమ్, అతనికుండే ధైర్యం ఇలాంటి ఫ్రేమ్‌లో కథ ఉంటుంది. సెకండాఫ్ లో రేసీ స్క్రీన్ ప్లేతో మూవీ సాగుతుంది.

# ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 27న 'లక్కీ భాస్కర్'



ప్రఖ్యాత నటుడు, మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి వారసుడిగా కెరీర్‌ను ప్రారంభించిన దుల్కర్ సల్మాన్ అనతి కాలంలోనే తన ప్రత్యేకతను చాటుకొని, వివిధ భాషల ప్రేక్షకుల మనసు గెలుచుకొని తనకంటూ ప్రత్యేకమైన అభిమాన గణాన్ని సంపాదించుకున్నారు. మలయాళ చిత్ర సీమకే పరిమితం కాకుండా పాన్ ఇం డియా నటుడిగా ఎదిగారు. తన వ్యక్తిత్వం, అణుకువతో కూడిన నటనా నైపుణ్యాలతో దుల్కర్ మలయాళం, తెలుగు, తమిళం అలాగే హిందీ భాషలలో అత్యంత డిమాండ్ ఉన్న నటులలో ఒకరిగా మారారు. ఇప్పుడు దుల్కర్ "లక్కీ భాస్కర్" అనే సాధారణ మనిషికి చెందిన అసాధారణ కథతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకు లను అలరించడానికి సిద్ధం అవుతున్నారు. ఈ "లక్కీ భాస్కర్" సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుండి, మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లను విడుదల చేస్తూనే ఉన్నారు. ఇక తాజాగా "లక్కీ భాస్కర్" చిత్రం సెప్టెంబర్ 27, 2024న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని అధికారికంగా ప్రకటించారు నిర్మాతలు. తొలిప్రేమ, సార్/వాతి వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల రచయిత-దర్శకుడు వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోన్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది. ప్రముఖ స్వరకర్త జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ నిమిష్ రవి మెస్మరైజింగ్ విజువల్స్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ప్రొడక్షన్ డిజైనర్ బంగ్లాన్, ఎడిటర్ నవీన్ నూలి పనిచేస్తున్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా స్ట్రీమింగ్ అవుతోన్న 'కృష్ణమ్మ'

వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ కంచర్ల తాజా చిత్రం 'కృష్ణమ్మ'. ఈ రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామాను వి.వి.గోపాలకృష్ణ తెరకెక్కించారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై కృష్ణ కొమ్మలపాటి ఈ చిత్రాన్ని నిర్మించారు.



కృష్ణ బూరుగుల, లక్ష్మణ్ మీసాల, నంద గోపాల్, హరిబాబు కీలక పాత్రల్లో నటించారు. ప్రస్తుతం 240దేశాలకు పైగా అమెజాన్ ప్రైమ్‌లో 'కృష్ణమ్మ' మూవీ స్ట్రీమింగ్ అవుతుంది. కృష్ణా నది ఒడ్డున ఉండే విజయవాడ పట్టణంలో ముగ్గురు అనాథలు శివ(కృష్ణ), భద్ర (సత్యదేవ్), కోటి (లక్ష్మణ్ మీసాల) పెరిగి పెద్దవుతారు. వీరి మధ్య చక్కటి అనుబంధం ఉంటుంది. సాఫీగా సాగిపోతున్న వీరి జీవితాల్లో ఓ ఘటన కారణంగా అనుకోని సమస్యలు ఎదురవుతాయి. జీవితాలు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటాయి. చిన్నతనంలో జైలుకి వెళ్లిన శివ, అక్కడి నుంచి వచ్చాక నిజాయతీగా జీవితాన్ని వెల్లదీయాలనుకుంటాడు. ముగ్గరి స్నేహితుల్లో భద్ర, కోటిలకు డబ్బులు అవసరం అవుతాయి. దాంతో వాళ్లు గంజాయి స్మగ్లింగ్ చేయాలనుకుని పోలీసులకు చిక్కుతారు. అదే సమయంలో ఓ ప్రమాదకరమైన పని చేయటానికి సిద్ధమవుతారు. దీని కారణంగా వాళ్ల జీవితాల్లో ఊహించని ఘటనలు ఎదురవుతాయి. ఆ పర్యావసానాలను వాళ్లు ఎలా ఎదుర్కొన్నారు.. చివరకు ఏమైందనేదే కృష్ణమ్మ సినిమా.

# 'దచ్చన్న దారిలో త్యాగాల పాట' ఆవిష్కరణ



నేర్నాల క్రియేషన్స్ బ్యానర్‌లో తెలంగాణను సాధించుకుని పదేళ్లు కావొస్తున్న సందర్భంగా దచ్చన్న దారిలో త్యాగాల పాటల చిత్రీకరణ చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలిచ్చిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునేలా ఈ పాటను చిత్రీకరించారు. ఈ పాటకు కాన్సెప్ట్, రచన, గానం, దర్శకత్వం నేర్నాల కిషోర్ వహించారు. ఈ పాటలో 200 మందికి పైగా కళాకారులు నటించారు. ఈ పాట చిత్రీకరణ కరీంనగర్ జిల్లాలోని ప్రసిద్ధ కొత్తగట్టు, మొలంగూర్ గుట్టలపై చేశారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల ఆశయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ పాట ప్రత్యేక పాత్రలో ప్రజా యుద్ధనౌక గద్దర్ వేషధారణలో ఏ.డీ.ఎం.ఎస్ శివాజీ ఆకట్టుకున్నారు. ఈ పాటను తెలంగాణ అమరుల కుటుంబాలకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పాటను ప్రతీ ఒక్కరూ ఆదరించాలని నేర్నాల కిషోర్ కోరారు. ఈ పాటను తెలంగాణ అమరుల కుటుంబాల చేతుల మీదుగా రిలీజ్ చేయించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎమ్ఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్, ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, హైకోర్టు అడ్వకేట్ గోపాల్ శర్మ, సినీ దర్శకులు ఎన్ శంకర్, హీరో సంజోష్, ప్రజా నాట్య మండలి విమలక్క, విమల గద్దర్ (వెన్నెల) పాల్గొన్నారు. ఈ పాటకు కోరియోగ్రఫీ, డి.ఓ.పి శాంతిరాజ్ చేశారు.

# కొత్తదనమున్న చిత్రాలను ప్రేక్షకులు ఖచ్చితంగా ఆదరిస్తారు



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు, ప్రచార చిత్రాలకు విశేష స్పందన లభించింది. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మే 28వ తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో ప్రీ రిలీజ్ వేడుకను వైభవంగా నిర్వహించారు. మే 28న యుగపురుషుడు నందమూరి తారక రామారావుగారి జయంతి. గతేడాది ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" ఫస్ట్ లుక్ విడుదల చేసిన నిర్మాతలు, ఈ ఏడాది ఎన్టీఆర్ 101వ జయంతికి ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి 'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేయడం మరో విశేషం. ఈ కార్యక్రమంలో "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" నుంచి "గిరి గిరి" అనే మాస్ సాంగ్ ను బాలకృష్ణ చేతుల మీదుగా విడుదల చేశారు. 'గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ముందుగా నాకు జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెల్లో ఆయన ప్రతిరూపంగా నిలిపినందుకు, దైవాంశ సంభూతుడు, విశ్వానికే నటవిశ్వరూపం ఎలా ఉంటుందో చూపించిన కారణజన్ముడు, నా తండ్రి, నా గురువు, నా దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, కళాప్రపూర్ణ శ్రీ నందమూరి తారక రామారావు గారికి, ఆయన 101వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాను. ఎన్ని సినిమాలు చేసినా కూడా ఇప్పటికీ ఒక సినిమాలో డైలాగ్ చెప్పాలంటే టెన్షన్ పడతాను. అదే కాపాడు తుంది అనుకుంటా. సినిమా అంటే అంత పాషన్. ఈ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నిర్మాతలు నాగవంశీ గారికి, సాయి సౌజన్య గారికి ఆల్ ది బెస్ట్. నాన్నగారి 101వ జయంతి సందర్భంగా ఈ సినిమా వేడుక జరగడం సంతోషంగా ఉంది. మనకి సంక్రాంతి, ఉగాది ఎలాగో.. ప్రతి సంవత్సరం మే 28న కులాలకు, మతాలకు అతీతంగా అందరూ జరుపునే పండుగ రామారావు గారి జయంతి. అలాంటి రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. ముందుగా మా సోదరుడు విశ్వక్ సేన్ గురించి చెప్పాలి. ఒక తల్లి కడుపున పుట్టకపోయినా.. బయట చూస్తే ఎవరైనా మమ్మల్ని కవలలే అంటారు. సినీ పరిశ్రమలో కొంతమందితోనే నేను చాలా సన్నిహితంగా ఉంటాను. విశ్వక్ కి సినిమా అంటే పాషన్. విశ్వక్ సినీ ప్రయాణాన్ని మొదటి నుంచి చూస్తున్నాను. తను కూడా నాలాగే సినిమా సినిమాకి, పాత్ర పాత్రకి కొత్తదనం చూపించాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. అలాగే ఉడుకు రక్తం, నాలాగే దూకుడుతనం కూడా ఉంది. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అనే టైటిల్ విభిన్నంగా ఉంది. టైటిల్ తోనే సినిమా పట్ల ఆసక్తి కలుగుతోంది. ట్రైలర్ చాలా బాగుంది. గోదావరి అందాలతో పాటు, మంచి ఎమోషనల్ గా ఉంది. మంచి కిక్కిచ్చే సినిమాలా ఉంది.

# అన్ని వర్గాల ఆడియన్స్ ఎంటర్‌టైనర్

ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ "గం..గం..గణేశా". ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్‌గా కనిపించనున్నారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు. "గం..గం..గణేశా" ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. తాజా ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు హీరో ఆనంద్ దేవరకొండ



మిడిల్ క్లాస్ మెలో డీస్ తర్వాత లాక్ డౌన్ పడింది. ఆ లాక్‌డౌన్ ఎన్ని రోజులు ఉంటుందో తెలియదు. అసలు అది పూర్తిగా వెళ్లిపోతుందో లేదో కూడా అర్థం కాలేదు. అలాంటి టైమ్ లో నా నెక్ట్ మూవీ ఎలా ప్లాన్ చేసుకోవాలి అనే ఆలోచన మొదలైంది. బేబి కథతో పాటు "గం..గం..గణేశా" స్క్రిప్ట్ కూడా నా దగ్గరకు వచ్చింది. దర్శకుడు ఉదయ్ శెట్టి పంపిన స్క్రిప్ట్ సినాప్సిస్ లో అత్యాశ, భయం, కుట్ర అనే మూడు పదాలు నన్ను అట్రాక్ట్ చేశాయి. ఈ లైన్ ఎగ్జైట్ చేసింది. యూనిక్ గా అనిపించింది. ఎందుకంటే నాకు స్వామి రారా వంటి క్రైమ్ కామెడీస్ చూడటం ఇష్టం. ఆ సినిమా చూసినప్పుడు మన తెలుగులో ఇలాంటివి ఇంకా మరికొన్ని సినిమాలు చేయొచ్చు కదా అనిపించేది. "గం..గం..గణేశా" ఒప్పుకున్న తర్వాత షూటింగ్ డిలే అయ్యింది. నేను బేబి మూవీ కోసం ఆ క్యారెక్టర్ మేకోవర్‌లో ఉండిపోయాను. అందులో నుంచి బయటకు వచ్చేం దుకు కొన్ని నెలల టైమ్ పట్టింది. కోవిడ్ సెకండ్ వేవ్, ఫిల్మ్ యూనియన్ స్ట్రైక్స్ జరగడం..ఇలాంటి వాటి వల్ల డిలేస్ అవుతూ వచ్చాయి.

# గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంది

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు, ప్రచార చిత్రాలకు విశేష స్పందన లభించింది. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన దర్శకుడు కృష్ణ చైతన్య సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.



దర్శకుడిగా ప్లానింగ్ లో ఉన్న చిత్రాలు ఆలస్యం అవటం, మరీ గ్యాప్ ఎక్కువైపోతోంది అనే భయం నాలో మొదలైంది. అదే విషయాన్ని త్రివిక్రమ్ గారితో పంచుకున్నాను. ఆయన సూచనతో విశ్వక్ కి కథ చెప్పాను. విశ్వక్ కి కథ నచ్చడంతో అలా ఈ సినిమా ప్రయాణం మొదలైంది. గోదావరి అనగానే కొబ్బరి చెట్లు చూపించి, అంతా ప్రశాంతంగా ఉంది అన్నట్టుగా చూపిస్తారు. కానీ నిజానికి మా ప్రాంతంలో కూడా నేరాలు జరుగుతాయి. ప్రాంతాలను బట్టి కాకుండా మనుషులను బట్టి నేరాలు జరుగుతాయి. ఆ ఆలోచన నుంచి పుట్టినదే ఈ కథ. అయితే ఇది కల్పిత కథనే. దీనిని ఎంచుకోవడానికి కారణం ఏంటంటే.. దీని ద్వారా ఒక మంచి కథను చూపించవచ్చు, ఒక మంచి ఎమోషన్ ను చూపించవచ్చు. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ విజువల్ ని చూపించవచ్చు అని భావించాను. నా ఆలోచనకు తగ్గట్టుగా సితార లాంటి మంచి నిర్మాణ సంస్థ దొరికింది. కొందరు ఇది గ్యాంగ్ స్టర్ మూవీ అనుకుంటున్నారు. కానీ ఇది గ్యాంగ్ స్టర్ మూవీ కాదు. విశ్వక్ కోసం ఎటువంటి మార్పులు చేయలేదు. మొదట ఏదైతే కథ రాసుకున్నామో.. అదే విశ్వక్ తో చేయడం జరిగింది. అయితే విశ్వక్ తెలంగాణలో పెరిగిన వ్యక్తి కాబట్టి.. గోదావరి మాండలికాన్ని సరిగ్గా చెప్పగలడా అని కొంచెం సందేహం కలిగింది.

# భారతీయుడు2 చెంగల్వ మెలోడీ

యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ' భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జూలై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ అవుతుంది. జూన్ 1న చెన్నైలో సినీ ప్రముఖులు సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించటానికి సన్నాహాలు చేసున్నారు. 1996లో కమల్ మాసన్, శంకర్ కాంబినేషన్ విడుదలై బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'భారతీయుడు' చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' రూపొందుతోంది. అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆతృతతో ఎదురు చూస్తోన్న ఈ మూవీ ప్రమోషన్స్‌లో వేగం పుంజుకున్నాయి. అందులో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన ఇండియన్ 2 ఇంట్రో వీడియోతో పాటు రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'శౌర..' అనే పాటలకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం మేకర్స్ 'చెంగల్వ చేయందేనా..' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. అనిరుద్ రవిచందర్ సంగీత సారథ్యంలో రామ జోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను అబ్బి, శ్రుతికా సముద్రాల పాడారు. కమల్ హాసన్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహా తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# యేవమ్ నుంచి ర్యాప్ సాంగ్



రొటీన్ భిన్నంగా, కొత్త కంటెంట్‌తో చేసిన సినిమాలకు తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ వుంటుంది. డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్‌తో రాబోతున్న మా సినిమాపై అందుకే పూర్తి విశ్వాసంతో వున్నాం అంటున్నారు దర్శకుడు ప్రకాష్ దంతులూరి. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'యేవమ్' చాందిని చైదరి, వశిష్ట సింహా, భరత్‌రాజ్,ఆషు రెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. ఇప్పటి వరకు ఈ చిత్రానికి సంబంధించి విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఏది మంచి..ఏది కాదు అనే ర్యాప్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు, నటుడు తరుణ్‌భాస్కర్ విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ మహిళ సాధికారికతను చాటి చెప్పే నేపథ్యంలో ఈ సినిమా వుంటుంది. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంతో మినింగ్‌ఫుల్‌గా, కొత్తగా వుంటుంది.

# వారంలో జాన్వి పెళ్లి...?



శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. హిందీలో ఈమె నటించిన మిస్టర్ అండ్ మిసెస్ మహి సినిమా విడుదలకు రెడీ అయ్యింది. క్రికెట్ నేపథ్యంలో సాగే ఆ సినిమా పై జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకుంది. సినిమా కోసం చాలా కష్ట పడినట్లు చెప్పుకొచ్చింది. ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా గత రెండు వారాలుగా మీడియాలో తెగ సందడి చేస్తూ జాన్వీ కపూర్ వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. తాజాగా ఒక చిట్ చాట్‌లో జాన్వీ కపూర్ పెళ్లి వార్తల గురించి స్పందించింది. పెళ్లి గురించి అడిగిన ప్రశ్నకు నేను చెప్పిన సమాధానం వక్రీకరించి ఎవరికి వారు ఊహిం చుకుంటున్నారు. నేను వారం రోజుల్లో పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు. వారం రోజుల్లో కొం దరు మీడియా వారు, సోషల్ మీడియాలో ఉన్న వారు నా పెళ్లి చేస్తారేమో అంటూ అసహనం వ్యక్తం చేసింది. నాకు తెలియకుండానే నా పెళ్లి పై పెద్ద ఎత్తున వార్తలు రావడం ఆశ్చర్యంగా ఉందని చెప్పు కొచ్చింది. ప్రస్తుతం తన దృష్టి మొత్తం కూడా సినిమాలపై ఉంది, ఎలాంటి ఆలోచన లేకుండా వరుసగా సినిమాలు చేస్తూ వెళ్తున్నాను. కనుక పెళ్లి ఇప్పట్లో లేదు అన్నట్లుగానే జాన్వీ కపూర్ క్లారిటీ ఇచ్చింది. దాంతో వారం రోజుల్లో పెళ్లి అనేది కేవలం పుకార్లు మాత్రమే, సోషల్ మీడియా సృష్టి మాత్రమే అని తేలిపోయింది. ప్రస్తుతం జాన్వీ కపూర్ తెలుగులో ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. రెండు పార్ట్ లుగా విడుదల అవ్వబోతున్న దేవర సినిమాలో జాన్వీ కపూర్ పల్లెటూరి అమ్మాయిగా కనిపించబోతుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044